RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 153, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 13 - సెప్టెంబర్ - 2025 , వెల రూ.5/-

## బాంబు పెట్టాం.. అందరినీ బయటకు పంపించండి : ఢిల్లీ హైకోర్టుకు బెదిరింపు మెయిల్




మధ్యాహ్నం లోపు కోర్టులో బాంబు పేలుతుందని హెచ్చరిక

వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, పోలీసులు

కోర్టు ప్రాంగణాన్ని పూర్తిగా ఖాళీ చేయించిన అధికారులు

రంగంలోకి దిగిన బాంబ్ స్క్వాడ్ బృందాలు

## బంగాళాఖాతంలో అల్పపీడనం... ఉత్తరాంధ్రపై ప్రభావం




బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం

ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరంలో కేంద్రీకృతం

రాష్ట్రంలో మూడు రోజుల పాటు వర్షాలు

పిడుగులతో కూడిన వానలు పడే అవకాశం

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ సూచన

## నేపాల్ లో భారతీయుల బస్సుపై దాడి




ప్రయాణికులను దోచుకున్న దుండగులు

పశుపతినాథ్ ఆలయం నుంచి తిరిగి వస్తుండగా ఘటన

ఆర్మీ సాయంతో ప్రాణాలతో బయటపడ్డామన్న భక్తులు

## విశాఖ స్టీల్ ప్లాంట్‌పై మోదీ 'సైలెంట్ కిల్లింగ్' ఆపరేషన్ చేపట్టారు: షర్మిల



- రూ.5 లక్షల కోట్ల భూముల కోసమే ప్రైవేటీకరణ కుట్ర అంటూ షర్మిల ఆరోపణలు
- బీజేపీకి టీడీపీ, జనసేన, వైసీపీల పూర్తి సహకారం ఉందని ఆగ్రహం
- స్టీల్ ప్లాంట్ కోసం ఏపీ ఎంపీలు ఏకమవ్వాలని పిలుపు
- ఉక్కు పరిశ్రమ కోసం కాంగ్రెస్ పోరాటం ఆగదని స్పష్టీకరణ

అమరావతి : విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరిం చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఆపరేషన్ సైలెంట్ కిల్లింగ్' చేపట్టారంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు మిగతా.. 2లో

# దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా..!!

**తెలంగాణ సాంస్కృతిక గౌరవాన్ని ప్రతిబింబించేలా ఆయా ఏర్పాట్లు ఉండాలి**

- పర్యాటక, నీటి పారుదల, దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- రోడ్లను యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు పూర్తి చేయాలి
- ఏర్పాట్లపై అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.
- భద్రతా చర్యలు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి






హైదరాబాద్ : గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభి వృద్ధికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని ఆదేశించారు. అదే క్రమంలో పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా మిగతా.. 2లో

## ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో అనూహ్య పరిణామం, ఇక ఫిక్స్..!!



తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం. ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో ఆసక్తి కర అంశాలు చోటు చేసుకుంటున్నాయి. సుప్రీం ఆదేశాల తరువాత స్పీకర్ తన కార్యాచరణ వేగవంతం చేసారు. ఇప్పటికే పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. వారు తాజాగా స్పీకర్ నోటీసులకు తమ సమాధానం ఇచ్చారు. అందులో కీలక అంశాలను ప్రస్తావించారు. ఇద్దరు ఎమ్మెల్యేల విషయంలో మాత్రం కొంత సస్పెన్స్ కొనసాగుతోంది. దీంతో.. ఇప్పుడు స్పీకర్ నెక్ట్ స్టెప్ ఏంటనేది రాజకీయం గా ఉత్కంఠ పెంచుతోంది. స్పీకర్ జారీ చేసిన ఫిరాయింపు నోటీసులకు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు సమాధానం ఇచ్చారు. తాము బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామని స్పీకర్‌కు వివరణ ఇచ్చారు. అభివృద్ధి పనుల కోసమే సీఎంను కలిశామని ఈ మేరకు సభాపతి నోటీసులకు సమాధానం ఇచ్చారు. అయితే కడియం శ్రీహరి, దానం నాగేందర్ మాత్రం మరింత గడువు కావాలని స్పీకర్‌ను కోరినట్లు సమాచారం. ఎమ్మెల్యేలు లిఖితపూర్వకంగా ఇచ్చిన వివరణలో పలు లీగల్ జడ్జిమెంట్లను కూడా ఉదహరించినట్లు తెలిసింది. ప్రధానంగా తాము పార్టీ మారలేదని బీఆర్?ఎస్? ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నామని, ఎక్కడా పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని చెప్పినట్లు తెలుస్తోంది. సుప్రీం కోర్టు మూడు నెలల్లోగా వీరి పైన నిర్ణయం తీసుకోవాలని సూచించటంతో మిగతా.. 2లో

## ఎట్టకేలకు ప్రధాని మోదీ బిగ్ స్టెప్..

- మోదీ శనివారం మణిపూర్‌లో పర్యటించ నున్నారు.
- అల్లర్లు, హింసాత్మక సంఘటనలతో అట్టుడికిపోయిన చురాచాంద్‌పూర్ ను సందర్శించనున్నారు.
- ఇందులో భాగంగా బాధిత కుటుంబాలను కలుసుకోనున్నారు.
- ఆయన ఈ పర్యటన చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది
- మౌలిక సదుపాయాల కల్పనక సంబంధించిన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు.
- మణిపూర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పునీత్ కుమార్ గోయల్ ఈ వివరాలను వెల్లడి



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం మణి పూర్‌లో పర్యటించనున్నారు. అల్లర్లు, హింసాత్మక సంఘటనలతో అట్టుడికిపోయిన చురాచాంద్‌పూర్ ను సందర్శించ నున్నారు. శాంతిభద్రతలు పునరుద్ధరించే ప్రయత్నాలు కొనసాగుతోండటం, మణిపూర్ పై మోదీ మిగతా.. 2లో

## ఉపరాష్ట్రపతి ప్రమాణస్వీకారానికి రాహుల్ గైర్హాజరు.. బీజేపీ నేత తీవ్ర విమర్శలు

ఉపరాష్ట్రపతి ప్రమాణస్వీకార కార్యక్రమానికి రాహుల్ గాంధీ గైర్హాజరు

గత నెలలో స్వాతంత్ర్య వేడుకలకూ దూరం

వ్యక్తిగత పర్యటనలకు సమయం ఉంటుంది కానీ, వీటికి ఉండదా అని బీజేపీ నేత ప్రశ్న

రాజ్యాంగ కార్యక్రమాలను బహిష్కరిస్తున్నారంటూ తీవ్ర విమర్శలు

దేశ ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై రాహుల్‌కు గౌరవం లేదంటూ ఆరోపణలు



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోమారు వివాదంలో చిక్కుకున్నారు. దేశానికి అత్యంత కీలకమైన రాజ్యాంగబద్ధ కార్యక్రమాలకు ఆయన వరుసగా గైర్హాజరు కావడంపై విమర్శలు వెల్లు వెత్తు తున్నాయి. తాజాగా ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మిగతా.. 2లో

## స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం చేయడమే చంద్రబాబు లక్ష్యం : బొత్స సత్యనారాయణ




స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రజా ఉద్యమంతోనే సాధ్యమన్న బొత్స

విశాఖ ఉక్కు పరిరక్షణే తమ పార్టీ లక్ష్యమని వెల్లడి

ప్లాంట్ ను ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లనివ్వబోమని వ్యాఖ్య

# ఏపీకి మరో కేంద్ర మంత్రి పదవి - కొత్త సమీకరణం...?

**కేంద్ర కేబినెట్ లో ఏపీకి మరో బెర్తు ఇచ్చేందుకు బీజేపీ అధినాయకత్వం సిద్ధం**

జనసేన నుంచి అప్పట్లో అవకాశం ఇచ్చినా.. పవన్ ఆసక్తి చూపలేదు

ఏ పార్టీ నుంచి ఎవరికి ఛాన్స్ దక్కుతుందనేది ఆసక్తి కరంగా మారుతోంది

ప్రస్తుతం ఉత్తరాంధ్ర.. కోస్తా జిల్లాలకు కేంద్ర కేబినెట్ లో అవకాశం దక్కింది.

బీసీ లేదా ఎస్సీ వర్గానికి అవకాశం ఇవ్వాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన

ఏపీ నుంచి కొత్తగా ఎవరికి అవకాశం వస్తుందనేది అధికారికంగా స్పష్టత వచ్చే అవకాశం



2లో

ప్రధాని మోదీ తన మంత్రివర్గ విస్తరణకు సమాయత్తం అవుతున్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నిక పూర్తి కావటంతో.. ఇప్పుడు బీజేపీ జాతీయాధ్యక్షుడు, ఆ తరువాత మంత్రివర్గ విస్తరణ దిశగా కార్యాచరణ కొనసాగుతోంది. అందులో భాగంగా ఏపీకి మరో మంత్రి పదవి దక్కనుందని తెలుస్తోంది. ఇప్పటికే బీజేపీ నుంచి ఒకరు, టీడీపీ కి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రివర్గంలో కొనసాగుతున్నారు.

## జగన్ అసెంబ్లీకి రావాలి : పవన్ కల్యాణ్



వైసీపీకి వేరే రాజ్యాంగం ఉందేమోనన్న పవన్

ఏపీలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటుపై పవన్ దృష్టి

తెలుగు సినిమా పరిశ్రమకు ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ

అమరావతి : భారత రాజ్యాంగాన్ని గౌరవించి వైసీపీ అధినేత జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. బహుశా వైసీపీకి వేరే రాజ్యాంగం ఉందేమోనని, మిగతా.. 2లో

## బాంబు పెట్టాం.. అందరినీ బయటకు పంపించండి : ఢిల్లీ హైకోర్టుకు బెదిరింపు మెయిల్

దేశ రాజధాని ఢిల్లీలోని హైకోర్టులో శుక్రవారం తీవ్ర కలకలం రేగింది. ఢిల్లీ హైకోర్టు ప్రాంగణంలో బాంబు పెట్టినట్లు ఆగంతుకులు పంపిన ఒక ఈ-మెయిల్ భద్రతా వర్గాలను ఉరుకులు పరుగులు పెట్టించింది. ఈ బెదిరింపుతో అప్రమత్తమైన పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే హైకోర్టు ప్రాంగణాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈరోజు మధ్యాహ్నం లోపు హైకోర్టులో బాంబు పేలుతుందని హెచ్చరిస్తూ గుర్తుతెలియని వ్యక్తులు ఈ-మెయిల్ పంపారు. సమాచారం అందిన వెంటనే అధికారులు స్పందించారు. ముందు జాగ్రత్త చర్యగా హైకోర్టు ప్రాంగణంలోని సిబ్బందిని, న్యాయవాదులను, ఇతర సందర్శకులను వెంటనే బయటకు పంపించి, ప్రాంగణాన్ని పూర్తిగా ఖాళీ చేయించారు. సమాచారం అందుకున్న బాంబ్ స్క్వాడ్ బృందాలు, డాగ్ స్క్వాడ్‌తో కలిసి హుటాహుటిన హైకోర్టుకు చేరుకున్నాయి. కోర్టులోని ప్రతి గదిని, ప్రాంగణంలోని అన్ని ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాయి. ప్రస్తుతానికి ఎక్కడా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదని పోలీసులు తెలిపారు. మెయిల్ వచ్చిన ఐపీ అడ్రస్‌ను గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కనిమొళి తేవిడియా పేరుతో వచ్చిన ఆ మెయిల్‌లో ఈ వారంలో తమిళనాడు ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కుమారుడి పైనా దాడులు చేస్తామని బెదిరింపులకు పాల్పడినట్లు వెల్లడించారు. బాంబే హైకోర్టుకు కూడా బాంబు బెదిరింపు మెయిల్ వచ్చినట్లు ముంబై పోలీసులు తెలిపారు. కోర్టు ప్రాంగణాన్ని ఖాళీ చేయించి గాలింపు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. న్యాయస్థానం ప్రాంగణంలో ఎలాంటి పేలుడు పదార్థాలు లభ్యం కాలేదని, ఇది నకిలీ బాంబు బెదిరింపుగా గుర్తించినట్లు తెలిపారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం... ఉత్తరాంధ్రపై ప్రభావం

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) కీలక హెచ్చరిక జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాలపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని స్పష్టం చేసింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న వాయవ్య ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రస్తుతం ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది రానున్న 48 గంటల్లో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా ప్రయాణించే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ వెల్లడించింది. ఈ అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడొచ్చని, కొన్ని ప్రాంతాల్లో పిడుగులు పడే ప్రమాదం కూడా ఉందని విపత్తుల సంస్థ తెలిపింది. రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదవుతాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. "వర్షాల సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లోతట్టు ప్రాంతాల వారు మరింత అప్రమత్తంగా ఉండాలి" అని ఆయన తెలిపారు. రైతులు, మత్స్యకారులు కూడా వాతావరణ సూచనలను గమనిస్తూ సురక్షితంగా ఉండాలని కోరారు.

## నేపాల్ లో భారతీయుల బస్సుపై దాడి

నేపాల్ లోని పశుపతినాథ్ ఆలయ దర్శనానికి వెళ్లిన భారతీయులపై దాడి జరిగింది. వారు ప్రయాణిస్తున్న బస్సుపై దుండగులు దాడి చేశారు. బస్సులోని ప్రయాణికులను బెదిరించి నగదు, నగలు, సెల్ ఫోన్లు సహా విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారు. కాసేపటికి నేపాల్ ఆర్మీ వచ్చి తమను కాపాడిందని, భారత ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంతో స్వస్థలాలకు చేరుకున్నామని భక్తులు తెలిపారు. యూపీకి చెందిన ఈ టూరిస్టు బస్సుకు ఆంధ్రప్రదేశ్ కు చెందిన రాజ్ డ్రైవర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ దోపిడీ ఘటనను రాజ్ మీడియాకు వివరిస్తూ.. పశుపతినాథ్ ఆలయం నుంచి తిరిగి వస్తుండగా ఒక దొంగల ముఠా బస్సును అడ్డగించిందని, బస్సు అద్దాలను ధ్వంసం చేసి ప్రయాణికులను బెదిరించిందని చెప్పారు. తమ వద్ద ఉన్న నగదు, నగలు, విలువైన వస్తువుల తో పాటు బ్యాగులను కూడా ఎత్తుకెళ్లారని ఆయన వివరించారు. దొంగలు పలువురు ప్రయాణికులపై దాడికి పాల్పడ్డారని బాధితులు తెలిపారు. ఆ తర్వాత కాసేపటికి నేపాల్ సైనికులు వచ్చి తమకు సహాయం చేశారని, భారత ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంతో తాము సురక్షితంగా సరిహద్దులు దాటామని వారు పేర్కొన్నారు.

## జగన్ అసెంబ్లీకి రావాలి : పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

కానీ అది తమ ప్రభుత్వంలో చెల్లదని ఆయన వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా (ఎన్ఎస్‌డీ) క్యాంపస్‌ను ఏర్పాటు చేసే ఆలోచన ఉందని పవన్ తెలిపారు. ఈ ముఖ్యమైన ప్రతిపాదనపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో త్వరలోనే చర్చించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాలను పంచుకున్నారు. ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఒక చిన్నపాటి భారతదేశంలా ఉందని పవన్ అభిప్రాయపడ్డారు. తనకు నటనలో శిక్షణ ఇచ్చిన గురువు సత్యమూర్తి ఈ సంస్థ గురించి ఎంతో గొప్పగా చెప్పేవారని ఆయన గుర్తుచేసుకున్నారు. సమాజంలో కళలకు సరైన ప్రోత్సాహం లేకపోతే హింస పెరిగే ప్రమాదం ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తెలుగు సినిమా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, సినీ పరిశ్రమకు ఏపీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఇండస్ట్రీకి అవసరమైన సౌకర్యాలు, రాయితీలపై తగిన కార్యాచరణ రూపొందిస్తున్నామని పవన్ స్పష్టం చేశారు. అంతకుముందు, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పవన్ హాజరయ్యారు. అపార అనుభవజ్ఞుడైన రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి పదవికి మరింత గౌరవాన్ని తీసుకువస్తారని, ఆయన నేతృత్వంలో రాజ్యసభలో అర్థవంతమైన చర్చలు జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం చేయడమే చంద్రబాబు లక్ష్యం : బొత్స సత్యనారాయణ

అమరావతి : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి వేడి పుట్టిస్తోంది. ఈ వ్యవహారంపై మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకోవాలంటే అది ప్రజా ఉద్యమం ద్వారానే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కేవలం నిరసనలతో కాకుండా, ప్రజలంతా ఏకమై ఉద్యమిస్తేనే కేంద్రం వెనక్కి తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖ ఉక్కు పరిరక్షణే తమ పార్టీ ధ్యేయమని పునరుద్ఘాటించిన బొత్స, స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేయడమే చంద్రబాబు లక్ష్యమని విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో తమ పార్టీ వైఖరి మొదటి నుంచి స్పష్టంగా ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటు చేతుల్లోకి వెళ్లనివ్వబోమని ఆయన తేల్చిచెప్పారు. కొంతకాలంగా విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించబోతున్నారనే ప్రచారం మళ్లీ ఊపందుకోవడంతో వైసీపీ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంది. విశాఖలో ఆ పార్టీ నేతలు ఇప్పటికే ఆందోళనలు చేపట్టారు. ఉక్కు పరిశ్రమను కాపాడుకునేందుకు ఎంతవరకైనా పోరాడతామని ఆ పార్టీ నాయకులు హెచ్చరిస్తున్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించేందుకు ప్రయత్నించినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దాంతో కేంద్రం ఆ నిర్ణయం నుంచి తాత్కాలికంగా వెనక్కి తగ్గింది. నష్టాల్లో ఉన్న ప్లాంట్‌కు ఆర్థికంగా చేయూతనివ్వడంతో ఆందోళనలు కొంతకాలం సద్దుమణిగాయి. అయితే ఇప్పుడు మళ్లీ ప్రైవేటీకరణ వార్తలు తెరపైకి రావడంతో, బొత్స లాంటి సీనియర్ నేతల వ్యాఖ్యలతో ఈ అంశం రాష్ట్రంలో మరోసారి రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌పై మోదీ 'సైలెంట్ కిల్లింగ్' ఆపరేషన్ చేపట్టారు

మొదటి పేజి తరువాయి



వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. లక్షల కోట్ల విలువైన స్టీల్ ప్లాంట్ భూములను కైవసం చేసుకునేందుకే ఈ కుట్ర జరుగుతోందని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణపై ఎంబీ భవన్‌లో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. "విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై బీజేపీ నాటకాలు ఆడుతోంది. రాష్ట్రంలో ఉన్న 25 మంది ఎంపీలు బీజేపీకి వత్తాసు పలుతుకున్నారు. 2021లో అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు... స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం టీడీపీ ఎంపీలు రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నారని కేంద్రానికి లేఖ రాశారు. ఒకప్పుడు వాజ్‌పేయి హయంలో ప్రైవేటీకరణ చేయాలని అనుకుంటే అడ్డుపడ్డాను అని ఆయన గొప్పలు చెప్పారు. మరి ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారు? బీజేపీ ఇవాళ కేంద్రంలో అధికారంలో ఉందంటే, అది ఆంధ్ర ఎంపీలు ఇచ్చిన మద్దతుతోనే. టీడీపీ, జనసేన బీజేపీతో బహిరంగ పొత్తు పెట్టుకుంటే.. వైసీపీ రహస్య పొత్తు పెట్టుకుంది. స్వార్థ రాజకీయాల కోసం అందరు కలిసి బీజేపీని మోస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో ఎంపీల మధ్య ఐకమత్యం లేదు. పార్లమెంట్ వేదికగా విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్ముతున్నాం అంటే ఒక్కరు మాట్లాడలేదు. పోలవరం ఎత్తు తగ్గించాం అని చెప్పినా ఐకమత్యం లేదు. ప్రజాస్వామయంగా ఎన్నికైన ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కొట్లాడాలి. విశాఖ స్టీల్ భూముల విలువ రూ.4 లేదా 5 లక్షల కోట్లు. 20 వేల ఎకరాల కోసం ప్రధాని మోదీ ఆపరేషన్ సైలెంట్ కిల్లింగ్ చేపట్టారు. అందుకే రా మెటీరియల్ ఇవ్వడం లేదు... క్యాప్టివ్ మైన్స్ ఇవ్వడం లేదు... లాజిస్టిక్స్ ఇవ్వడం లేదు. విశాఖ స్టీల్ ప్లాంట్ పై ప్రైవేటీకరణ కత్తి వేలాడుతోంది. పార్లమెంట్ వేదికగా రాష్ట్ర ఎంపీలు అందరూ విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం ఉద్యమం చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. స్టీల్ ప్లాంట్ కోసం కాంగ్రెస్ పార్టీ అలుపెరగని పోరాటం చేస్తుంది" అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు.

## ఏపీకి మరో కేంద్ర మంత్రి పదవి - కొత్త సమీకరణం...?

మొదటి పేజి తరువాయి



ఇప్పుడు మరో అవకాశం రావటంతో... ఏ పార్టీ నుంచి ఎవరికి ఛాన్స్ దక్కుతుందనేది ఆసక్తి కరంగా మారుతోంది. ఇక్కడ.. చంద్రబాబు, పవన్ నిర్ణయం కీలకంగా మారనుంది. ఏపీకి మరో కేంద్ర మంత్రి పదవి దక్కనుంది. త్వరలో బీహార్ ఎన్నికలు జరగనుండగా.. ఆ తరువాత తమిళనాడు, పశ్చిమ బెంగాల్ లోనూ ఎన్నికలకు సమయం సమీపి స్తోంది. దీంతో.. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికలు బీజేపీ అధినాయకత్వానికి ప్రతిష్ఠాత్మకంగా మారుతు న్నాయి. ఈ రెండు రాష్ట్రాల కు మంత్రివర్గ విస్తరణలో ప్రాధాన్యత దక్కనుంది. తమిళనాడు మాజీ బీజేపీ చీఫ్ అన్నామైలకు కేంద్ర మంత్రి పదవి దాదాపు ఖాయమైంది. కేంద్రంలో టీడీపీ నుంచే ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నారు. జనసేన నుంచి అప్పట్లో అవకాశం ఇచ్చినా.. పవన్ ఆసక్తి చూపలేదు. టీడీపీకి ఒక కేంద్ర మంత్రి, మరొకటి సహాయ మంత్రి పదవి దక్కాయి. ఏపీ కేబినెట్ లో బీజేపీకి ఒక మంత్రి పదవి కేటాయించారు. కాగా, ఇప్పుడు మారుతున్న సమీకరణాల్లో భాగంగా కేంద్ర కేబినెట్ లో ఏపీకి మరో బెర్తు ఇచ్చేందుకు బీజేపీ అధినాయకత్వం సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఏపీ కేబినెట్ లోనూ బీజేపీకి మరో మంత్రి పదవి పైన ప్రతిపాదన చేసినట్లు సమాచారం. కొత్తగా దక్కే మంత్రి పదవి పైన టీడీపీ, జనసేనలో ఎవరికి దక్కుతుందనేది చంద్రబాబు - పవన్ తీసుకునే తుది నిర్ణయం మేరకు ఉంటుందని తెలుస్తోంది. ఇదే సమయంలో సామాజిక సమీకరణాలు కీలకం కానున్నాయి. కేంద్ర కేబినెట్ లో మంత్రి పదవి తీసుకోవాలని పవన్ తాజా ఆలోచనగా తెలుస్తోంది. పవన్ నుంచి ఇద్దరు ఎంపీలు ఉన్నారు. కాగా, అందులో మచిలీపట్నం ఎంపీ బాలశౌరి సీనియర్. నాగబాబును రాష్ట్రంలో కాకుండా కేంద్ర మంత్రిగా పంపించే ప్రతిపాదన పైన పవన్ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఉత్తరాంధ్ర.. కోస్తా జిల్లాలకు కేంద్ర కేబినెట్ లో అవకాశం దక్కింది. దీంతో, ప్రాంతీయ - సామాజిక సమీకరణాల్లో భాగంగా రాయలసీమ నుంచి బీసీ లేదా ఎస్సీ వర్గానికి అవకా శం ఇవ్వాలనేది సీఎం చంద్రబాబు ఆలోచనగా తెలుస్తోంది. ఇందులో చిత్తూరు, హిందూపూర్ ఎంపీల్లో ఒకరికి అవకాశం దక్కుతుందని భావిస్తున్నారు. అదే సమయంలో సీమ నుంచి రెడ్డి వర్గానికి అవకాశం పైనా ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. రెడ్డి వర్గానికి ఇస్తే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేరు ప్రధానంగా రేసులో వినిపిస్తోంది. జనసేనకు దక్కితే బాలశౌరి పేరు వైపు మొగ్గ చూపే అవకాశం ఉంది. బీజేపీ తీసుకుంటే పురందేశ్వరి లేదా సీఎం రమేశ్ లో ఒకరిని ఎంపిక చేస్తారా అనే చర్చ జరుగుతోంది. దీంతో.. దసరా తరువాత కేంద్ర కేబినెట్ లో ఏపీ నుంచి కొత్తగా ఎవరికి అవకాశం వస్తుందనేది అధికారికంగా స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది.

## ఎట్టకేలకు ప్రధాని మోదీ బిగ్ స్టెప్..



మొదటి పేజి తరువాయి

ఎందుకు మౌనంగా ఉన్నారంటూ ప్రతిపక్షాలు నిలదీస్తోన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన ఈ పర్యటన చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇందులో భాగంగా బాధిత కుటుంబాలను కలుసుకోనున్నారు. తన పర్యటన సందర్భంగా రూ. 8,500 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. వీటిలో చురాచంద్‌పూర్- రూ. 7,300 కోట్లు, ఇంఫాల్- రూ. 1,200 కోట్ల విలువైన ప్రాజెక్టులు ఉన్నాయి. వీటితో పాటు అదనంగా మరో రూ. 7,300 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. మణిపూర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పునీత్ కుమార్ గోయల్ ఈ వివరాలను వెల్లడించారు. కొద్దిసేపటి కిందటే ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఢిల్లీ నుంచి ఉదయం 10 గంటల సమయంలో ప్రత్యేక విమానంలో మోదీ మణిపూర్ కు బయలుదేరుతారు. 11:30 గంటలకు చురాచంద్‌పూర్‌కు చేరుకుంటారు. అల్లర్లు, దాడుల ఘటనల్లో నష్టపోయిన బాధితులను పరామర్శిస్తారు. మృతుల కుటుంబీకులతో సమావేశమౌతారు. అనంతరం మౌలిక సదుపాయాల కల్పనక సంబంధించిన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. కొన్నింటిని ప్రారంభిస్తారు. స్టేట్ పీస్ గ్రౌండ్‌లో బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు కాంగ్లాకు చేరుకుంటారు. అక్కడ కూడా బాధిత కుటుంబాలవారిని పరామర్శిస్తారు. అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారు. 2023లో హింసాత్మక ఘటనలతో అట్టుడికిపోయిన తర్వాత ప్రధాని మోదీ మణిపూర్‌ను సందర్శించడం ఇదే మొదటిసారి. నాటి దాడుల్లో తీవ్రంగా నష్టపోయింది ఈ చురాచాంద్ పూర్ జిల్లానే. కుకీలు మెజారిటీగా ఉన్న నగరం అది. నేరుగా అక్కడికి వెళ్లనున్నారు మోదీ. మణిపూర్ అల్లర్లపై ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారని, దీనిపై మాట్లాడటానికి ఆయన ఎందుకు సంశియిస్తోన్నారంటూ గతంలో పలుమార్లు ప్రతిపక్ష పార్టీల నాయకులు విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. మణిపూర్ ను ఎందుకు సందర్శించట్లేదనీ నిలదీసిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఇప్పుడు తాజాగా మోదీ ఆ రాష్ట్ర పర్యటన చేపట్టడం చర్చనీయాంశమైంది. ప్రతిపక్షాల విమర్శలకు చెక్ పెట్టినట్టయింది.

## దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా..!!



వేసుకొని మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. గోదావరి పుష్కరాల సన్నద్ధత, ముందస్తు ప్రణాళికలపై కమాండ్? కంట్రోల్? సెంటర్‌లో ముఖ్యమంత్రి గారు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి కొండా సురేఖ గారు, సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 2027లో జులై 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలకు వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీరం వెంట దాదాపు 74 ప్రాంతాల్లో పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటుందని అధికారులు ముఖ్యమంత్రి గారికి వివరించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు అన్ని ప్రధాన ఆలయాల వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అందుకని వాటిని మొదట అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఆలయాల అభివృద్ధితో పాటు ఆయా ప్రాంతాల్లో శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని చెప్పారు. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్, తాగు నీరు, స్నానాల ఘాట్లతో పాటు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలన్నీ ఉండేలా ప్లాన్ చేసుకోవాలని చెప్పారు. మహా కుంభమేళాతో పాటు గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలని సూచించారు. గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాలను సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు నివేదికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అలాగే స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్లు రూపొందించాలన్నారు. పుష్కరాల ఏర్పాట్లకు కేంద్రం ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. స్వచ్ఛ భారత్. జల్ జీవన్ మిషన్‌తో పాటు అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం ఉండే పనులు గుర్తించి, వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు. దక్షిణ భారత కుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో పర్యాటక, నీటి పారుదల, దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు.

## ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో అనూహ్య పరిణామం, ఇక ఫిక్స్..!!

మొదటి పేజి తరువాయి

సభాపతి వీరి నుంచి వివరణ కోరుతూ నోటీసులు జారీచేశారు. దీంతో, స్పీకర్ కార్యాలయం నుంచి నోటీసులు అందుకున్న 10 మంది ఎమ్మెల్యేల్లో బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అరెకపూడి గాంధీ, సంజయ్, గూడెం మహిపాల్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, కాలె యాదయ్య, తెల్లం వెంకట్రావు శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌కు లిఖితపూర్వకంగా సమాధానాలిచ్చారు. కానీ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్ మాత్రం సమాధానాలివ్వడానికి తమకు మరికొంత సమయం కావాలని స్పీకర్‌ను కోరినట్లు సమాచారం. తాము ఎక్కడా పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని..బీఆర్?ఎస్ ?కు రాజీనామా చేయలేదని అభివృద్ధి పనుల కోసమే ముఖ్యమంత్రిని కలిశామని ఆ సందర్భంగా మర్యాదపూర్వకంగా కండువా కప్పారని వివరించినట్లు సమాచారం. పైగా అది కాంగ్రెస్ పార్టీ కండువా కాదని అని 8 మంది ఎమ్మెల్యేలు వేర్వేరుగా వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో, ఇప్పుడు వీరి సమాధానాల ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

## ఉపరాష్ట్రపతి ప్రమాణస్వీకారానికి రాహుల్ గైర్హాజరు.. బీజేపీ నేత తీవ్ర విమర్శలు

మొదటి పేజి తరువాయి



ఆయన హాజరుకాకపోవడంపై బీజేపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కూడా రాహుల్ గాంధీ దూరంగా ఉన్నారు. ఇప్పుడు ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారం వంటి ముఖ్యమైన కార్యక్రమానికి కూడా ఆయన దూరంగా ఉండటం చర్చనీయాంశమైంది. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ తీరుపై తీవ్రంగా స్పందించారు. "వ్యక్తిగత విహారయాత్రల కోసం మలేషియా వంటి దేశాలకు వెళ్ళడానికి సమయం ఉంటుంది కానీ, దేశ గౌరవాన్ని చాటే ఇలాంటి అధికారిక కార్యక్రమాలకు హాజరు కావడానికి సమయం ఉండదా?" అంటూ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ తీరు భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయనకున్న అగౌరవాన్ని తెలియజేస్తోందని విమర్శించారు. దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని, రాజ్యాంగబద్ధ పదవుల ప్రమాణ స్వీకారాన్ని గౌరవించని వ్యక్తి ప్రజా జీవితంలో కొనసాగడానికి అర్హులా? అని ఆయన ప్రశ్నించారు. రాహుల్ చర్యలు భారత ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని, ఆయన వైఖరి దేశ వ్యతిరేక ధోరణిని ప్రతిబింబిస్తోందని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు.

## ఊహించని పరిణామం భారత్ కు డొనాల్డ్ ట్రంప్?



నవంబర్‌లో ఢిల్లీలో జరగబోయే క్వాడ్ సమ్మిట్ ఇప్పుడు అంతర్జాతీయ దృష్టిని ఆకర్షిస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇందులో పాల్గొనబోతున్నారన్న వార్త కేవలం ఒక పర్యటన సమాచారం మాత్రమే కాదు, భౌగోళిక రాజకీయ సమీకరణాల్లో కొత్త మార్పులకు సూచన. క్వాడ్ కూటమి పుట్టుకనే చైనా వ్యూహాత్మక పెత్తనానికి ఎదురుదెబ్బ ఇవ్వాలన్న ఆలోచనతో జరిగింది. 2007లో ప్రారంభమై, 2017లో పునరుద్ధరించబడిన ఈ వేదిక ఇప్పుడు ఇండో-పసిఫిక్ ప్రాంత భవిష్యత్ దిశను నిర్ణయించే వేదికగా మారింది. భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాల వ్యూహాత్మక సమన్వయం అంతర్జాతీయ సమతౌల్యానికి కొత్త బలం ఇస్తోంది. ట్రంప్ రాక ఇక్కడ మరో ప్రత్యేకతను తెస్తోంది. ఆయన ఇప్పటి వరకు భారత్‌పై సుంకాలు, వాణిజ్య పరిమితుల విషయంలో కఠిన ధోరణి ప్రదర్శించారు. అయితే ఢిల్లీలో జరిగే ఈ సమ్మిట్‌కు హాజరవుతానని ఆసక్తి చూపడం, ఆయన విదేశాంగ ప్రాధాన్యతల్లో ఇండో-పసిఫిక్కు ఉన్న స్థానం స్పష్టంగా తెలియజేస్తోంది. ఈ సమ్మిట్‌లో చర్చకు రాబోయే అంశాలు తేలికవి కావు. చైనా విస్తరిస్తున్న సైనిక శక్తి, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రభావం, వాతావరణ మార్పుల సంక్షోభం, ఆర్థిక సహకారం - ఇవన్నీ భవిష్యత్ దశాబ్దాల దిశను నిర్దేశించే సమస్యలు. ఈ వేదికపై తీసుకునే నిర్ణయాలు కేవలం క్వాడ్ సభ్య దేశాలకే కాకుండా, మొత్తం ప్రపంచానికి ప్రభావం చూపుతాయి. భారత్‌కి ఇది ఒక డిప్లొమాటిక్ వేదిక మాత్రమే కాదు, తన ప్రాధాన్యాన్ని ప్రపంచానికి మరోసారి గుర్తు చేసే అవకాశం. అమెరికా అధ్యక్షుడి ప్రత్యక్ష హాజరు భారత్-అమెరికా సంబంధాలకే కాదు, మొత్తం ఆసియా-పసిఫిక్ భద్రతా వ్యవస్థకు సానుకూల సంకేతం. ప్రస్తుతం, ట్రంప్ పర్యటన రద్దు, వాణిజ్య సమస్యలు, వ్యక్తిగత విభేదాలతో భారత్-అమెరికా సంబంధాలు ఒక సవాలుతో కూడిన పరిస్థితిలో ఉన్నాయి. ఈ పరిస్థితులు మెరుగుపడాలంటే, ఇరు దేశాల నేతలు సయోధ్య దిశగా అడుగులు వేయడం తప్పనిసరి. లేకపోతే, ఈ పరిణామాలు కేవలం రెండు దేశాలకే కాకుండా, మొత్తం ఆసియా-పసిఫిక్ ప్రాంత భౌగోళిక రాజకీయ సమీకరణాలకు కూడా కీలకం కావచ్చు. భవిష్యత్తులో ఇరు దేశాల సంబంధాలు ఎలా ఉంటాయి అనేది వేచి చూడాలి. మొత్తానికి, ఢిల్లీలో జరగబోయే ఈ క్వాడ్ సమ్మిట్ కేవలం సమావేశం కాదు. ఇది ఇండో-పసిఫిక్ సమీకరణాలకు కొత్త దారిని చూపించే రాజకీయ వేదిక. ట్రంప్ రాక ఆ దారిలో కీలక మలుపు కావచ్చు.

# పేదల పక్షపాతి కూటమి ప్రభుత్వం!...

## వరద బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం!...

## రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని!...

## జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి!...



వి.ఆర్.పురం,సెప్టెంబర్12(నేటి శుభోదయ ప్రతినిధి)పేదల పక్షపాతిగా కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ప్రజలపక్షాన మీకు అండగానే ఉంటుందని,కూటమి నాయకులు,జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి,రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని, తెలుగుదేశం పార్టీ,మండల కార్యదర్శి బురఖా కన్నారావు, జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,స్పష్టం చేశారు. శుక్రవారం రాజుపేట,రేఖపల్లి, పంచాయతీల్లోని సచివాలయంలో వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మన రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి,ఆదేశానుసారం గోదావరి, శబరి, వరదల్లో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రతీ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ముందే





ఉంటుందన్నారు.అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండుకళ్ళని వారు స్పష్టంచేశారు. రాజుపేట, రేఖపల్లి, సచివాలయ పరిధిలో కందిపప్పు, బంగాళదుంపలు,ఉల్లిపాయలు, మంచినూనె,తదితరులు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈపంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు వాణిజ్య విభాగం నియోజకవర్గ ఇంచార్జీ బీరక ప్రకాష్ రావు,చిన్నమట్టపల్లి ఎం.పి.టి.సి,పూనెం ప్రదీప్ కుమార్, పంకు సత్తిబాబు, పోడియం శ్రీరామూర్తి,సోయం చిన్న బాబు, బాగుల అంజన్ రావు, మాచర్ల వేణుబాబు,సోడే మల్లయ్య, డీలర్ రాంబాబు,వి.ఆర్.ఓ,సుబ్బారావు, సచివాలయం పోలీస్, సచివాలయ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాష్టమి వేడుకలకు సర్వం సిద్ధం!...

## కృష్ణాష్టమి వేడుకల్లో భక్తులు అధికసంఖ్యలోపాల్గొని కృపా కటాక్షం పొందండి!...

## శ్రీసీతారాముల దర్శనం మహాభాగ్యం!...

## శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు!...





విఆర్ పురం,సెప్టెంబర్12(నేటి శుభోదయ ప్రతినిధి): కృష్ణాష్టమి వేడుకలకోసం ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లు,భక్తుల దర్శనం కోసం గుడిలో సౌకర్యాలు కల్పించామని శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు, తెలియజేశారు.శుక్రవారం ఒక ప్రకటనలో మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీరామగిరి గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ నెల15వ తేదీ కృష్ణాష్టమి వేడుకలు,16వతేదీ స్వామివారి, ఉట్లఉత్సవం జరుగుతాయని ఆయన వివరించారు.భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి ఆలయంలో జరిగే ఈపూజ కార్యక్రమాల్లో పాల్గొని కృపా కటాక్షాలు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని,ఆయన కోరారు.ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో ఆలయ ప్రధాన అర్చకులు సౌమిత్రే పురుషోత్తమాచార్యులు,గ్రామస్థులు,తదితరులు ఉన్నారు.

# ఆర్-బి!అధికారులూ ఈరోడ్డుకి మరమ్మత్తు చేయండీ!



వి.ఆర్.పురం,సెప్టెంబర్12(నేటి శుభోదయ ప్రతినిధి): ఆర్-బి అధికారులు భద్రాచలం టూ రేఖపల్లి ప్రధాన రహాదారి అన్నీ వాహానాలు ఈరోడ్డు మార్గం ద్వారానే రేఖపల్లి ప్రధాన కేంద్రానికి చేరుకోవాలి ప్రభుత్వ ఆసుపత్రికి దగ్గరలో పాత సచివాలయం ఎదురుగా రేఖపల్లి మినరల్ వాటర్ ప్లాంట్ ముందు రోడ్డు అద్వాన్నంగా ఉంది శుక్రవారం ఉదయం వికలాంగుడు బొర్రా నాగేశ్వరరావు, మురుగు నీటిగుంటలో అదుపు తప్పిపడిపోయాడు.ఇక్కడ ఈ మురుగునీరు ఉండటంతో చాలా ప్రమాదాలు జరిగాయి. ప్రమాద కరంగా ఉండటంతో వాహానదారులు,పాదచారులు,





ముఖ్యంగా మహిళలు చాలా చాలా ఇబ్బందులు పడుతున్నారు. నీరు నిల్వలేకుండా మెయిన్ రోడ్డుకు డ్రైనేజీ ఏర్పాటు, లేదా కనీసం రోడ్డు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు, అన్నీ శాఖలఅధికారులు ఈ రోడ్డు మార్గం ద్వారానే తమ తమ కార్యాలయాలకు చేరుకోవాలి. పరిస్థితి అర్థంచేసుకోని ఆర్-బి అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టాలని వాహానదారులు, పాదచారులు,ప్రజలు చుట్టుప్రక్కల ఇంటి యజమానులు కోరుతున్నారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, నేటి శుభోదయ ::: త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. ఫైర్ అలారం పరిశీలించారు. అగ్నిమాపక యంత్రాలు కండీషన్ పర్యవేక్షణ చేయాలన్నారు. మొదటి అంతస్తులో స్లాబ్ ను పరిశీలించి, నీరు నిల్వకుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. వర్షపు నీరు ఎక్కడ నిల్వ వుండొద్దని, పడ్డ నీరు వెంటనే వెళ్లిపోయేలా డ్రైయినేజి వ్యవస్థ ఉండాలన్నారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి, మాట్లాడుతూ, సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజేపి పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్, సి.పి.ఐ.(ఎం.) పార్టీ ప్రతినిధి ఎస్. నవీన్ రెడ్డి, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి ఎల్. సతీష్, టి.డి.పి. పార్టీ ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బిఎస్ పి పార్టీ ప్రతినిధి సిహెచ్. నాగేశ్వరరావు,అధికారులు, తదితరులు ఉన్నారు.



# ‘సూపర్ సిక్స్ నుంచి యూరియా వరకూ ప్రతీదీ రాద్ధాంతమే

# విష ప్రచారంతో గందరగోళం సృష్టిస్తున్న వైసిపి..’

## శెట్టిబలిజ వర్గాన్ని ఓసీల్లో కలిపేస్తున్నారని దుష్ప్రచారం

## వైసిపి హయాంలోని చీకటి జీవోను సవరించి జీవో తెచ్చాం..

## మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడి



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై అన్ని విషయాల్లో వైసిపి వాళ్ళు మొదటి నుంచీ విషప్రచారం చేస్తూనే ఉన్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వ్యాఖ్యానించారు. సూపర్ సిక్స్ అమలు చేయలేమని దుష్ప్రచారం చేసారు , తీరా అమలు చేస్తుంటే మరోవిధంగా విషప్రచారం మొదలు పెట్టారు , ఇప్పుడు యూరియా గురించి కూడా రాద్ధాంతం చేస్తూనే ఉన్నారు .. ఎక్కడైనా ఓ చిన్న సంఘటన జరిగితే దాన్ని భూతద్దంలో చూపిస్తూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. స్థానిక గణేష్ చౌక్ లోని ప్రెస్ క్లబ్ లో ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు తదితరులతో కల్సి శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడారు. ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ సూపర్ హిట్ చేశామని ఆయన అన్నారు. యూరియా కూడా దశలవారీగా విడుదల చేస్తుంటే, వైసిపి విష ప్రచారం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఏదైనా సరుకు దొరకడం లేదని ప్రచారం చేస్తే ఎక్కువ కొనుక్కుని నిల్వ చేసుకుంటే, కృత్రిమ కొరత ఎలా ఏర్పడుతుందో అలాగే యూరియా విషయంలో వైసిపి దుష్ప్రచారం కారణంగా కృత్రిమ కొరతకు దారితీసిందని మంత్రి సుభాష్ వివరించారు.

### శెట్టి బలిజలకు అన్యాయమంటూ నకిలీ ప్రచారం:

బిసిలకు అన్యాయం చేస్తున్నట్టు, శెట్టిబలిజలకు అన్యాయం చేస్తున్నట్టు, ఓసీల్లో కలిపిలేస్తున్నట్టు, రకరకాలుగా వైసిపి వాళ్ళు ప్రచారం చేస్తున్నారని మంత్రి సుభాష్ తీవ్రంగా ఖండించారు. వైసిపి హయాంలో శెట్టిబలిజలతో సహా గీత కులాలను గౌడ గా వ్యవహరించే విధంగా చీకటి జీవో తెచ్చి, దాన్ని ఇప్పుడు సాకుగా చూపించి విషప్రచారం చేస్తోందని ఆయన విమర్శించారు. ఈ విషయంలో శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు చేసిన విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం దృష్టికి తేవడంతో కూటమి ప్రభుత్వం స్పందించి ఆయా ప్రాంతాల్లో గీత కులాలను ఎలా వ్యవహరిస్తారో అలాగే సర్టిఫికెట్స్ ఇచ్చేలా జీవో ఎం ఎస్ నం 6 (11.9.2025 ) తెచ్చినట్లు మంత్రి సుభాష్ చెప్పారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లకు కృతజ్ఞతలు చెబుతున్నామని ఆయన అన్నారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ కడలి రామ కృష్ణ, చింతపల్లి నాని, కొప్పి శెట్టి చిన్నా,పాలిక సతీష్, శీలం గోవింద్,డి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆయుధ డిపో ఏర్పాటుపై నౌకాదళ అధికారులతో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సమావేశం



ఏలూరు, నేటి శుభోదయ ::: పోలవరం నియోజక వర్గంలో రూ.2 వేల కోట్లతో నౌకాదళ ఆయుధగారం ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చొరవతో శుక్రవారం నేవీ అధికారులతో ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఎంపీ, ఈ ప్రాజెక్టు కోసం జీలుగుమిల్లి ప్రాంతంలో స్థల పరిశీలన కూడా చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ప్రాజెక్టు పురోగతిపై నౌకాదళ అధికారులను ప్రశ్నించారు. నేవీ అధికారులు మాట్లాడుతూ జీలుగుమిల్లి ప్రాంతంలో 3 గ్రామాల పరిధిలో 1166 ఎకరాలు గుర్తించామని, భూసేకరణ పూర్తయితే త్వరలోనే పనులు మొదలు పెడతామని, 10 ఏళ్లలో ఇది పూర్తి అవుతుందని సమాధానం ఇచ్చారు. ఈ సమయంలో జోక్యం చేసుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలు గతంలో పోలవరం ప్రాజెక్ట్ భూసేకరణ సమయంలో వచ్చిన ఇబ్బందులను నేవీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారం, స్థానికులకు ఉపాధి కల్పించేందుకు మొదటగా ప్రాధాన్యత ఇవ్వాలనీ నౌకాదళ అధికారులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. నౌకాదళ అధికారులతో సమావేశం ముగిసిన తర్వాత విలేఖరులతో మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెనుకబడ్డ మారుమూల ప్రాంతాలు కూడా పట్టణాలతో సమంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు



సహకారంతో పట్టుబట్టి పోలవరం ప్రాంతానికి ఈ నేవీ ఆర్మ్స్ డిపో ప్రాజెక్టును తీసుకువచ్చానన్నారు. కాకినాడ, విశాఖ తీర ప్రాంతం ఇక్కడికి దగ్గరగా ఉండటం వల్ల కూడా కేంద్రం తమ ప్రతిపాదనను ఆమోదించిందని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, అపోహలు వీడి స్థానిక ప్రజలంతా సహకరించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రారంభంలో 500 నుంచి 1000 మందికి భవిష్యత్తులో 2000 మందికి స్థానికంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎంపీ చెప్పారు. స్థానిక యువతకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున నైపుణ్య శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు కూడా చేస్తామని అన్నారు. దాదాపు 2 వేల మంది నేవీ సిబ్బంది ఇక్కడ పనిచేస్తారని అధికారులు తమకు చెప్పారని, స్కూళ్లు, కాలేజీలు, ఆసుపత్రులు, హోటళ్ల వంటివి రావడంతో భవిష్యత్తులో ఇక్కడ ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 10 వేల మందికి ఉపాధి లభిస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు. ప్రతిష్ఠాత్మకమైన “కేంద్రీయ విద్యాలయం” సంస్థను కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తారని నేవీ అధికారులు చెప్పారన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల పర్యాటకం కూడా అభివృద్ధి అవుతుంది. నిర్మాణాలు ప్రారంభించినప్పటి నుంచే 60 శాతం మంది పనివారిని స్థానికంగానే తీసుకుంటామని నేవీ అధికారులు తమకు హామీ ఇచ్చారన్నారు. ?1944 నుంచే దేశంలో ఆయుధ డిపోల ఏర్పాటు జరుగుతోందని, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉంటాయనీ, విశాఖతో సహా దేశంలో అనేక ఆయుధ డిపోలు ఉన్నాయని ఇప్పటి వరకూ ఎటువంటి ప్రమాద ఘటనలు జరగలేదని ఎంపీ వివరించారు. నేవీ ప్రాజెక్టుకు భూమి కేటాయించే ప్రాంతంలో 400 నుంచి 500 నివాస గృహాలు ఉన్నాయని, వారికి వేరే చోట వసతి కల్పిస్తారనీ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద 470 కోట్లు కేటాయిస్తున్నారనీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నిర్వాసితులకు పూర్తి న్యాయం చేశాకే పనులు ప్రారంభిస్తారని, త్వరలో గ్రామసభలు నిర్వహించి ప్రజల అంగీకారం తీసుకుంటామన్నారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషివల్లే ఈ ప్రాజెక్ట్ పోలవరం ప్రాంతానికి వచ్చిందని చెబుతూ ఎంపీ కి కృతజ్ఞతలు తెలిపారు ఎమ్మెల్యే బాలరాజు. జీలుగుమిల్లి ప్రాంతంలో ఆయుధ కర్మాగారం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి, పోలవరం నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందితేనే ఈ ప్రాంతంలోని ప్రజలు, యువత జీవన విధానం మారుతుందని ఎంపీ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టును కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని, రూ .2 వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టు వెళ్లిపోతే పోలవరం నియోజవర్గంలో అభివృద్ధి కుంటుపడు తుందని ఎంపీ



తెలిపారు. నేవీ ప్రాజెక్టు ఈ ప్రాంతానికి రావటం పోలవరం నియోజకవర్గానికే కాకుండా ఏలూరు జిల్లాకి, రాష్ట్రానికి కూడా గర్వకారణం అని, దీనివల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభిప్రాయపడ్డారు. జీలుగుమిల్లి ప్రాంతంలో ఏర్పాటు చేయబోయేది డిపో మాత్రమే, తయారీ కర్మాగారం కాదని, ఎటువంటి తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని మరోసారి కోరిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ప్రజల్లో అపోహలు ఉంటే తొలగిస్తామని , మీడియా సహకరించి ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. అభివృద్ధిని అడ్డుకునే శక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా ప్రజలను కోరుతున్నట్లు కలెక్టర్ వెట్రిసెల్వి చెప్పారు. నేవీ అధికారులతో జరిగిన సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో పాటు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాస రావు, కలెక్టర్ వెట్రిసెల్వి, నేవీ అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# వైరా కి యూరియా సరఫరా పెంచాలి

## మార్క్ ఫెడ్ ద్వారా పెసలు కొనుగోలు చెయ్యాలి

## ఏడిఏ, ఏఓ, తహశీల్దార్ ఎదుట రైతులు నిరసన

వైరా, నేటి శుభోదయ ::: ఆగస్టు 13,14, 16 తేదీల్లో పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు జిరాక్స్ లు యూరియా కోసం సీరియల్ లో పెట్టి నెల రోజులు అవుతున్న యూరియా తమకు అందలేదని రైతులు ఆందోళన చేశారు, వైరా మండలం లో వైరా కేంద్రం తోపాటు మరో ఏడు కేంద్రాల్లో యూరియా సరఫరా



కేంద్రాలు ఏర్పాటు చేసిన సకాలంలో రైతులకు యూరియా అందడం లేదు, ముఖ్యం గా వైరా లో నెల రోజుల యూరియా కోసం ఎదురుచూస్తున్న రైతులు ఈ రోజు వైరా యూరియా పంపిణీ కేంద్రంలో పెద్ద సంఖ్యలో రైతులు తమకు యూరియా అందడం లేదని వరి తరుణం దాటి పోతుంది అని నిరసన తెలిపారు. ఇప్పటి



వరకు ఆగస్టు 14 తరువాత ఆగస్టు చివరి లో యూరియా సరఫరా చేసి తిరిగి సెప్టెంబర్ 12 ఇంత ఆలస్యంగా రైతులకు యూరియా సరఫరా చేయడం వల్ల రైతులు అసహనం వ్యక్తం చేశారు. అది కేవలం 445 యూరియా బస్తాలు పంపిణీ కి అందుబాటులో ఉండటం తో రైతులు ఒకసారి గా నెల రోజుల నుంచి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నాం నేటి కి సమస్య తీరడం లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి వినతి పత్రం అందజేశారు. డివిజన్ వ్యవసాయ అధికారి కరుణ మండల వ్యవసాయ అధికారి మాయన్ మంజఖాన్, వైరా పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ పి రామారావు, యూరియా పంపిణీ కేంద్రం వద్ద కు చెరుకుని ఇప్పటి వరకు సీరియల్ లో ఉన్న రైతులందరికీ రెండు రోజుల్లో యూరియా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో జిల్లాలో నే ఎక్కువగా వరి సాగు అవుతుంది అని యూరియా అవసర సమయం వచ్చింది అని పంట దిగుబడి తగ్గింది అనే భయం తో రైతులు యూరియా కోసం తాపత్రయం పడుతున్నారు అని అన్నారు. మరికొన్ని రోజులు గడిస్తే వరి పంట లో యూరియా వినియోగం చేసిన ఫలితం ఉండే అవకాశం లేదు అని వెంటనే యూరియా సరఫరా పెంచాలి అని డిమాండ్ చేశారు. రెండు రోజుల వ్యవధిలో వైరా మండల రైతాంగం కు సరిపోయే యూరియా అందించకపోతే పెద్ద ఎత్తున రైతులు పోరాటం చేస్తారని హెచ్చరించారు. ఖమ్మం జిల్లా లో పెండింగ్ లో ఉన్న 63 కోట్ల రూపాయల వరి సన్న ధాన్యం బోనస్ రైతుల బ్యాంకు ఖాతాలకు వెంటనే జమ చేయాలని కోరారు. ఇటవీల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలి అనిపెసలు కొనుగోలు కోసం మార్క్ ఫెడ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ మండల అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, మేడా శరబంధి, కొలు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు యనమద్ది రామకృష్ణ, పైడిపల్లి సాంబశివరావు, పారుపల్లి కృష్ణారావు, సంక్రాంతి నర్సయ్య, సంక్రాంతి పురుషోత్తం, వడ్లమూడి మధుతోట నాగేశ్వరరావు, పల్లె బోయిన కృష్ణ, కామినేని రవి, దురుశెట్టి కృష్ణ, మాడపాటి మల్లిఖార్జున్, బాబు, వెంపటి రాజా, పాసంగులపాటి చలపతిరావు, కొత్తా సీతారామయ్య, పారుపల్లి శ్రీనాథ్, సామినేని గోవిందరావు,కొంగర సుధాకర్,సోస్తటి డైరెక్టర్ శ్రీను సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ అడిషనల్ ఇన్స్పెక్టర్ గా అప్పలనాయుడు




ఖమ్మం, నేటి శుభోదయ ::: రిజర్వు ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ట్రాఫిక్ అదనపు ఇన్స్పెక్టర్ గా భాధ్యతలు స్వీకరించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు చెప్పటారు. అనంతరం అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్ ప్రసాద్ రావు ని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అజందజేశారు. ట్రాఫిక్ లో పనిచేసిన రిజర్వ్ ఇన్స్పెక్టర్ సాంబశివరావు ను పోలీస్ హెడ్ క్వాటర్స్ లో తిరిగి రిపోర్ట్ చేయవలసిందిగా ఆదేశించారు.

## నేడు జాతీయ లోక్ అదాలత్

ఖమ్మం లీగల్, నేటి శుభోదయ ::: రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ ఆదేశానుసారం శనివారం జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు కేసులు పరిష్కరించుకోవటానికి సహకరించాలని లోక్ అదాలతో కేసులు పరిష్కారమైతే ఇరుపక్షాల గెలుపుగా భావించవచ్చునని, వివిధ కోర్టులో వివిధ కేసులకు సంబంధించి బెంచులను నిర్వహిస్తున్నట్లుగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ జి రాజగోపాల్ తెలియజేశారు. మోటార్ వాహన, ప్రమాద బీమా కేసులతో పాటు సివిల్ వివాదాలు కేసులను మూడవ అదనపు జిల్లా ప్రధాన న్యాయ అధికారి దేవినేని రాంప్రసాదరావు, సివిల్, క్రిమినల్ కేసులకు రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ టి. మురళీమోహన్ ఫ్రీ లిటిగేషన్ కేసులకు న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె వి చంద్రశేఖర్ రావు. మిగిలిన కోర్టు లలో వారి వారి బెంచులను నిర్వహించనున్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ కి న్యాయాధికారి కాసరగడ్డ దీప, ఒకటవ అదనపు ప్రధమ శ్రేణి కోర్టుకి న్యాయాధికారి బి.రజని, రెండవ అదన ప్రధమ శ్రేణి కోర్టు నియాధికారి ఏపూరి బిందుప్రియ, మూడవ ఆదనపు ప్రథమ శ్రేణి కోర్టు న్యాయాధికారి వినుకొండ మాధవి, సంచార ప్రత్యేక న్యాయస్థాన న్యాయాధికారి బి . నాగలక్ష్మి లు లోక్ అదాలత్ బెంచులను నిర్వహించనున్నారు. నేడు జరగనున్న లోక్ అదాలత్ కు కక్షిదారుల సౌకర్యార్థం డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ అన్ని ఏర్పాట్లు చేశారు.

## స్టాటిస్టిక్స్ పై కెరీర్ గైడెన్స్




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక ఎస్.ఆర్. బి.జి. ఎన్ .ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్టాటిస్టిక్స్ - ఐక్యూఎసి విభాగాలు సంయుక్తంగా విద్యార్థిని విద్యార్థులకు స్టాటిస్టిక్స్ కెరీర్ గైడెన్స్ లో భాగంగా అప్ స్కిల్లింగ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని డాక్టర్ మొహమ్మద్ జాకీరుల్లా అధ్యక్షతన శుక్రవారం నాడు నిర్వహించారు. ప్రస్తుతం స్టాటిస్టిక్స్ చదువుకున్న విద్యార్థులకు ఉపాధి అవకాశాలు, వివిధ కార్పొరేట్ సాఫ్ట్వేర్ సంస్థలల్లో రిక్రూట్మెంట్ విధానాలపై హైదరాబాద్ కు చెందిన ఎక్స్ట్రా గ్రాడ్ సాఫ్ట్వేర్ ట్రైనింగ్ సంస్థ సీనియర్ మేనేజర్ కేదారి సాయితేజ రిసోర్స్ పర్సన్ గా పాల్గొని విద్యార్థులకు అవగాహన చైతన్యాన్ని కలిగించారు. విద్యార్థులకు మూడు విడతల్లో ట్రైనింగ్ తో పాటు మొదట మూడు నెలలు ఆన్లైన్లో సాఫ్ట్వేర్ ట్రైనింగ్ ఇచ్చి తర్వాత ఇంటర్న్ షిప్ విత్ స్టైఫండ్ రెండు నెలలపాటు తమ సంస్థ అందిస్తుందని తెలిపారు.తామే ప్రముఖ సంస్థల్లో ప్లేస్మెంట్ కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్స్ ఎ. ఎల్. ఎన్. శాస్త్రీ డాక్టర్ సి. హెచ్ . శ్రీనివాస్ , ఐ. క్యూ.ఎ.సి కో ఆర్డినేటర్ డాక్టర్ యం. సునంద స్టాటిస్టిక్స్- గణిత విభాగాధిపతి పి.శ్రీనివాస్ , అధ్యాపకులు పి. అనురాధ, కె.వి.ఆర్.కె . దుర్గ ,ఎస్. శ్రీజ , జి.లావణ్య , వివిధ విభాగ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శ నేత కామ్రేడ్ సీతారం ఏచూరి

### మడిపల్లి గోపాలరావు - సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి.




రాథోడ్, మధిర, నేటి శుభోదయ, సెప్టెంబర్ 12 :: స్థానిక బోడెపూడి భవన్ లో సిపిఎం పార్టీ మాజీ అఖిల భారత కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి సభ పట్టణ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ డివిజన్ కార్యదర్శి మదపల్లి గోపాలరావు కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ సీతారం ఏచూరి ఆదర్శవంతమైన కమ్యూనిస్టు అని ఆయన నిత్యం పేద ప్రజల కోసం




ఉద్యమాలు నిర్వహించి దోపిడీ వర్గాల నుండి కార్మికులను కార్మిక హక్కులను కాపాడడం కోసం పోరాడిన నాయకుడు అని అన్నారు. కామ్రేడ్ ఏచూరి జీవితం నేటి యువతకు ఆదర్శం అన్నారు నిరంతరం కమ్యూనిస్టు ఉద్యమస్ఫూర్తిని అందిస్తూ ప్రజా ఉద్యమాలను ముందుకు నడిపిన మేధావి అని అన్నారు. జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు పాపినేని రామ నర్సయ్య పార్టీ పట్టణ కార్యదర్శి పడకంటి మురళి తేలప్రోలు రాధాకృష్ణ ఓట్ల శంకర్రావు నాయుడు శ్రీరాములు పెంటి వెంకటరావు పుచ్చకాయల కిషోర్ షేక్ సుకూర్ షేక్ ఉద్దండు సాహెబ్ అంగడాల అమరయ్య మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద సర్వీస్ రోడ్డు కోసం ధర్నా చేస్తున్న రైతులు



నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి.సెప్టెంబర్.12.: పెనుబల్లి మండలం కొత్త కారాయి గూడెం. పాత కారయిగూడెం వద్ద గల గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద రైతు రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు అందించాలి అని గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద రైతులు ధర్నా. రైతులు తరపున మద్దతు తెలిపిన రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్. అంతేకాకుండా ఆయకట్ట రైతు దారులకు చిన్న బ్రిడ్జిలు కట్టడం



వలన వ్యవసాయ పనులకు ట్రాక్టర్లు వరి కోత సహాయం లో కోత మిషన్లు లు వెళ్ళటం లేదని వాళ్ళు ఇబ్బందులు లను రైతు సోదరులు తెలియజేశారు రైతు సోదరులు పలు సమస్యలు తెలుసుకున్న డాక్టర్ మట్ట దయానంద్ అందుబాటులో ఉన్న గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు అమరేందర్ టీఎస్ జెపి గురించి మాట్లాడటం జరిగింది రోడ్డుకు విరువైపుల సర్వీసు రోడ్డు కావాలి అని రైతులు తెలియజేయగా ఈ సమస్యను ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు పొంగినేటి శ్రీనివాస్ రెడ్డి తెలియజేసి రైతు సోదరులకు న్యాయం జరిగేలా కృషి చేస్తాము అని తెలియజేసిన డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్. పెనుబల్లి మండలం రైతు సోదరులు గ్రీన్ ఫీల్డ్ హైవే కు భూములు అందించిన రైతులు పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బీటెక్ ఫలితాలలో శ్రీ చైతన్య ప్రభంజనం



ఖమ్మం, నేటి శుభోదయ ::: జె న్ టి యూ హైదరాబాద్ వారు విడుదల చేసిన మొదటి సంవత్సర రెండవ సెమిస్టరు పరీక్ష ఫలితాలలో పొన్నెకల్లులోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థిని షేక్ హసీనా 9.5,పోకల రమాదేవి 9.3,ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విద్యార్థిని షేక్ సమీనా 9.3, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్ దారోజు విజయ దుర్గ 9.2 8.95, డేటా సైన్స్ విభాగంలో పసుపులేటి సంతోష్ 9.2 , ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విద్యార్థి నిమ్మల వికాస్ 9, సివిల్ విభాగ విద్యార్థి కన్నం పూజిత 8.6 , మెకానికల్ ఇంజనీరింగ్ సాయి గణేష్ 8.3 6 తో యూనివర్సిటీ స్థాయిలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించారని, 8.0 ఎస్ జిపిఏ కి పైన 138 మంది విద్యార్థులు ఫలితాలు సాధించారని చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ తెలిపారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ అధ్యాపకులచే తయారు చేయబడిన ప్రాక్టికల్ తో కూడిన మైక్రో షెడ్యూల్ తో పాటు ప్రతి సబ్జెక్టుకు తరగతి బోధనతో పాటు,ప్రాక్టికల్ కూడా నిర్వహించడం వలన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంలో దోహదపడిందని అన్నారు. ఈ ఫలితాలు యూనివర్సిటీ స్థాయిలోనే అత్యుత్తమ ఫలితాలని, ఈ ఫలితాలు సాధించడంలో కృషి చేసిన అధ్యాపకులను విద్యార్థులని అభినందనలు తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ శ్రీ విద్య మాట్లాడుతూ ప్రపంచ స్థాయి సాంకేతికతను అందిస్తూ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడమే మా లక్ష్యం. ఈ ఫలితాలు మా నాణ్యమైన బోధన మరియు ఫ్యాకల్టీ బృందం అందించిన నాణ్యమైన బోధన, విద్యార్థుల అంకితభావం ఈ ఫలితాల వెనుక ప్రధాన కారణం నిదర్శనం అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె లక్ష్మి నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు కృషి, పట్టుదల, సాధన ద్వారానే,సాధ్యమవుతుందని, అది మా విద్యార్థులకి కళాశాలలో జాయిన్ అయిన మొదటి రోజు నుంచే అవలంబించేలాగా ప్రణాళికలు సిద్ధం చేశామని,విద్యార్థులు నిరంతరం సృజనాత్మకంగా, క్రమశిక్షణతో పాఠాలు నేర్చుకోవడం వల్లే ఈ ప్రతిభ సాధ్యమైంది. భవిష్యత్తులో కూడా ఇలాగే మెరుగైన ఫలితాలు సాధించాలనే ఆకాంక్షిస్తున్నామ అని అన్నారు. కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ సుదర్శన మాట్లాడుతూ మెరుగైన ఫలితాలు సాధించడంలో విద్యార్థుల పాత్ర ఎంత కీలకమో అధ్యాపకుల పాత్ర కూడా అంతే ఉంటుందని, సిలబస్ లో వస్తున్న మార్పులకు అనుగుణంగా అధ్యాపకులను ఎప్పటికప్పుడు నిష్ణాతులైన నిపుణులతో శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి,డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి, డాక్టర్ ప్రణతి,శ్రీ కుమార్, పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియాను తక్షణమే అందించాలి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు

### తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ధర్నా




నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: రైతులకు అవసరమైన సరిపడా యూరియాను తక్షణమే అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. తొలుత సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనం నుండి ప్రదర్శనగా బయలుదేరి పొట్టి శ్రీరాములు సెంటర్ మీదుగా నినాదాలు చేసుకుంటూ తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు వరి సాగు చేసి రెండు నెలలు గడుస్తున్న నేటికీ సరిపడా యూరియాను అందించకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. మండల వ్యాప్తంగా సుమారు 30 వేల ఎకరాలలో రైతులు వరి సాగు చేస్తున్నారని, ఎకరానికి కనీసం రెండు నుండి మూడు కట్టల యూరియా అవసరం అవుతుండగా ప్రభుత్వం ఇస్తున్న ఒక కట్ట యూరియా ఏ మేరకు సరిపోతుందని ఆయన ప్రశ్నించారు. అది కూడా రైతులందరికీ అందలేదన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు రాని రైతులకు యూరియా ఇవ్వటం లేదని వారి పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. వ్యవసాయ అధికారులు మాత్రం ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు రెండు వేల మెట్రిక్ టన్నుల పైచిలుకు యూరియాను ఇప్పటికే పంపిణీ చేశామని మరో ఎనిమిది వందల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉందని చెబుతున్నారన్నారు. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు ప్రభుత్వ వైఫల్యం సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో విత్తనాలు, ఎరువులు సకాలంలో అందక దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయన్నారు. అరకొరగా పండిన పంట ఉత్పత్తులకు సైతం సరైన గిట్టుబాటు ధరలన్నా కల్పించడం లేదన్నారు. దీంతో పండిన పంట పెట్టుబడులకు సరిపోక ప్రతి ఏటా అన్నదాత అనివార్యంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు అవసరమైన యూరియాను సరిపడా అందించాలని, ప్రస్తుత వర్షాలకు దెబ్బతిన్న పత్తి, ఇతర పంటలకు తగిన నష్టపరిహారం అందించాలని, గత యాసంగి సీజన్లో రైతులకు ఇవ్వాల్సిన 500 రూపాయల బోనస్సు, రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న కాలంలో రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఇంటూరి అశోక్, రచ్చ నరసింహారావు, నాయకులు నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు కట్టెకోల వెంకటేశ్వర్లు, మారుతి కొండలరావు, మందడపు మురళీకృష్ణ, దేగల వెంకటేశ్వరరావు, దండా సూర్యనారాయణ, ఎరదేశి నరసింహారావు, గుగులోతు వీరు నాయక్, ఏలూరి రామారావు, యలమద్ది లెనిన్, వాసంశెట్టి నరసయ్య, నున్న మధుసూదన్ రావు, నెల్లూరి నాగేశ్వరరావు, మంకెనపల్లి నరసింహారావు, పచ్చిపాల వెంకటేశ్వర్లు, గడిపూడి వెంకటేశ్వర్లు, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## భారత విప్లవోద్యమ ధృవతార కామ్రేడ్ సీతారాం ఏచూరి

### సిపిఐ (యం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు




ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత విప్లవోద్యమ ధృవతార కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కొనియాడారు. స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్ అధ్యక్షతన జరిగిన సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్తమాన భారత రాజకీయాలను అత్యంత ప్రభావితం చేసిన అతికొద్దిమంది భారత రాజకీయ నాయకులలో సీతారాం ఏచూరి




ఒకరు అని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించడంలో, వాటికి పరిష్కార మార్గాలను సూచించడంలో ఏచూరీ తనదైన శైలిలో కృషి చేశారన్నారు. అత్యంత సాధారణ సమస్యల నుండి అత్యంత సంక్లిష్ట సమస్యల వరకు శాస్త్రీయ విశ్లేషణ చేయగల ప్రపంచ ప్రసిద్ధ మార్క్సిస్టు మేధావులలో ఏచూరీ ఒకరని ఆయన అన్నారు. ఏచూరి విద్యార్థి దశ నుంచే ఉద్యమాలకు నాయకత్వం వహించారని ఆయన గుర్తుచేశారు. ఢిల్లీ జేఎన్యూలో ఎమర్జెన్సీ కాలంలో ఇందిరాగాంధీ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులను సమీకరించి, నిరసనలు చేపట్టారని తెలిపారు. ఎమర్జెన్సీ కాలంలో యూనివర్సిటీలో జరిగిన దాడులపైన ఆనాటి యూనివర్సిటీ ఛాన్సలర్ అయిన ఇందిరాగాంధీ రాజీనామా కోరుతూ ఆందోళన చేసిన ధైర్యశీలి అని చెప్పారు. సోవియట్ యూనియన్ పతనం తర్వాత 1992లో పార్టీ మహాసభలో సోషలిజంపై సమగ్ర రిపోర్టు సమర్పించి, శాస్త్రీయ విశ్లేషణతో మార్గనిర్దేశం చేశారని అన్నారు. ప్రపంచంలో అనేక దేశాల్లో కమ్యూనిస్టు పార్టీల బలం తగ్గినా, భారతదేశంలో సీపీఐ(ఎం) ను బలంగా నిలబెట్టడంలో ఏచూరీ కృషి మరువలేనిదని తెలిపారు. ఈ నేపథ్యంలోనే రాజ్యాంగ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడానికి సీతారాం ఏచూరి జీవితాంతం కృషి చేశారన్నారు. సీతారాం ఏచూరి కృషి వల్ల దేశంలో 28 పార్టీలు ఒకే వేదికపైకి వచ్చాయని, దాని ఫలితంగానే గత ఎన్నికల్లో బీజేపీ తదితర మతోన్మాద శక్తుల బలం బాగా తగ్గిందన్నారని తెలిపారు. భారతదేశంలో మతకల్లోలాలు, తగాదాలు జరిగినప్పుడు మత సామరస్యం కోసం ఏచూరీ బలంగా నిలబడ్డారని తెలిపారు. బీజేపీ మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంగా మలచాలని ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఆ ప్రమాదాన్ని ఏచూరీ పసిగట్టారన్నారు. ఏచూరీకి నిజమైన నివాళి అర్పించడం అంటే రాజ్యాంగంలోని సోషలిజం, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడుకోవటమని, కార్పొరేట్ మతతత్వ రాజకీయాలను వ్యతిరేకించడమని, అందుకు అవసరమైన ప్రజా ఉద్యమాలను, పోరాటాలను నిర్వహించడమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, బండారు రమేష్, మెరుగు సత్యనారాయణ, దొంగల తిరుపతిరావు, పి.రమ్య, బషీర్ఉద్దీన్, మెరుగు రమణ, బివికె వై.శ్రీనివాసరావు, ఆర్.ప్రకాష్, పగడాల నాగేశ్వరరావు, సదానందం, నామా లక్ష్మీనారాయణ, వాసిరెడ్డి వీరభద్రం, బివికె నాగేశ్వరరావు తుడుం ప్రవీణ్, పి. సుధాకర్, ఉషోదయ లక్ష్మీనారాయణ, చింతల రమేష్, బొడ్డు మధు, జక్కంపూడి కృష్ణ, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మతోన్మాద విధానాలను తిప్పి కొట్టడమే ఏచూరికి ఇచ్చే ఘనమైన నివాళి

### సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు, జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను తిప్పి కొట్టడమే సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజీవి సీతారాం ఏచూరికి ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు, జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ గత గత పదేళ్ల కాలంలో కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు అడ్డుకట్ట వేయడంలో సీతారాం ఏచూరి విశేషమైన కృషి చేశారన్నారు. బిజెపి మతోన్మాదాన్ని ఎదుర్కోవడంతోపాటు భారత రాజ్యాంగాన్ని, లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడేందుకు లౌకిక పార్టీలను ప్రజలను ఐక్యం చేయడంలో ఏచూరి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. నేడు ఆయన లేకపోవడం పార్టీ అభివృద్ధికి, జాతీయ రాజకీయాలకు తీరని లోటన్నారు. సీతారాం ఏచూరి ఆశయ సాధనలో భాగంగా ప్రతి కార్యకర్త ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిత్యం అధ్యయనం చేయాలని, సైదాంతిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. సీతారాం ఏచూరి పోరాటస్ఫూర్తితో బిజెపి మతోన్మాదాన్ని ఎదుర్కొనేలా భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య వ్యవస్థలను పటిష్టం చేసేందుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, మారుతి కొండలరావు, మందడపు మురళీకృష్ణ, దండా సూర్యనారాయణ, దేగల వెంకటేశ్వరరావు, ఇంటూరి అశోక్, ఎరదేశి నరసింహారావు, గుగులోతు వీరు నాయక్, ఎలమద్ది లెనిన్, ఏలూరి రామారావు, నున్న మధుసూదన్ రావు, వాసంశెట్టి నరసయ్య, మంకెనపల్లి నరసింహారావు, గడిపూడి వెంకటేశ్వర్లు, పచ్చిపాల వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# అనాసాగరం గొర్రెల సంఘానికి జానయ్య చేసిన సేవలు మరువలేనివి

### నోముల జానయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన మల్లిబాబు యాదవ్



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం అనాసాగరం గ్రామానికి చెందిన మాజీ గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు నోముల జానయ్య అనారోగ్యం తో మరణించారు. జిల్లా గొర్రెల సంఘం అధ్యక్షులు, డీసీసీబీ డైరెక్టర్ మల్లి బాబుయాదవ్ జానయ్య భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, జానయ్య లేని లోటు తీర్చలేనిదని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఓదార్చి నేనున్నానంటూ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోముల జానయ్య చాలా సౌమ్యులని, అనాసాగరం గ్రామ గొర్రెల సంఘానికి దాదాపు 15 సంవత్సరాల పాటు చేసిన సేవలు మరువలేనివని,ఏదయినా సమస్య వస్తే జిల్లా సంఘానికి తెలియజేసి సమస్య ను పరిష్కారం చేసుకునేవారని, అలాంటి వ్యక్తి మన మధ్యలేక పోవడం చాలా బాధాకరమైన విషయమని విచారం వ్యక్తం చేశారు. వారి మరణంతో వారి కుటుంబంతో పాటు గ్రామమంతా కన్నీటి పర్యంతమైంది. యాదవులు భారీ ఎత్తున చేరుకొని అంత్యక్రియలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ గొర్రెల సంఘం అధ్యక్షులు యడ్ల తిరుపతయ్య, జిల్లా యూనియన్ మాజీ డైరెక్టర్ మల్లెబోయిన శ్రీనివాస్, గట్టు సింగారం గ్రామ గొర్రెల సంఘం అధ్యక్షులు భారీ మల్సూర్, యాదవులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు పిలుపు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ఈనెల 14 వ తేదీ ఆదివారమున నేలకొండపల్లి సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు (ఎన్.జి.ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో జరిగే 33వ నెల నెలా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్జీఆర్ ఫౌండేషన్ కన్వీనర్ ఏటుకూరి రామారావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ వైద్య శిబిరంలో బీపీ షుగర్ తో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరంలో డాక్టర్ మురకొండ వినోద్ బాబు ఎంబిబిఎస్, ఎండి, డిఎం నెఫ్రాలజీ (మూత్రపిండాల వ్యాధి నిపుణులు), డాక్టర్ ఎలమద్ది వినూష ఎంబిబిఎస్, ఎండి, డిఎం, న్యూరో ఫిజీషియన్, డాక్టర్ కొల్లి అనుదీప్ ఎంబిబిఎస్, ఎండి (జనరల్ మెడిసిన్), డాక్టర్ హస్నద్ బాబా ఎంబిబిఎస్, డాక్టర్ అడపా జయశ్రీ ఎంబిబిఎస్, ఎంఎస్, ఆప్తాలజీ (నేత్ర వైద్య నిపుణుల రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. షుగర్ పరీక్షలు ముందుగా చేయించుకుని రావాలన్నారు. బీపీ షుగర్ రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ జయశ్రీ కంటి హాస్పిటల్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు మాత్రమే వైద్య శిబిరం జరుగుతుందని ప్రజలు సకాలంలో హాజరై వైద్య సేవలు పొందాలని సూచించారు. పేదలకు వైద్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సేవా దృక్పథంతో నెలనెలా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరింత సమాచారం కొరకు 9490098225, 9030897480, 9949592544, 9110364581 లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎంజీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కెవి రామిరెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకన్న, బెల్లం లక్ష్మి, పగిడికత్తుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఆలయానికి కల్యాణ సింహాసనం వితరణ



ఏన్కూరు, నేటి శుభోదయం:: మండల పరిధిలోని గార్లడ్ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి శుక్రవారం కల్యాణ సింహాసనం వితరణగా అందజేశారు. తల్లాడ మండలానికి చెందిన విజయలక్ష్మి రైస్ ఇండస్ట్రీ బొజ్జ నరసింహారావు, నాగ లత దంపతులు 56వేల విలువ చేసే స్వామివారికి కళ్యాణం నిర్వహించేందుకు ఆలయానికి అందజేశారు. నరసింహారావు తన ఇద్దరు పిల్లలు చదువుల నిమిత్తం అమెరికా వెళ్లినందుకు స్వామివారికి ఈ సింహాసనం చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బిట్కూరి నాగరాజాచార్యులు, వేణుగోపాల ఆచార్యులు, కిరణ్ కుమార్ ఆచార్యులు సింహాసనం పై విగ్రహ మూర్తులను పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మంథని, సెప్టెంబర్-12, నేటిశుభోదయ: మంథని పట్టణంలోని ఎరూకల గూడెం లో కాల్వ బొంద్యాలు



దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి అదేవిదంగా బొలిశెట్టి సత్తయ్య ఇటివల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించారు. బజారీ బక్కయ్య మరణించగ వారి పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి, అనారోగ్యంతో బాధపడుతున్న గౌరీ బాపు ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. ఆయన వెంట కుమార్,శంకర్ లాల్ తదితరులు ఉన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి : యాగంటి...

మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబర్ 12 నేటి శుభోదయ: గత 70 సంవత్సరాలుగా పల్నాడు ప్రజలు మరి ముఖ్యంగా మాచర్ల,వినుకొండ నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్న వరకపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణ ఆవశ్యకతను నారా చంద్రబాబునాయుడు కి వివరించి ప్రాజెక్టు నిర్మించడానికి 1930 కోట్లు కేటాయించెల చేసిన ఘనత రైతు బాంధవుడు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కి దక్కిందని అని ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకున్న వ్యక్తి మా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డికే చెందింది అని యాగంటి వెల్లడించారు.. వరకపూడిశెల ప్రాజెక్టు నిర్మాణాన్ని ఇప్పటికే 350 కేటాయించడం జరిగిందని అది తొందరలో పనులు మొదలుపెట్టి దాదాపు 100000 ( లక్ష )ఎకరాలకి నీరు ప్రవహించేలా చేయడమే కాకుండా మన పల్నాడు ప్రాంత ప్రజలకు త్రాగునీరు,సాగునీరు సమృద్ధిగా అందించడమే మా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మరియు కూటమి ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.. గత 16 నెలలుగా మాచర్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని దానికి ముఖ్య కారకుడు మా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అని వెల్లడించారు. మాచర్ల నియోజకవర్గ చదువుకున్న నిరుద్యోగుల కోసం ఇప్పటికే 8 సార్లు జాబ్ మేళా నిర్వహించి దాదాపుగా 3000 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించిన దార్శినికుడు శ్రీ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అని వెల్లడించారు. మాచర్ల నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నారని మరియు రైతులు పొలాలకు వెళ్ళుటకు వారి సదుపాయం కొరకు లింకు రోడ్లను నిర్మించిన రైతు బాంధవుడు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ని మరొక్కసారి గుర్తు చేశారు....

### యువ నాయకులు నారా లోకేష్ బాబు



నేపాల్‌లో దేశంలో అనుకోని హింసాత్మకమైన పరిస్థితులు తయారైనప్పుడు అక్కడ చిక్కుకున్న మన తెలుగు ప్రజలను రక్షించడానికి ప్రత్యేక విమానాలు పెట్టి యుద్ధ ప్రాతిపధకంగా తెలుగు ప్రజలను స్వస్థలాలకు చేర్చి తెలుగు ప్రజలకి ఎక్కడ కష్టమొచ్చినా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది అని నారా లోకేష్ బాబు గారు అది రుజువు చేశారని యాగంటి వెల్లడించారు.... ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను నారా లోకేష్ బాబు మరోసారి చాటిచెప్పారు అని కంబోడియాలో మోసపూరిత ఉద్యోగాలతో చిక్కుకున్న యువకులను లోకేష్ కాపాడారు అని గతంలో తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న తెలుగువారి కోసం నారా చంద్రబాబు నాయుడు సొంత నిధులు కేటాయించి వారిని ప్రత్యేక విమానాలు పెట్టి తెలుగు ప్రజలను మన ఆంధ్ర రాష్ట్రాన్నికి తీసుకువచ్చారని అలాగే గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారిని స్వస్థలాలకు తరలింపులో నారా చంద్రబాబు నాయుడు గారిది కీలకపాత్ర అని యాగంటి వెల్లడించారు... కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా ఉండి వారి ఆస్తులకు, మానాలకు, ప్రాణాలను రక్షించిన వాడే నిజమైన పాలకుడు అని కూటమి ప్రభుత్వం అని మరి ముఖ్యంగా నారా చంద్రబాబు గారిని,పవన్ కళ్యాణ్ గారిని మరియు నారా లోకేష్ బాబు గారిని, చూసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారూ బుద్ధి తెచ్చుకొనివాలి..వైసీపీ నాయకులు అధికారం అంటే దోచుకోవాలి,దాచుకోవాలి జనాల్ని హింసించి వాళ్ళ ఆస్తుల్ని కొల్లగొట్టి, వాళ్లని హింసించాలనే భావన వదులుకోవాలని వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వారి నాయకులకు హితవు పలికారు.. గత వైసీపీ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లు అప్పు చేసింది అని కూటమి పార్టీల అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయిా అని యువత భవిష్యత్తును బంగారుమయంగా చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం అని ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వనిది అని నారా చంద్రబాబునాయుడు గారుది అని వెల్లడించారు...

### 'సూపర్ సిక్స్..సూపర్ హిట్'..

దసరా పండగ రోజున ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న 2 లక్షల 90 వేల మంది ఆటో డ్రైవర్లకు 15 వేల రూపాయలు చొప్పున 450 కోట్లు రూపాయలను వాహనమిత్ర కింద వారి అకౌంట్లో నగదు జమ చేయడం జరుగుతుందని అని ఇచ్చిన హామీలన్నీ కాకుండా కొత్త సంక్షేమాలు పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల అభ్యుదయానికి తోడ్పడుతుంది కూటమి ప్రభుత్వం అని మనసున్న ప్రభుత్వం అని యాగంటి మల్లికార్జునరావు గారు విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

# ఇంచార్జి మంత్రులు పర్యటనలు కాదు ఇందూరు అభివృద్ధి చేయండి

### బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 12 (నేటి శుభోదయ): శుక్రవారం ఇందూరు బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ,కామారెడ్డిలో బీసీ సభ పేరుతో మైనార్టీ సభ నిర్వహించడం దురదృష్టకరం.వరద బాధితుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపడం ప్రజల పట్ల మీకు ఉన్న శ్రద్ధ ఏంటో ప్రజలకు అర్థం అయింది వరద బాధితులకు కామారెడ్డిలో 11,500 రూపాయలు పంపిణీ చేశారు కానీ దాని కన్న ఎక్కువ నష్ట పోయిన సిరికొండ,దర్పల్లి,బీంగల్,వాడినడ్మి తండా,బీరప్ప తండా,కొండూరు, గడ్కోల్,ఒన్నాజిపేట,పెద్ద వల్గొట్,చిన్న వల్గొట్,సాలూర, నవీపేట్, రెంజల్ గ్రామాల్లో ప్రజలు అన్నీ కోల్పోయారు.అక్కడ ఎవరైనా బతికి ఉన్నారా లేదా అనే లెక్కలు కూడా ఏమైనా ఉన్నాయా లేదా ప్రజల బాధలు మీకు అక్కర లేదా మా రూరల్ ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం,మా ఎమ్మెల్యే మాత్రం ఫొటో షూట్లలో మునిగిపోయరు.అతను డాక్టర్ వృత్తి మర్చిపోయి షూట్ లకు టైం కేటాయించడం సిగ్గు చేటు ఇందూరు జిల్లాలో ఎంత నష్టం జరిగిందో ఇక్కడ పర్యటిస్తున్న మంత్రులకు అవగాహన ఉన్నదా? వరద బాధితులకు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని మేము కోరినా,జిల్లా యంత్రాంగం స్పందించలేదు.మా పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి,ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ,జిల్లా ఐ ఎం ఏ డాక్టర్ లతో నేను మాట్లాడి హెల్త్ క్యాంపులు నిర్వహించను కామారెడ్డిలో సభ కోసం మంత్రి సీతక్క కొన్ని రోజులుగా అక్కడే గడుపుతూ అన్ని ఏర్పాట్లు చేస్తుంది కానీ ప్రజల వద్దకు వెళ్లలేదు.బాధితులకు న్యాయం చేయలేదు ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి.బీసీల పేరుతో సభ పెట్టి మైనార్టీ ఓట్లు సాదించడమే వారి లక్ష్యం.జిల్లాలో 6 నియోజకవర్గాలకు మీ కాంగ్రెస్ పార్టీ నుంచి బీసీలు ఇంచార్జిగా లేరా? బీసీలను మోసం చేసే రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బహిర్గతం చేయాలి.ఇదే కాకుండా,ముదిరాజ్ బిడ్డ అయిన మంత్రి శ్రీధర్ రావు ఈ రోజు జిల్లా పర్యటనకు వస్తున్నారు.అభివృద్ధి కోసం కాదు ముఖ్యమంత్రి మెప్పు కోసం పర్యటన చేస్తున్నారు.అని మాకు స్పష్టంగా అర్థం అయింది మా డిమాండ్ స్పష్టంగా ఉంది మైనార్టీలను మినహాయించి బలహీన వర్గాలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలి.దీని కోసం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది.ఈ నెల 15న కామారెడ్డిలో జరుగుతున్న సభ బీసీలకు సంబంధం లేదు. అది పూర్తిగా మైనార్టీ సభ.అందువల్ల బలహీన వర్గాలు,బీసీ సంఘాలు ఆ సభకు దూరంగా ఉండాలి అ సభను బహిష్కరించాలని కోరుతున్నాం మహేష్ కుమార్ గౌడ్ ను సాకుగా చూపి బీసీలను నిండా ముంచుతున్నారు కాంగ్రెస్ బీసీ ల వ్యతిరేకి కాంగ్రెస్ నాయకులు బిజెపి మీద మాట్లాడం మానుకోవాలి లేకపోతే ప్రజలు తగిన బుద్ధి చెప్తారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ,న్యాలం రాజు,కార్పొరేటర్లు ప్రమోద్,మాస్టర్ శంకర్,మల్లేష్ గుప్తా,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఓం సింగ్,జిల్లా కార్యదర్శి దాంపల్లి జ్యోతి,జిల్లా మీడియా ఇంచార్జి పుట్ట వీరేందర్ జిల్ల కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి,అంబదాస్,నాగరాజ్,హరీష్ రెడ్డి,సందీప్,బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

### 85 కేజీల 540 గ్రాములు, సుమారు 42 లక్షల 77 వేల రూపాయలు విలువ నిందితుల్లో ఒకరు సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్(జి.డి)




దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ: భద్రాది కొత్తగూడెం జిల్లా, దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 8:30 గంటల సమయంలో దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గల పట్వారిగూడెం గ్రామ శివారు అశ్వరావుపేట సీఐ పింగిలి నాగరాజు సూచనల మేరకు దమ్మపేట సబ్ ఇన్స్పెక్టర్ సాయి కిషోర్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో వాహన తనిఖీ చేపట్టగా అనుమానస్పదంగా పాల్వంచ నుండి దమ్మపేట వైపు వస్తున్న టయోటా ఇన్నోవా టి.ఎస్ 11 ఇ.ఎ 1724 ఫిక్స్ చేసిన నెంబర్ ప్లేట్ అసలు నెంబర్ ప్లేట్ పి.బి 10, డి.యు 0831 కారుని కొద్ది దూరం



వెంబడించి తనిఖీ చేయగా నాలుగు బస్తాల్లో 40 గంజాయి ప్యాకెట్లు ఒక్కొక్కటి రెండు కిలోల బరువు, మొత్తం నికర బరువు 85 కేజీల 540 గ్రాములు, సుమారు 42 లక్షల 77 వేల రూపాయలు విలువ ఉంటుంది అని మార్కెట్లో ఒక కేజీ విలువ 50 వేల రూపాయలు ఉంటది అని, తరలిస్తున్న ఐదుగురుని అరెస్టు చేసి క్రైమ్ నెంబర్ 229/2025, సెక్షన్ 8(సి) ఆర్/డబ్ల్యూ 20(బి)(II)(సి), 27(ఎ)ఆఫ్ ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ క్రింద కేసు నమోదు చేశారు. ముగ్గురు పరారీ లో ఉన్నట్లు డిఎస్పి తెలియజేశారు. పట్టుబడిన నిందితుల ఐదుగురు 1.ట్రాన్స్పోర్టర్ - పసగుడు శివకృష్ణ, తండ్రి:వాసు, వయస్సు 38 సం.లు, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ (జి.డి), ఎన్.డి.ఆర్.ఎఫ్ లో డిప్యూటేషన్, మోతుగూడెం, కుటుంబ నివాసం తిరువనంతపురం, కేరళ, ప్రస్తుత చిరునామా 4వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ చెన్నై . 2. రిసీవర్ - జయరామన్ మహేష్ కుమార్, తండ్రి : జయరామన్, వయస్సు 24 సంవత్సరాలు, కేపి అండ్ ట్రాన్స్పోర్ట్ బిల్లింగ్ ఉద్యోగి, తమిళనాడు రాష్ట్రం, తంజావూర్ 3. రిసీవర్- కృష్ణమూర్తి మారియాప్పన్, తండ్రి మరియప్పన్ కరుపయ్య, వయస్సు 23 సం.లు, మదురై జిల్లా, తమిళనాడు 4. రిసీవర్- కందసామి రంజిత్, తండ్రి కందసామి అలగర్, వయసు 36 సంవత్సరాలు, జెసిబి ఆపరేటర్, తమిళనాడు రాష్ట్రం, తూతుకూడి జిల్లా 5. రిసీవర్ - రాము వసంత్, తండ్రి: రాము, వయసు 28 సం.లు, తమిళనాడు రాష్ట్రం, మదురై జిల్లా పరారీ లో ఉన్న నిందితుల ముగ్గురు 6. సప్లయర్ - సిబో, వయసు 45 సంవత్సరాలు, అగ్రికల్చర్ లేబర్, ఒడిశా రాష్ట్రం, కలిదిండి. 7. స్వాతి -రిసీవర్, నివాసం రాజమండ్రి 8. షణ్ముఖం - రిసీవర్, వయసు 20 సం.లు, నివాసం: తమిళనాడు రాష్ట్రం, తిరువూరు జిల్లా. సెల్ ఫోన్లు, ఒక ఐడి కార్డు స్వాధీన పర్చుకున్నారు ఆపరేషన్ లో పాల్గొన్నవారు సాయి కిషోర్ రెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దమ్మపేట, టాస్క్ఫోర్స్ ఆఫీసర్లు మరియు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ కే. వెంకటేశ్వర్లు, ఎస్పీ నెంబర్ 2590, బి. వీర కానిస్టేబుల్ పీసీ నెంబర్ 1436, ఎన్. లక్ష్మయ్య బీసీ నెంబర్ 1418, ఏ. రమేష్ పిసి 474, ఈ. రాజేష్ ఈసీ315 పాల్గొన్నారు

# హెలెన్ కెల్లర్ డిగ్రీ కాలేజీ ఫర్ ది డెఫ్ లో ఫ్రెషర్స్ డే వేడుకలు - ప్రముఖుల ఆశీర్వాదాలు విద్యార్థులకు ప్రేరణ





నేరెడ్ మెట్, సెప్టెంబర్ 12 :నేటి శుభోదయ: హెలెన్ కెల్లర్ డిగ్రీ కాలేజీ ఫర్ ది డెఫ్ ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు శుక్రవారం జి.కె. కటికనేని సరస్వతి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగాయి. విద్యార్థుల ప్రతిభ, ఉత్సాహం, సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రాంగణం కేరింతలతో మార్మోగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ రాజ్యసభ సభ్యుడు జనాబ్ సయ్యద్ అజీజ్ పాషా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రత్యేక అతిథిగా శ్రీ ప్రసన్న కాంత్ (హెడ్ ఫైనాన్స్-సిఎస్ఆర్, గ్లోబల్ డేటా రీసెర్చ్ సెంటర్) పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా శ్రీధర్ కులకర్ణి (డైరెక్టర్ ఆఫ్ కల్చరల్ అండ్ కమ్యూనిటీ అఫైర్స్, బిబిబి బిజినెస్ గ్రూప్), డా. మోతుకూరి రామచందర్ (స్టేట్ ప్రెసిడెంట్, తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్), లయన్ ప్రొఫెసర్ పఠాన్ ఉమ్మర్ ఖాన్ (ఫౌండర్ చైర్మన్, హెలెన్ కెల్లర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ - యూవార్డ్ చైర్మన్) పాల్గొని బధిర విద్యార్థుల కోసం సంస్థ చేపడుతున్న విద్యా సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ లయన్ జజుల అంజయ్య విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. బధిర విద్యార్థులకు ప్రీ స్కూల్ నుండి బి.కామ్ వరకు హయ్యర్ ఎడ్యుకేషన్ అందించే దిశగా సంస్థ చేస్తున్న కృషిని వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోగా, అతిథుల సందేశాలు విద్యార్థుల్లో నూతనోత్సాహం నింపాయి. ప్రముఖుల హాజరుతో, విద్యార్థుల ఉత్సాహంతో హెలెన్ కెల్లర్ ఫ్రెషర్స్ డే వేడుక మరింత ప్రత్యేకంగా నిలిచింది.





# త్వరలో వరికపూడిశెల ప్రారంభిస్తాం



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబర్ 12 నేటి శుభోదయ: మాచర్ల కెసిపి గెస్ట్ హౌస్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, వచ్చే అసెంబ్లీ సమావేశాల అనంతరం వరికపూడిశెల ప్రాజెక్టు పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందని తెలిపారు. వరికిపూడిశెల ప్రాజెక్టును పూర్తి చేయకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని గతంలో చెప్పిన మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, ఇప్పుడు నీచ రాజకీయాలు ఎలా చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.

### అక్రమ ఎరువుల వ్యాపారం చేసింది మీరు కాదా :జూలకంటి

వైసీపీ హయాంలో మీ తండ్రి మీ ఊరి వాళ్లను అడ్డం పెట్టుకుని అక్రమ ఎరువుల వ్యాపారం చేసింది మీరు కాదా అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం మాచర్లలోని కేసీపీ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. మార్కెట్ యార్డులలో పత్తి కొనుగోళ్ల వ్యవహారంలో లారీకి 50 వేల నుంచి లక్ష రూపాయల వరకు వసూలు చేసిన మీరు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

# టీడీపీ నాయకుడు రబ్బాని మృతి



మాచర్ల: మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబర్ 12 నేటి శుభోదయ : మాచర్ల 28వ వార్డు నాగిరెడ్డి బజారుకు చెందిన టీడీపీ నాయకుడు పూలకొట్టు షేక్ రబ్బాని శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మరణంపై ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

# బాలాజీ సింగ్ తండ్రి మృతికి నివాళులు



ఆమనగల్లు,సెప్టెంబర్ 12(నేటి శుభోదయ):నాగర్ కర్నూల్ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ తండ్రి మరణించడం జరిగింది.ఈ విషయాన్ని తెలుసుకుని కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం,ఆమనగల్లు మున్సిపాలిటి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర గిరిజన సంఘాల నాయకులు డా.పత్య నాయక్ బాలాజీ నివాసానికి వెళ్ళి మృతదేహానికి పూలమాలేసి నివాళులు అర్పించారు. అనంతరం పత్య నాయక్ బాలాజీ సింగ్ మరియు వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ధైర్యంగా ఉండాలని వారికి మనో ధైర్యాన్ని కల్పించారు. నివాళులు అర్పించిన వారిలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్,వరికుప్పల గణేష్ తదితరులు ఉన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో విశేష పూజలు



పులిచెర్ల, సెప్టెంబర్ 12,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు జరిపారు అనంతరం స్వామివారికి నైవేద్యం సమర్పించి మహా మంగళారతి గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమారాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# అంగనవాడి కేంద్రం అభివృద్ధికి అన్ని విధాలా సహకారం



పులిచెర్ల, సెప్టెంబర్ 1,(నేటి శుభోదయ) :అంగనవాడి కేంద్రం అభివృద్ధికి. అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని కల్లూరుకు చెందిన వ్యాపారవేత్త ఇమ్రాన్ అన్నారు.చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం ఊడగమాకులపల్లి అంగనవాడి కేంద్రంలోని చిన్నారులకు వ్యాపారవేత్త ఇమ్రాన్ బాక్సులు, పలకలు,మ్యాట్స్,(చాపలు) ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం యువరాణి. అంగనవాడి కార్యకర్త శారద పాల్గొన్నారు

# రొంపిచర్ల ఏఎంసి కమిటీ సభ్యురాలుగా విజయ



పులిచెర్ల, సెప్టెంబర్ 12,(నేటి శుభోదయ) : రొంపిచర్ల వ్యవసాయం మార్కెట్ సభ్యురాలిగా విజయను నియమిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. పులిచెర్ల మండలం వంకాయలపాటివారిపలికి చెందిన (వికేపల్లి) విజయ బిజెపి పార్టీలో చురుకుగా పాల్గొంటున్నారు. ఏఎంసి సభ్యురాలుగా విజయ నియమాకంపై బిజెపి జిల్లా కార్యదర్శి మాదాసు పార్థసారథి, మండల బిజెపి అధ్యక్షురాలు మొబిన,బిజెపి నాయకులు ఎర్రయ్య తదితరులు హర్షం తెలిపారు.

# సమాజాన్ని చైతన్య పరచడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

## డీసీసీబీ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి సెప్టెంబర్ 12: తుర్కయంజాల్ సమాజాన్ని చైతన్య పరచడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం అని తెలంగాణ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ వైస్ ఛైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. ఈ నెల 26వ తేదిన మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరులోని శుభం గార్డెన్స్లో నిర్వహించతలపెట్టిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభల పోస్టర్ను ఆయన శుక్రవారం తుర్కయంజాల్లో అవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు సిలివేరు యాదగిరి, కార్యదర్శి పల్లాటి జగన్, సీనియర్ జర్నలిస్టులు బోడ మణి కుమార్, వెంకటేష్, క్రాంతి, శ్రీను, వెంకటేష్ గౌడ్, కుమార్, లింగం, ఉపేందర్, కృష్ణ, మల్లేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాలను డిస్పోస్ చేయని ఆసుపత్రులపై చర్యలు

## అధికారులను ఆదేశించిన కలెక్టర్
## పడకల్ శివారులో మెడికల్ వేస్టేజీని నిర్వీర్యం చేసే ప్లాంట్ పరిశీలన
## సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ తనిఖీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 12(నేటి శుభోదయ): ఆసుపత్రుల వ్యర్థాలను నిబంధనలకు అనుగుణంగా సరైన విధానంలో డిస్పోస్ చేయని హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు.జక్రాన్ పల్లి మండలం పడకల్ గ్రామ శివారులో శ్రీ



మెడికేర్ సర్వీసెస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ వేస్టేజీని నిర్వీర్యం చేసే ప్లాంట్ ను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు.ప్రతి రోజు ఎన్ని ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రుల నుండి వ్యర్థాలను సేకరిస్తున్నారు,వాటిని ఎలా నిర్వీర్యం చేస్తున్నారు అని వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను తనిఖీ చేశారు.జిల్లాలో 900 వరకు ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రులు కొనసాగుతుండగా,సగానికి పైగా ఆసుపత్రుల నుండి వ్యర్థాలను సేకరించడం లేదని కలెక్టర్ ఆగ్రహం



వ్యక్తం చేశారు.ఆసుపత్రుల వ్యర్థాలను హాస్పిటల్స్ నుండి ఏజెన్సీ వారు ప్రతిరోజూ సేకరిస్తూ ఈ ప్లాంట్ లో నిర్వీర్యం చేయాల్సి ఉండగా,ఈ ప్రక్రియ పూర్తి స్థాయిలో ఎందుకు నిర్వహించడం లేదని నిలదీశారు.మెడికల్ వేస్టేజీని పక్కాగా సేకరించని కారణంగా ప్రైవేట్ ఆసుపత్రులకు చెందిన అనేక మంది వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పారవేస్తున్నారని,ఇది ప్రజల ఆరోగ్యాలకు ప్రమాదకరంగా పరిణమిస్తుందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు.కాంట్రాక్ట్ ఏజెన్సీకి వ్యర్థాలు అందించని ఆసుపత్రులకు నోటీసులు జారీ చేయాలని, అయినప్పటికీ మెడికల్ వేస్టేజీ విషయంలో నిబంధనలు అమలు చేయకపోతే అలాంటి ఆసుపత్రుల అనుమతులను రద్దు చేయాలని కలెక్టర్ డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీని ఆదేశించారు. అదేవిధంగా ఒప్పంద సేవలు కలిగి ఉన్న జిల్లాలోని అన్ని ఆసుపత్రుల నుండి వ్యర్థాలను కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతిరోజు సేకరించేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని,ఒకవేళ వ్యర్థాల సేకరణలో నిర్లక్ష్యంగా వ్యవరిస్తే ఏజెన్సీని రద్దు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.వ్యర్థాలను నిర్వీర్యం చేసే పనులలో పాల్గొంటున్న సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని,వారు అనారోగ్యాల బారిన పడకుండా తగిన టీకాలు ఇప్పించాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. ఏజెన్సీ పనితీరును క్రమం తప్పకుండా పర్యవేక్షణ జరపాలని కాలుష్య నియంత్రణ మండలి ఏ.ఈ మానసను ఆదేశించారు.

### సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ తనిఖీ చేసిన కలెక్టర్

కాగా,నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గంగాస్థాన్ ఫేజ్-1 లో గల సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ (సి.డీ.ఎస్)ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.సి.డీ.ఎస్ లో రికార్డులలో పొందుపరచిన దానికి అనుగుణంగానే ఔషధ నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు.ఔషధాలను ఎక్కడి నుండి సమకూరుస్తారు,సి.డీ.ఎస్ ద్వారా వివిధ పీ.హెచ్.సిలకు వాటిని ఎలా చేరవేస్తారు తదితర వివరాలను అడిగి



తెలుసుకున్నారు.ఇండెంట్ వచ్చిన వెంటనే తాత్సారం చేయకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఔషధాలు పంపించాలని,ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలె ప్రమాదం ఉన్నందున అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఫార్మసిస్ట్ గంగాధర్ ను ఆదేశించారు.

# సిపిఎం పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను సాధిస్తాం

## మాజీ ఏమ్మేల్సీ అలుగుపల్లి నర్సిరెడ్డి.

ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి సెప్టెంబర్ 12: ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలో సిపిఎం పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి నిర్వహించారు. ఇబ్రహీంపట్నం పాషా నరహరి స్మారక కేంద్రం లో వర్ధంతి సభలో పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం




ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్నికి మాజు ఏమ్మేల్సీ అలుగుపల్లి నర్సిరెడ్డి హజరై మాట్లాడుతూ సీతారాం ఏచూరి చిత్రపటానికి




పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి అట్టడుగు వర్గాల ప్రజల కోసం పనిచేసినటువంటి గొప్ప నాయకుడని అన్నారు. 1975లో ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు సీతారాం ఏచూరి ఢిల్లీ జవహర్లాల్ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు ఇందిరా గాంధీ జవహర్లాల్ యూనివర్సిటీ కి చైర్మన్గా ఉన్నది ఆమె పదవికి రాజీనామా చేయాలని 5000 మంది విద్యార్థులతో ఆమె ఇంటిని ముట్టడి చేసి ఆమె పదవికి రాజీనామా చేపిచ్చినటువంటి మహా నాయకుడు సీతారాం ఏచూరి అని కొనియాడారు ప్రస్తుతము దేశంలో జరుగుతున్నటువంటి పరిణామాలు బిజెపి ఆర్ఎస్ఎస్ హిందుత్వ ఎజెండాను ముందుకు తీసుకుపోవడానికి ఎంతకైనా తెగిస్తా ఉన్నారు ఈ దేశంలో ఉన్నటువంటి ముస్లింలు క్రిస్టియన్లు దళితులు వీళ్లను టార్గెట్గా పెట్టుకుని దేశంలో బీహర్ పైన విపరీతంగా దాడులు చేస్తా ఉన్నారు, వీటిని ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు జీఎస్టీ రేట్లు తగ్గించడం అంటే బీహార్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతా ఉన్నాయి కాబట్టి జీఎస్టీ రేట్లు తగ్గించినారు ఈ దేశ ప్రజల పైన ప్రేమ ఉండి కాదు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కేసి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని ఆర్ఎస్ఎస్ బిజెపి వాళ్లు గట్టి ప్రయత్నం చేస్తా ఉన్నారు, వీటికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు వీటిని అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్య దర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు బి సామేలు,ఈ నర్సింహా, జెగన్, జిల్లా కమిటీ సభ్యులు,శ్రీనివాస్ రెడ్డి, రావుల జంగయ్య,పి అంజయ్య, ఏ నర్సింహా, సిహెచ్ జంగయ్య, సిహెచ్ బుగ్గ రాములు, పి జెగన్, మున్సిపల్ కార్య దర్శి చింతపట్ల ఎల్లేశ, పార్టీ మండల నాయకులు పురుషోత్తం, వెంకటేష్, రాజు, విగ్నేష్, శారదా, అరుణ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు..

# 16న జిల్లా అభివృద్ధి సమన్వయ మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 12(నేటి శుభోదయ): సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 16న ఉదయం 10.30 గంటలకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ,మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం జరగనుందని డీఆర్డీఓ సాయాగౌడ్ తెలిపారు.కేంద్ర ప్రభుత్వ నిధులచే వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలపై దిశ సమావేశంలో చర్చించడం జరుగుతుందని అన్నారు.సంబంధిత శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# ఎం.ఎం.పీ.టీ.ఎఫ్ అమలుకు సహాయ సహకారాలు అందిస్తాం

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిది:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 12(నేటి శుభోదయ) : వలసదారులు,దుర్బల కుటుంబాల స్థితి స్థాపకతను మెరుగు పర్చాలనే లక్ష్యంతో యుఎన్ఓ ద్వారా ప్రయోగాత్మకంగా నిజామాబాద్ జిల్లాలో అమలు చేస్తున్న మైగ్రేషన్ మల్టీ పార్ట్ నర్ ఫండ్ (ఎం.ఎం.పీ.టీ.ఎఫ్) కార్యక్రమాన్ని పక్కాగా అమలు పరుస్తూ, నిర్దేశిత లక్ష్యాలు సిద్ధించేలా జిల్లా యంత్రాంగం తరపున పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమం అమలు విషయమై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో కలెక్టర్ శుక్రవారం సమీక్ష సమావేశం జరిపారు.ఈ కార్యక్రమం ఉద్దేశ్యం,పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలోనిసిరికొండ,ధర్పల్లి మండలాలను ఎంపిక చేయడానికి గల కారణాలు, ఎంఎంపీటీఎఫ్ ను అమలు చేస్తున్న విధానం,యూఎన్ఓ,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందించే తోడ్పాటు తదితర అంశాలపై చర్చించారు.జిల్లాలో వలసదారులు,దుర్బల కుటుంబాల స్థితిగతులలో మార్పును తేవాలనే సంకల్పంతో



చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలయ్యేలా జిల్లా యంత్రాంగం ద్వారా పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.పూర్తి పారదర్శకంగా ఈ ప్రాజెక్టు అమలయ్యేలా చూస్తామని అన్నారు.సమావేశంలో జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు,డీపీఆర్ఓ ఎన్.పద్మశ్రీ, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్,డీడబ్ల్యుఓ రసూల్ బీ,డీపీఓ శ్రీనివాస్,పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు రోహిత్ రెడ్డి,జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి మధు సూదన్,కార్మిక శాఖ అధికారి యాదయ్య,యూఎన్ఓ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వేదపండితులు, యజ్ఞ హెూమాలతో దిగ్విజయంగా కొనసాగుతున్న కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి పవిత్రోత్సవాలు

## శుక్రవారం ప్రత్యేక హెూమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పవిత్రోత్సవాలు వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం విజయవంతంగా కొనసాగాయి. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎస్విరంగరాజు బట్టర్, అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి, స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్ వీర్ల సుబ్బారావు ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. పండితులు చక్రవర్తుల సతీష్ కుమార్ ఆచార్యులు, వాకాని మణికంఠచార్యులు సారధ్యంలో లోక కళ్యాణార్థం ఈ ఉత్సవాలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలియజేశారు. వైఖానస ఆగమ పండితులు పాణింగపల్లి పవన్ కుమార్ ఆచార్యులు బ్రహ్మత్వంలో, చక్రవర్తుల సంతోష్ కుమార్ పర్యవేక్షణలో, వంశపారంపర్య అర్చక స్వాములు పెద్దింటి, పెద్దపాటి, పెరవలి స్వీయ పర్యవేక్షణలో, అత్యంత ఘనంగా హెూమాలు నిర్వహించారు. వివిధ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనము, అష్ఠ కలశస్నపన, అభిషేకము, పవిత్రారోపణము, శ్రీ లక్ష్మీనృసింహ సుదర్శన మహామన్త్రయజ్ఞము, తులసిదళములతో స్వామి వారికి సహస్రనామార్చన, విశేష నివేదన, నీరాజనమన్త్ర పుష్ప తీర్థప్రసాదగోష్ఠి, సాయంత్రం మహాశాంతి ప్రధానహెూమములు, నీరాజనమన్త్రపుష్ప తీర్థప్రసాదగోష్ఠి.. విశేషంగా జరిపారు. కార్యక్రమంలో నరసింహ స్వామి భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే శనివారం స్వామివారి పవిత్రోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు.









# డైలీ వేజ్ కార్మికులు సమ్మె




ఏన్కూర్, నేటి శుభోదయం:: తమ వేతనం లో రెండు వంతులకు పైగా కోతను విధిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి నిరసనగా వంట కార్మికులు శుక్రవారం నిరువధిక సమ్మెను చేపట్టారు. ఏన్కూరు మండల పరిధిలోని ఎర్రబోడు తండా , మూల పోచారం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ కార్మికులు విధులను బహిష్కరిస్తూ సమ్మెబాట పట్టారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ... తమ వేతనం పెంచాలని ,మావి చిన్నపాటి జీతాలు అని ప్రభుత్వం మా జీవితాలతో చెలగాటం ఆడుకోవద్దని కోరారు.గతంలో ఇచ్చిన వేతనాన్ని తిరిగి చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వంట కార్మికులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం - 13 - సెప్టెంబర్ - 2025

## మహిళల ఆరోగ్యం కోసమే స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 12 (నేటి శుభోదయ): మహిళల ఆరోగ్యం పెంపొందించుట కోసం భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వస్థనారి స్వశక్తి పరివార్ కార్యక్రమం ఈనెల 17వ తేదీ నుండి ప్రధాని నరేంద్ర మోడీ చేతులమీదుగా మధ్యప్రదేశ్లో ప్రారంభిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ తెలియజేశారు.స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ అనే నూతన కార్యక్రమం ఈనెల 17వ తేదీ నా ప్రారంభించబడి అక్టోబర్ రెండవ తేదీ వరకు కొనసాగుతుందని ఈ కార్యక్రమం పై రాష్ట్ర అధికారులతో జరిగిన జూమ్ సమావేశంలో డిఎంహెచ్వో,ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానంగా మహిళల ఆరోగ్యమే ప్రధాన ధ్యేయంగా జిల్లా వ్యాప్తంగా అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో సాధారణ ఆరోగ్య శిబిరాలను,ప్రత్యేక వైద్య నిపుణుల చేత వైద్య శిబిరాలను జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు 10 ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ ప్రత్యేక వైద్య శిబిరాల్లో మహిళల ఆరోగ్యం,గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక పరీక్షలు,ప్రమాదకర లక్షణాల గర్భిణీలను గుర్తింపు,జీవనశైలి వ్యాధుల్లో భాగంగా మహిళలకు ప్రత్యేక పరీక్షలు,గుండె సంబంధ వ్యాధులు,మధుమేహం నిర్ధారణ పరీక్షలు,క్యాన్సర్లో ప్రధానంగా నోటి క్యాన్సరు,బ్రెస్ట్ క్యాన్సర్,గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పై నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని,కంటి పరీక్షలు,దంత పరీక్షలు తోపాటు అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలను,క్షయ వ్యాధి,హెచ్ఐవి,ఎయిడ్స్ పై నిర్ధారణ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు.అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఐదు రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని రక్తదాతలకు రక్తదానం పై అవగాహన,అన్ని జాతి ఆరోగ్య కార్యక్రమాలపై ముఖ్యంగా మహిళ ఆరోగ్యంపై మహిళలకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ తుకారాం రాథోడ్,డాక్టర్ రాజు,డిపిఓ విశాల,డిడిఎం నారాయణ,డిహెచ్ఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నిర్దిష్ట గడువు లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి, సెప్టెంబర్-12 (నేటి శుభోదయ): రామగుండం లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనుల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... రామగుండంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావడం చాలా కీలకమని, పనులు ఆలస్యం కావడం వల్ల నిర్మాణ ఖర్చులు పెరిగి ప్రభుత్వంపై భారం పడుతుందని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి పనుల పై క్షేత్ర స్థాయిలో చిన్న చిన్న సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. రామగుండం నియోజకవర్గం పరిధిలో మంజూరు చేసిన జిపి బిల్డింగ్స్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మేర టాయిలెట్స్ నిర్మాణ పనులు ఉపాధి హామీ క్రింద ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రస్తుతం సొంత భవనాలలో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో త్రాగు నీటి సరఫరా, టాయిలెట్ బ్లాక్స్ మొదలగు మౌలిక వసతుల కల్పన పనులు ఈ.జి.ఎస్ ద్వారా సాచురేషన్ పద్ధతిలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.రామగుండం నగరం పరిధిలో ఆర్ అండ్ బీ రోడ్ల నిర్వహణ, మరమ్మత్తు పనులు కార్పోరేషన్ చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్, డిపిఓ వీర బుచ్చయ్య, ఈఈ పి ఆర్ గిరీష్ బాబు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఈ ఈ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ మున్సిపల్ ఫోరం ఏకగ్రీవ ఎన్నిక




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ నందు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ మున్సిపల్ ఫోరం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, మధిర, వైరా, కల్లూరు, ఏదులాపురం, ఖమ్మం నగర పాలక సంస్థ లలో వివిధ స్థానాలలో పనిచేస్తున్న సభ్యులు పాల్గొన్నారు. సింగిల్ సెట్ నామినేషన్ రావటంతో ఏకగ్రీవంగా మున్సిపల్ ఫోరం



ఎన్నికైనట్టు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన టీఎన్జీవోస్ జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్ ప్రకటించారు. ఎన్నిక అనంతరం జరిగిన కార్యక్రమానికి టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ ఫోరం ఎన్నికలు ఏకగ్రీవంగా జరగటం



సంతోషంగా ఉందని, అందరూ ఐక్యంగా ఉంటూ సభ్యుల సమస్యల పట్ల స్పందిస్తూ, వారికి చేదోడు వాదోడుగా ఉండాలని, ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటారని చెప్పారు. టీఎన్జీవోస్ కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగులకు అనేక రకాల ఒత్తిడిలు, సమస్యలు వస్తుంటాయని, ప్రజలకు మంచి సేవలు అందిస్తూ, మున్సిపల్ ఉద్యోగులకు కూడా నూతన ఫోరం అండగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అసోసియేటెడ్ ప్రెసిడెంట్ కొమరగిరి దుర్గాప్రసాద్, టీఎన్జీవోస్ సెంట్రల్ కార్యదర్శి జెడ్. ఎస్. జైపాల్, టిఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్లు యర్రా రమేష్, లలిత కుమారి, టిఎన్జీవోస్ నగర శాఖ అధ్యక్షులు ప్రభాకర చారి,రుక్మారావు, టీఎన్జీవోస్ నాయకులు దిలీప్ తదితరులు పాల్గొన్నారు. నూతన మునిసిపల్ ఫోరం బాధ్యులుగా ఈ క్రింది వారు ఏకగ్రీవంగా






ఎన్నికైనారు.అధ్యక్షులుగా ఏ.సుధాకర్, అసోసియేటెడ్ అధ్యక్షులుగా ఈ.ఉదయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్లు గా ఎం.శ్రీనివాస్, కె.లింగయ్య, జె. నాగరాజు, జె.సూచిత, సెక్రెటరీగా జి.శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీలుగా ఎం.సాంబయ్య, సిహెచ్. శ్రీనివాస్, జె.రాంబాయి, ఏ.ప్రేమ్ కుమార్ రెడ్డి, ట్రెజరర్ గా బి.నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా బి.సుధీర్, పబ్లిసిటీ సెక్రెటరీ గా కె.శ్రీకాంత్, స్పోర్ట్స్ సెక్రటరీ గా అవినాష్, ఆఫీస్ సెక్రటరీ గా కే.హేమనాథ్ సాయి, కార్యవర్గ సభ్యులుగా ఎం.ప్రవీణ్ కుమార్, పి.రజిని, కృష్ణకుమారి, కవిత, అనురాధ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం

### రాష్ట్ర మంత్రి వాకాటి శ్రీహరి
### ఈ నెల 15 న కామారెడ్డిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి
### భారీ ఎత్తున కార్యకర్తలు తరలి రావాలి
### మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రి వాకటి శ్రీహరి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ సెప్టెంబర్ 12(నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణమని తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ,క్రీడలు,యువజన సర్వీసెస్ శాఖ మంత్రి వాకటి శ్రీహరి అన్నారు.నగరంలోని బైపాస్ లో గల నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్రమంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడారు.రాష్ట్రానికి సరిపడంత యూరియా పంపకుండా కేంద్రం ద్రోహం చేస్తుందని,దీంతో తెలంగాణ రాష్ట్ర రైతులు అవస్థలు పడుతున్నారని,ఇప్పటివరకు రైతులకు యూరియా సరిపడినంత పంపిణీ చేశామని,ఈ వర్షాకాలంలో పంటలు ఎక్కువగా పండిస్తున్న తరుణంలో యూరియా ఎక్కువ అవసరం ఉన్నందున కొంత ఇబ్బంది కలిగినప్పటికీ,రైతులు కొంతమంది స్టాక్ ఉంచుకోవడంతో ఇతర రైతులకు దొరకడం లేదని అన్నారు.కేంద్ర ప్రభుత్వాన్ని సిఎం రేవంత్ రెడ్డి కలిసి ప్రతి సంక్షేమ పథకాలపై,నిధులపై,యూరియా సరఫరా పై మాట్లాడడం జరిగిందని అన్నారు.ఈనెల 15 న నిర్వహించబోయే బీసీ డిక్లరేషన్ బహిరంగ సభను విజయవంతం చేయాలని మంత్రి వాకటి శ్రీహరి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ కు కట్టుబడివుందని డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకటి శ్రీహరి అన్నారు.బీసీలు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యం ఇస్తుందని,మాట ఇస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.బిసి రిజర్వేషన్ బిల్లుకు ఇంకా గవర్నర్ ఆమోదం తెలుపలేదని,దీనిపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్నట్లు మంత్రి శ్రీహరి తెలిపారు.కామారెడ్డి లో నిర్వహించబోయే సభ ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలపై ప్రకటన చేస్తామని మంత్రి వాకాటి తెలిపారు. జనాభా ప్రతిపాదన ప్రకారం రిజర్వేషన్ ఉండాలనేది రాహుల్ గాంధీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.రిజర్వేషన్ సాధించిన తర్వాతే సంస్థాగత ఎన్నికలకు వెళ్తామని అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా చూస్తున్నారని,సీఎం రేవంత్ రెడ్డి సర్కారు దీనికి అనుకూలంగా పనిచేస్తుందని,రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ నిర్వహించేందుకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు.వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించి స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్లాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్ కు పంపించమని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి,బీసీలను రాజకీయంగా ఎదిగే విధంగా అవకాశాలు కల్పిస్తామన్నారు.ఈ మీడియా సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి,ఎమ్మెల్సీ వెంకట్,భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు,డైరీ ఫాం కార్పొరేషన్ చైర్మన్ అమిత్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్,రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్,ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి,పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్,అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్ దమ్మంటే రాజీనామా చేసి గెలవాలి..

### నీతిమాలిన రాజకీయాలకు తెరలేపిన ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్..
### ప్రజల కోసం కాదు,స్వార్థం కోసమే..
### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై నిప్పులు చెరిగిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి.





రాజేంద్రనగర్,సెప్టెంబర్12(నేటి శుభోదయ): పార్టీ ఫిరాయింపులకు పాల్పడి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ సిగ్గుమాలిన పని చేస్తున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు.చిల్లర రాజకీయాలకు ప్రకాష్ గౌడ్ పెట్టింది పేరు అని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేల ఫిరాయింపుల విషయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సిన తరుణంలో స్థానిక ఎమ్మెల్యే చిల్లర రాజకీయాలకు తెరలేపారన్నారు.స్పీకర్ ఎమ్మెల్యేకు నోటీసులు ఇవ్వడంతో ఎమ్మెల్యే సమాధానం విస్తుగొల్పేలా ఉందని అన్నారు.ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రజలు ఎమ్మెల్యేప్రకాష్గౌడ్ చేస్తున్నసిగ్గు మాలిన పనిని గమనిస్తున్నారని మండిపడ్డారు.ఇలాంటి పనికిమాలిన పనికి తెరలేపిన ఎమ్మెల్యేపై శాసనసభాపతి చర్యలు తీసుకోవాలన్నారు.స్పీకర్ కు ఇచ్చిన సమాధానంలో ఎమ్మెల్యే ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నట్లుగా చెప్పడంఏంటని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగానే ప్రజలకు మంచి చేసి ఉంటే,ఉప ఎన్నికల్లో పోటీ చేసి మళ్లీ గెలిచి చూపించాలని సవాల్ విసిరారు.పార్టీ మారిన ఎమ్మెల్యే తమ పదవికి రాజీనామా చేసి,దమ్ముంటే ఉప ఎన్నికల్లో పోటీ చేసి తిరిగి గెలవాలని తోకల శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు.ఎమ్మెల్యే ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటే కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో ఎందుకు పాల్గొంటున్నారో చెప్పాలన్నారు.తాను బీఆర్ఎస్ లో ఉన్నా కూడా ముఖ్యమంత్రిని వెళ్లి కలిసిన సమయంలో సీఎం పార్టీ ఖండువా కప్పలేదని,కేవలం జెండాను కప్పారని సిగ్గుమాలిన సమాధానం ఎలా చెబుతారని ప్రశ్నించారు.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే పుణ్యాన ప్రజలు తలెత్తుకోలేకపోతున్నారన్నారు.తాను అధికారంలో ఏ పార్టీ ఉంటే అదే పార్టీలోకి మారడం పరిపాటిగా మారిందన్నారు.గతంలో టీడీపీ నుంచి బీఆర్ఎస్ లోకి,బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారుతూ తన ఆస్తులను కాపాడుకునే ప్రయత్నంచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారం కోసమే పార్టీ మారుతున్నట్లు చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో రాసుకుపూసుకు తిరిగిన ఫోటోలు,వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయన్నారు.సీఎం రేవంత్ రెడ్డికి క్షీరాభిషేకాలు,ప్రశంసలు ఇలా అన్ని చేస్తున్నావని మండిపడ్డారు.పార్టీ ఖండువా కప్పుకోకపోతే తిరిగి పోటీ చేయి అని సవాల్ విసిరారు.లేదంటే పార్టీ మారినట్లు ఒప్పుకోవాలన్నారు.ఇప్పటికీ నాలుగు సార్లు గెలిచానని చెప్పుకుంటావు,కానీ ఎంఐఎం పుణ్యామా గెలుస్తున్నావని చురకలు అంటించారు.ప్రజలను మోసం చేస్తున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు.నీతి లేని రాజకీయాలకు పునాది వేస్తున్నావని,రాజకీయాల్లో కొనసాగాలనుకుంటే రాజీనామా చేసిన తర్వాత కాంగ్రెస్ పార్టీ బీఫామ్ తీసుకొని ఇప్పుడు గెలిచి చూపించాలని సవాల్ విసిరారు.సుప్రీంకోర్టు తాజా తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఓటమి భయం పట్టుకుందన్నారు.కాంగ్రెస్లో చేరినట్లు చెప్పుకోలేనిపరిస్థితిదాపరించిందన్నారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారని, మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు.

## వీధి వ్యాపారులకు అడ్డానా, హింసకాండకు అడ్డానా ?

### ఈ పరిధిలో 12 పైగా కేసులు నమోదు అయినా చర్యలు శూన్యం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల పాత బస్టాండ్ సమీపంలోని వీధి వ్యాపారుల ప్రాంగణంలో ఒకే కమ్యూనిటీకి చెందిన వారి వలనే గొడవలకు కారణం అవుతున్నారన్నది వాస్తవం అనేది నగ్నసత్యం. శుక్రవారం మధ్యాహ్నం




పూట పలువురు కూరగాయల కొనుగోలు కోసం వెళ్ళితే అక్కడి చిరు వ్యాపారులు చితక బాదిన సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటన చూసిన వారంతా ముక్కున వేలు వేసుకోవడం షరా మామూలే. ఇప్పటికే పలువురి పై అనేక మార్లు దాడులు చేసిన సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. సామాన్యులు, పోలీసులు, జర్నలిస్టులపై పలు మార్లు దాడులు చేయడంతో పాటు భౌతిక దాడులు చేశారు. ఇప్పటికే సుమారు 12 కేసులు నమోదు అయినట్లు




తెలుస్తోంది. కూరగాయలు కొనేటప్పుడు వాళ్ల భాషలో మాట్లాడితేనే, లేకుంటే కోసరితే నీ పని కతం. వెంటనే వారిపై దాడి చేసి భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది. కూరగాయలు కొనేటప్పుడు ఆడవాళ్లు కొసరటం అనేది సహజం, కానీ వాళ్ల దృష్టిలో అది మహా పాపంతో పాటు నేరం కూడా. కొసరటం లో వాళ్ల కమ్యూనిటీ వాళ్ళు అయితేనే లేకుంటే వాళ్ల తాట తీయాల్సిందే అనేది ఇక్కడ సిద్ధాంతం కొనసాగుతున్న అనిశ్చితి ఏర్పడింది. ఖమ్మం జిల్లా కేంద్రంగా, జిల్లా ప్రజల అమాయకత్వాన్ని ఆశ్రగా చూసుకొని, ఖమ్మం హెడ్ క్వార్టర్ లో పాత బస్టాండ్ ఎదురుగా గత కొన్ని సంవత్సరాలుగా వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడం. గత ప్రభుత్వంలో రైతు బజార్లు, వీధి వ్యాపారుల ప్రాంగణాలు ఏర్పాటు చేసి, కొన్ని వందల మందికి జీవన ఉపాధి కల్పించిన ప్రభుత్వం, బాగా రద్దీగా ఉండే పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణం ఒక కులస్తులకే ఆధీనంలో ఉండటం, గొడవలు జరిగిన, కొట్టుకున్న, తిట్టుకున్న ,హింసకాండ జరిగిన గత నాయకులు సహకరించడం, అదే అలుసుగా తీసుకున్న కొంతమంది హింస కాండకు తెర లేపుతున్నారు. శుక్రవారం మధ్యాహ్న సమయంలో పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణంలో కూరగాయలు కొనడానికి పోయిన ఒక మహిళపై, రేటు




దగ్గర, కోసరడంతో కూరగాయలు అమ్మే వ్యాపారి మైనార్టీ మహిళ కావడంతో, కొనేవాళ్లు మహిళ కావడంతో కాయలు కొసరి బేరం ఆడటం మహా పాపం గా భావించి సదరు మహిళపై విపరీతంగా, క్రూరంగా దాడి చేసి, కూరగాయలు కొనడానికి వచ్చిన కొందరు ఆపటానికి ప్రయత్నం చేసిన వారిని కూడా విచక్షణ లేకుండా తిట్టి, మీ పని మీరు చూసుకోండి, మీది మీరు కడుక్కోండి అని బూతులు తిట్టుకుంటూ కొడుతుంటే ఆపడానికి ప్రయత్నం చేసిన హిందూ మహిళలను అన్యాయంగా తిట్టి, ఇక్కడ మా పెత్తనం వాళ్ళదే పెత్తనం అన్నట్టుగా వ్యాపారం చేసుకునే వాళ్ళు, దాడి చేస్తున్న అమ్మాయిని ఆపడానికి ప్రయత్నం చేయలేదు. ఇక్కడ వ్యాపారం చేసే ఆ వర్గాల వారు, హిందూ మహిళపై దాడి చేసి చంపినా కూడా , చూస్తూ ఉంటారు తప్ప అక్కడ వారు ఎవరు గొడవను ఆపరు. ఇతర మతస్తులపై దాడి చేయటమే ధ్యేయంగా పెట్టుకొని వ్యాపారం చేస్తున్న వారిపై, ఇప్పటికైనా ప్రభుత్వం, నాయకులు స్పందించి, అక్కడ జరుగుతున్న అన్యాయాన్ని, హింసకు, గొడవలు జరగకుండా తగు జాగ్రత్తలుతీసుకుంటారని ఖమ్మం జిల్లా ప్రజానీకం కోరుకుంటున్నారు.

## ఉద్యోగుల శ్రేయస్సు కు తమవంతుగా కృషి : కలెక్టర్





ఖమ్మం, నేటి శుభోదయ ::: రాజీవ్ స్వగృహ కి సంబంధించి ఉద్యోగుల హౌస్ బిల్డింగ్ సొసైటీ బిడ్ లో గెలిచిన సందర్భంగా శుక్రవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ని ఉద్యోగ సంఘాల నాయకులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ దక్కించుకోవడానికి ఉద్యోగ సంఘాలు చేసిన ప్రయత్నాన్ని అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక ఒరవడి కలిగిన ఖమ్మం జిల్లా ఉద్యోగులు ఐక్యతతో ముందుకు సాగుతూ టెండర్ ను దక్కించుకొని విజయాన్ని అందుకున్న మీరు ఈ ప్రాజెక్టును విజయవంతం చేసి తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శవంతంగా నిలవాలని కోరారు. ఫ్లాట్స్ అందరూ వినియోగించే విధంగా వారికి దాని యొక్క ప్రాధాన్యతను వివరించినందుకు ముఖ్యంగా ఫ్లాట్స్ కి సంబంధించిన విధి విధానాలు తెలియ జేసినందుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా టిఎన్జీఓస్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు,కార్యదర్శి కొనిదెన శ్రీనివాసరావు, టిజీఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, విజయ్,రాంబాబు టిఎన్జీఓస్ రాష్ట్ర కార్యదర్శి జైపాల్ ,వెంకన్న,దుర్గా ప్రసాద్, హరికృష్ణ కోణార్, ప్రభాకరా చారి రుక్మారావు, రమేష్, దిలీప్,సాయి, అస్లామ్, శంకర్,మంగ పాల్గొన్నారు.







# అమెరికా బిడ్డల ఆదరణ మరువలేను : వద్దిరాజు

## మున్నూరు కాపుల ఘన సన్మానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల అమెరికా పర్యటన ముగించుకొని తొలిసారిగా ఖమ్మం విచ్చేసిన రాజ్యసభ ఎంపీ ముద్దిరాజు రవిచంద్రను ఖమ్మం నగర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించుకున్నారు. స్థానిక బుర్హాన్ పురంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆకుల గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మున్నూరు కాపు ప్రముఖులు కార్పొరేటర్లు, మాజీ



కార్పొరేటర్లు, పలు రాజకీయ పార్టీలకు చెందిన మున్నూరు కాపు ప్రముఖుల సమక్షంలో ఆయనను భారీ గజమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. ఇటీవల తన అమెరికా పర్యటనలో అక్కడి మున్నూరు కాపు బిడ్డలు చూపిన ఆదరణ, ఆప్యాయత ఎన్నటికీ మరువలేనని అన్నారు. కొద్ది రోజుల తన పర్యటనలో అందర్నీ కలవలేకపోయినందుకు బాధపడుతున్నానని అన్నారు. అమెరికాలో స్థిరపడ్డ మున్నూరు కాపులంతా అక్కడ కమ్యూనిటీ అవసరాల కోసం భవనాలు నిర్మించాలని తాను చేసిన సూచనకు గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ తోపాటు అక్కడి కుల బంధువులు అందరూ ఆమోదించారని గుర్తు చేశారు. బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా మున్నూరు కాపులంతా ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వ్యవసాయమే ప్రధాన జీవనాధారమైన మున్నూరు కాపులు ఇతరులను గౌరవించడంలో ఎప్పుడు ముందుంటారని అన్నారు. బీసీ కులాల్లోని ఇతర సామాజిక వర్గాలను కలుపుకొని పోతూ మున్నూరు కాపు కులాన్ని కూడా బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు ప్రముఖులు మేకల భిక్షమయ్య, పారా నాగేశ్వరరావు, జాబిశెట్టి శ్రీనివాసరావు, కనకం జనార్ధన్, కార్పొరేటర్లు తోట రామారావు, శీలంశెట్టి వీరభద్రం, తోట వీరభద్రం, మాటేటి రామారావు, కాంగ్రెస్ నాయకులు పసుపులేటి వెంకట్ ,సిపిఐ నాయకులు మేకల శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు మేకల నాగేందర్, బీఆర్ఎస్ నాయకులు పిన్ని కోటేశ్వరరావు, యాసా రామారావు, గుళ్లపల్లి శేషగిరిరావు, ఎర్రా అప్పారావు, యూత్ నాయకులు తోట రమేష్, వివిధ నియోజకవర్గాల బాధ్యులు, మాధురి మధు, మారిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్గా

# శ్రీమతి నాతి బుజ్జి నియామకం.!



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్గా శ్రీమతి నాతి బుజ్జి నియామకమయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు జారీచేశారు. జిల్లాలోని గోకవరం, గండేపల్లి మండల ఎంపీడీవోగా పనిచేసిన అనంతరం ఏలూరు జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డి.డబ్ల్యు.ఎం.ఏ) లో డిఎల్డిఓగా శ్రీమతి నాతి బుజ్జి పదోన్నతి పొందారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పనిచేసిన ఆమె గతంలో పలు ప్రభుత్వ అవార్డులు,రివార్డులు పొందారు. ప్రస్తుతం మళ్ళీ ఆమె తూర్పు గోదావరి జిల్లాలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శనివారం పదవిని స్వీకరించనున్నారు. ఈ నియామకం డిప్యూటేషన్ ఆధారంగా జరగగా, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్. శివ ప్రసాద్ ఆ మేరకు ఉత్తర్వులు జారీ చెయ్యడం జరిగింది.



# ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో వైద్య శిబిరం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 12 (నేటి శుభోదయ): తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ శాఖ డైరెక్టర్ డాక్టర్ పి.శ్రీకాంత్ బాబు,రాష్ట్ర ఆయుష్ గ్రామ్ నోడల్ అధికారి డాక్టర్ లింగరాజు,వరంగల్ ఆర్ డి డి డాక్టర్ ప్రమీల దేవి ఆదేశాలతో శుక్రవారం నందిపేట్ మండలం షాపూర్ గ్రామంలో ఆయుష్ గ్రామ్ ప్రోగ్రాంలో భాగముగా హైదరాబాద్ జె.ఎస్.పి.ఎస్. ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాల వైద్య బృందంచే ఉచిత హోమియో వైద్య శిబిరం,ఉచిత ఆరోగ్య యోగ శిబిరం,ఆరోగ్య అవగాహన కార్యక్రమం,గర్భిణీ స్త్రీలకు అవగాహన,అంగన్ వాడి కేంద్రంలో పిల్లలకు హెల్త్ స్క్రీనింగ్,స్కూల్ విద్యార్థి విద్యార్థులకు యోగ ఆసనాలు వేయించి యోగ వలన జరిగే లాభాలు,సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించినట్లు క్యాంపు ఇన్చార్జి డాక్టర్ ప్రవీణ తెలిపారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 219 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో క్యాంపు కో ఆర్డినేటర్ డాక్టర్ జార్జ్,వైద్యులు శ్రీకాంత్,అనిల్, ప్రితం సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీవాణి,డాక్టర్ నీలిమ, పీజీ,సీనియర్,జూనియర్ వైద్యులు, ఆయుష్ ఫార్మ సిస్ట్ లు ఉమా ప్రసాద్,వీంద్యారని పారా మెడికల్ సిబ్బంది పోశెట్టి,భిక్షపతి యోగ శిక్షకులు,పాల్గొన్నారు.ఈ వైద్య శిబిరాన్ని ఎంపీడీవో లు సందర్శించినారు.వి డి సి సభ్యులు లింబగౌడ్,అశోక్,మాజీ సర్పంచ్ మురళీ లు పాల్గొన్నారు.ఈ శిబిరాన్ని విజయవంతం చేసిన గ్రామ పెద్దలకు ఆయుష్ విభాగం తరపున ధన్యవాదాలు తెలిపారు.పలువురికి సన్మానం చేయడం జరిగింది



## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల

# వారోత్సవాలో ముఖ్య కార్యకర్తల సమావేశం

## రాజేంద్రనగర్ అధ్యక్షురాలు కె.మునీశ్వరి.



రాజేంద్రనగర్,సెప్టెంబర్ 12 (నేటి శుభోదయ): భారత జాతీయ మహిళా సమైక్య రాజేంద్రనగర్ మండలం సిపిఐ కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్ లో జరిగిన సమావేశం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాల సందర్భంగా ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాజేంద్రనగర్ అధ్యక్షురాలు కె.మునీశ్వరి అధ్యక్షతన జరిగిన సమావేశానికి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఫై మీద హాజరై మాట్లాడుతూ..తెలంగాణ సాయుధ పోరాటం సెప్టెంబర్ 11నుండి17 వరకు అన్ని మండలాలలో నిర్వహించి 19 47లో స్వాతంత్రం వచ్చిన తర్వాత 1948 లో హైదరాబాద్ కి నిజమైన స్వాతంత్రం వచ్చింది,10 లక్షల ఎకరాల భూమిని పంపిన ఘన చరిత్ర,3 వేల,గ్రామాలను విముక్తి చేసిన సాయుధ పోరాట అమరవీరుల త్యాగ ఫలితాలు 4500 మంది అమరులై తెలంగాణ పోరాట అమరుల రక్తంతో తడిసిన నేల అనేకమంది వీరవనితలు ఆరుట్ల కమలాదేవి లాంటివాళ్ళు ఎంతోమంది ఈ పోరాటంలో భాగస్వాములయ్యారు.వీరికి నిజమైన నివాళి వీళ్ళ త్యాగాలను స్మరించుకుంటూ సెప్టెంబర్ 17 వరకు వాడవాడలా దీని గురించి సాయుధ పోరాటం గురించి ప్రచారం చేసి మన సంఘాలను బలోపేతం చేసుకునే విధంగా భవిష్యత్తు పోరాటాలు ఉండాలని పిలుపునివ్వడం జరిగిందన్నారుఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కార్యదర్శి కన్యగారి లక్ష్మి మాట్లాడుతూ ప్రతి కార్యక్రమం లో మహిళలు ముందుంటున్నారు.మహిళా సంఘం బలోపేతమే మా కృషి రాజేంద్రనగర్ జిల్లాలోని బలమైన మహిళా సమైక్య గా పిలిచి విద్యార్థుల బాధ్యత మాపై ఉందన్నారు.దానికి కృషి చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని భారత జాతీయ మహిళా సమాఖ్య భవిష్యత్తులో మండలంలో మంచి కార్యక్రమాలను చేపడుతుందని చెప్పడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బండారి.శాంతమ్మ, కె.జ్యోతి, పి.బుజ్జి,ఆర్.వెంకటమ్మ, జి.విజయ తదితరులు పాల్గొన్నారు



# సీనియర్ రిపోర్టర్ నారాయణ కుటుంబానికి అండగా ఉంటాం

## నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 12 (నేటి శుభోదయ): డిచ్ పల్లి మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ నారాయణ గురువారం ఉదయం స్వగ్రామైన మిట్టపల్లి లో గుండెపోటుతో కన్నుమూశారు.శుక్రవారం అంతక్రియలు జరుగుతాయన్నా విషయం తెలుసుకున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి శుక్రవారం రోజు సీనియర్ రిపోర్టర్ నారాయణ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.సీనియర్ రిపోర్టర్ నారాయణ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వెంటా డిచ్ పల్లి మండల అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్,మాజీ ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ మునిపల్లి సాయ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తాళ్లూరి నవీన్ జన్మదిన వేడుకలు





ఏన్కూర్, నేటి శుభోదయం:: ఏన్కూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు తాళ్లూరి నవీన్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి నాయకులు ,యువకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లాడుతూ..... నవీన్ పార్టీలో గొప్ప నాయకుడుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్తి వెంకటేశ్వర్లు, శోభన్ నాయక్, భువనేశ్వర్ రాజు, , నల్లమల శివకుమార్, సామెల్, సురేష్ నాయక్, నన్నే ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

## - ఏ ఈ కోటేశ్వరరావు.



మాచర్ల ఆర్ సి ఇంచార్జి సెప్టెంబర్ 12:( నేటి శుభోదయ): మాచర్ల పట్టణంలో 13.09.2025, రెండవ శనివారం నాడు 33/11కేవీ సబ్ స్టేషన్లు మరియు 11కేవీ లైన్ల నిర్వహణ పనుల కారణంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. ఈ విషయాన్ని గమనించి, విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని అసిస్టెంట్ ఇంజనీర్ కోటేశ్వరరావు కోరారు.

## కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలో

# విద్యుతాఘాతంతో 5 గేదెలు మృతి

## హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే 'బత్తుల'

## రైతుకు నష్టపరిహారం అందజేయాలని అధికారులకు ఆదేశం



శ్రీనుకు చెందిన 5 గేదెలు విద్యుతాఘాతంతో శుక్రవారం





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామానికి చెందిన రైతు నక్కా శ్రీనుకు చెందిన 5 గేదెలు విద్యుతాఘాతంతో శుక్రవారం మృతి చెందాయి. రాజానగరం నియోజకవర్గ శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ ఈ విషయం తెలుసుకుని హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని రైతుని ఓదార్చారు. అలాగే ప్రభుత్వం తరపున అండగా ఉంటామని బలరామకృష్ణ ధైర్యం చెప్పారు. అనంతరం విద్యుత్ అధికారులతో మాట్లాడి రైతుకు జరిగిన నష్టాన్ని వివరించి, ఆ రైతుకు నష్టపరిహారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి..





సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి సెప్టెంబర్ 12, 2025.: ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతు ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గతనేలా 22నా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని శోభన కలని అమ్మవారి గుడివద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండగా గమనించినా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు 108 అంబులెన్స్ సహాయంతో మెరుగైన వైద్యం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కాగా అట్టి వ్యక్తి చికిత్స పొందుతూ ఈనేల 4వ తేదీన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చూరీకి తరలించారు. మృతుడి ఒంటి పై బూడిదె రంగు చొక్కా, నీలం రంగు జీన్స్ ధరించి ఉన్నాడు. మృతుడి వయసు సూమారు 65 సంవత్సరాలు ఉంటాయని వెల్లడించారు. బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# సేవ్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, క్రాష్ ఇన్వెస్టిగేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన పోలీస్ కమిషనర్

## రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తీసుకోవలసిన తక్షణ చర్యలు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 12 (నేటి శు భోదయ): ప్రజల రక్షణ,రోడ్డు ప్రమాదాలపై సమగ్ర విచారణ కోసం,నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో క్రాష్ ఇన్వెస్టిగేషన్ శిక్షణ కార్యక్రమంను నిర్వహించాగా ముఖ్య అతిధులుగా నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐపిఎస్., ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ: "రోడ్డు ప్రమాదాలపై సమగ్ర దర్యాప్తు చాలా కీలకం.ప్రతి ప్రమాదం వెనుక ఉన్న అసలైన కారణాలను వెలికితీసి,భవిష్యత్తులో అలాంటి ఘటనలు జరగకుండా చూసేందుకు ఇది ఎంతో సహాయపడుతుంది" అని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి పోలీస్ సిబ్బంది గౌరవంగా తీసుకొని,సమర్థంగా ఉపయోగించుకోవాలని కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా జిల్లా పోలీసులకు,సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణను అందించి,రోడ్డు ప్రమాదాల కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించే సామర్థ్యాన్ని పెంపొందించనున్నారు.ఈ శిక్షణతో రోడ్డు భద్రత మెరుగవడం,బాధితులకు న్యాయం కలగడం,భవిష్యత్తులో ప్రమాదాల నివారణకు ఉపయోగపడే సమాచారం సేకరణ సాధ్యమవుతుంది అని అన్నారు.కావున ఈ శిక్షణ సమయంలో నేర్చుకున్న ప్రతీ విషయాలను పోలీస్ స్టేషన్ లోని ప్రతీ సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు.ఈ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డీ.సీ.పీ (అడ్మిన్) బస్వరెడ్డి,ట్రాఫిక్ ఏ.సి.పి మస్తాన్ అలీ,ఈధర్ మేనేజర్ వర్షా నిహంత్,సేవ్ లైఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు సాహెల్ మోటో,నూర్ ఖాట్టర్ పాల్,చిరాగ్ కాటేగర్,సి.టి.సి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరాం,అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్ హెచ్ ఓ లు,ఐ.టి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 'త్రాగునీటి సమస్యలు లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలి'

### అధికారులకు ఎమ్మెల్యే 'గోరంట్ల' ఆదేశాలు..



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె): త్రాగునీటి సమస్యలు లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని, త్రాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రూరల్ శాసనసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ఈరోజు రూరల్ మండలం ధవలేశ్వరం నందు గ్రామంలో ఉన్న సమస్యలపై పంచాయతీ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో రక్షిత నీటి పథకాలకు నిధులు కేటాయించకపోవడం, వలన ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని, గ్రామంలోని ఆర్.ఎస్.ఎఫ్ ఫిల్టర్ బెడ్లు పాడవడంతో నీటిని శుద్ధి చేయలేకపోవడం, ట్యాంకులో నీరు రంగు మారడం, ఇలాంటి సమస్యలు వస్తున్నాయని తెలిపారు. తక్షణమే ఆర్.ఎస్.ఎఫ్ ఫిల్టర్ పనులు పూర్తి చేసేందుకు అధికారులకు అంచనాలు సిద్ధం చేయాలని తెలుపగా, 40 లక్షల రూపాయలతో అంచనాలు సిద్ధం చేశారు. ఏపీపీ పేపర్ మిల్ వారి సహకారంతో త్వరలోనే త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గోరంట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్, గ్రామ పార్టీ అధ్యక్షులు పందూరి అప్పారావు, ఎం.పీ.డీ.వో సునీల్ ఆర్మ స్ట్రాంగ్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, పి.ఆర్ ఏ.ఈ సంపత్, పంచాయతీ కార్యదర్శి వెంకట్రావు, పుక్కళ్ళ రాజు, ఆళ్ల ఆనందరావు, వర్రే రాజేష్, అంబటి శ్రీను, బత్తిని ఏడుకొండలు, నీలి కోటేశ్వరరావు, పల్ల రామస్వామి, దొడ్డి బాబ్జి, ఆళ్ల విటల్, నక్క రమేష్, అడప శ్రీను, కరణం రామారావు, ఇళ్ళ రాంబాబు, ఎల్లాపు పాండురంగారావు, గుబ్బల దశరథ్, దాసరి చిన్న రమణ, కామేశ్వరరావు, కింతాడ శివ తదితరులు పాల్గొన్నారు.



# సుల్తాన్ పల్లి గ్రామంలో లో వోల్టేజ్ విద్యుత్ సమస్యను పరిష్కరించాలి

## సుల్తాన్పల్లి మాజీ గ్రామ సర్పంచ్ దండు ఇస్తారి.




రాజేంద్రనగర్,సెప్టెంబర్ 12(నేటిశుభోదయ): సుల్తాన్ పల్లి గ్రామంలో లో వోల్టేజ్ ఉన్న విద్యుత్ సమస్యను పరిష్కరించి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు తెలపడం జరిగిందని సుల్తాన్పల్లి మాజీ గ్రామ సర్పంచ్ దండు ఇస్తారి తెలిపారు.శంషాబాద్ లో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో సుల్తాన్ పల్లి గ్రామంలో లో వోల్టేజ్ సమస్య,30 విద్యుత్ స్తంభాలకు నూతన వైర్లు,గ్రామంలో నూతన 10 విద్యుత్ స్థంబాలు,సుల్తాన్ పల్లి కాచారం లింక్ రోడ్ లో రైతుల కోసం నూతన ట్రాన్సఫ్మేర్,కేబి దొడ్డి గ్రామంలో ఈసీ వాగు సమీపంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ ను అంబెడ్కర్ విగ్రహం దెగ్గరికి చేంజ్ చేయాలనీ కోరడం జరిగిందన్నారు.సెర్వే.6లో సుమారు 40 మంది రైతులు వెళ్లే దారి మధ్యలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ మేకల నర్సింహా పొలం సమీపంలో పెట్టాలని కోరడం జరిగిందన్నారు.ఈ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారి చైర్ పర్సన్, మెంబర్ ఆర్ టెక్నికల్ కు వినతి పత్రం అందచేసిన గ్రామా మాజీ సర్పంచ్ దండు ఇస్తారి.

## కంబాల ఆధ్వర్యంలో నిరుపేదలకు

# ఉచితంగా బియ్యం పంపిణీ...



గోకవరం నేటి శుభోదయ: విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి. గోకవరంతో పాటు చుట్టు పక్కల గ్రామాలలోని, వేలాది మందికి విద్య, వైద్య, ఆర్థిక పరంగా తన సేవలను అందిస్తున్నారు. ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, తన వద్దకు సహాయం కోసం వచ్చే వారికి నిత్యం అయన చేసే దాన ధర్మాలు అనేకం. అయన చేసే సేవా కార్యక్రమంలో బియ్యం పంపిణీ కార్యక్రమం ఒకటి. ఆకలి బాధతో పేదవారు ఎవరు కూడా బాధపడకూడదనే సంకల్పంతో ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కంబాల శ్రీనివాసరావు చేపట్టారు. రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం మూడు నియోజకవర్గాలలోని నిరుపేదలు, వికలాంగులు, వృద్ధులు, భర్తను కోల్పోయి ఏ ఆధారం లేని మహిళ కుటుంబాలకు ప్రతి నెల వారి కుటుంబ సంఖ్యను బట్టి 10, 15, 20, 25 కేజీల చొప్పున బియ్యం బస్తాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. గత ఏడాదిగా ప్రతి నెల బియ్యం పంపిణీ చేస్తున్నారు. సెప్టెంబర్ నెలకు సంబంధించి 40 గ్రామాలలోని 200 మంది పేదలకు కంబాల శ్రీనివాసరావు సిబ్బంది, వెంకన్న, ప్రకాష్, బాబీ, వీరబాబు, తదితరులు బియ్యం బస్తాలను పంపిణీ చేసారు.

## గత రెండు రోజుల క్రితం పోరెడ్డి రవీందర్ రెడ్డి అకాల మృతితో డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డిని ఓదార్చిన కార్తీక్ రెడ్డి

రాజేంద్రనగర్,సెప్టెంబర్ 12(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి అన్నయ్య పోరెడ్డి రవీందర్ రెడ్డి గత రెండు రోజుల క్రితం అకాల మృతి చెందడం జరిగిందన్నారు.కావున పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి విచ్చేసి ధర్మారెడ్డిని,అన్న కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగిందన్నారు.

## మానవత్వం చాటుకున్న తండ్రి ఆశయం కోసం డాక్టర్లు బాకారం జాగీర్ ప్రాథమిక పాఠశాల స్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ అందజేత...

### అభినందించిన ప్రజాప్రతినిధులు గ్రామస్తులు



చేవెళ్ల నేటి శుభోదయ ప్రతినిధి సెప్టెంబర్ 12: విశాలమైన మానవత్వ దృక్పథంతో తండ్రి ఆశయం కోసం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కుసుమ సముద్రం గ్రామానికి చెందిన కి.శే.వి గోపాల్ నాయక్ జ్ఞాపకార్థం శుక్రవారం నాడు మొయినాబాద్ మండల పరిధిలో గల బాకారం జాగీర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థి,విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లు సోదరులు,కుమారులు భగీరథ,ప్రకాష్ ఉపాధ్యాయులు గార్ల చేతులతో డొనేషన్ చేయడం జరిగింది.ముఖ్య అతిథులుగా మొయినాబాద్ మండల ఎంఈఓ మల్లయ్య పాల్గొన్నారు. మాట్లాడుతూ సామాజిక దృక్పథంతో తండ్రి ఆశయం కోసం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతి కోసం వారు బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని సంకల్పంతో విద్యార్థులకు వారికి తోసిన సహాయం చేయడం అభినందనీయమని ఇలాంటి వారు రావడం వల్ల విద్యార్థులు వారికి కావలసిన సదుపాయాలు ఉన్నప్పుడే వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉంటారని ఇలాంటి దాతలు ముందుకు రావడం అభినందనీయం వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బద్దుల సుధాకర్ ,జిల్లా ఫిషరీస్ చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్,మాజీ ఉప సర్పంచ్ అలిగేపల్లి శ్రీనివాస్ యాదవ్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్,వైస్ చైర్మన్ కొండకల్ల ప్రేమలత,మాల శ్రీనివాస్,బండి అనిల్ ముదిరాజ్ సి ఆర్ పి అన్నపూర్ణ ప్రధానోపాధ్యాయులు బాస్కర్ రెడ్డి,వెంకటేశ్వర్లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజిత, ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి,భగీరథ, శివయ్య,ప్రకాష్, అనూష మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఓటు చోరీ' గురించి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలకంటే, 'ఎమ్మెల్యేల చోరీ' కూడా చిన్న నేరం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,సెప్టెంబర్12(నేటి శుభోదయ): రాహుల్ గాంధీకి సిగ్గు లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు.పార్టీ మారిన ఎమ్మెల్యేల ఫొటోలు పెట్టి మరీ..కేటీఆర్ ఇవాళ సోషల్ మీడియా ఫ్లాట్ ఫాం ఎక్స్ లో హాట్ కామెంట్స్ చేశారు.తమ బీఆర్ఎస్ పార్టీలో గెలిచి..పార్టీ మార్చిన ప్రతి ఎమ్మెల్యే రాహుల్ గాంధీతో సహా అనేక మంది కాంగ్రెస్ నేతలు స్వయంగా కలిశారని కేటీఆర్ ఫొటోలతో సహా పోస్ట్ చేశారు. వారితో తీసుకున్న ఫోటోలను సోషల్ మీడియాలో చూపించి 'ఇవ్వాళ వీళ్లను మీరు గుర్తుపట్టగలరా?' అని కేటీఆర్ సెటైర్లు వేశారు. బీఆర్ఎస్ టికెట్ మీద గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎమ్మెల్యేలు,ఇప్పుడు మేము కాంగ్రెస్‌లో చేరలేదంటున్నారు.అది కాంగ్రెస్ కండువా కాదు అని అంటున్నారు,మీరు దీన్ని ఒప్పుకుంటారా'అని కేటీఆర్ ప్రశ్నించారు.'ఇది ఎమ్మెల్యేల చోరీ కాకపోతే ఇంకేమిటి?' అని ప్రశ్నించిన కేటీఆర్..దీనికి రాహుల్ గాంధీనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఓటు చోరీ గురించి రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలకంటే,'ఎమ్మెల్యేల చోరీ' కూడా చిన్న నేరం కాదని కేటీఆర్ చెప్పారు.ఈ ద్వంద ప్రమాణాలపై రాహుల్ గాంధీకి సిగ్గు లేదని కేటీఆర్ ధ్వజమెత్తారు.

## చేబ్రోలు గ్రామ టిడిపి ప్రెసిడెంట్ గా నేమాల బాబి





కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు/ గొల్లప్రోలు, (నేటి శుభోదయ): పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామం టిడిపి ప్రెసిడెంట్ గా నేమాల బాబి నియమితులయ్యారు . ఈ సందర్భంగా బాబి మాట్లాడుతూ గ్రామంలో అందర్నీ కలుపుకొని టిడిపి పార్టీ బలోపేతానికి మా వంతు కృషి చేస్తానని తెలియజేశారు. అలాగే టిడిపి అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు ,రాష్ట్ర మంత్రి నారా లోకేష్ , పిఠాపురం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్, రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ వర్మ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. చేబ్రోలు గ్రామం టిడిపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు యువతకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాబీ కు గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు సాలువాలు పూలదండలతో అభినందనలు తెలియజేశారు

## మల్బరీ సాగు రైతులకు, బూజు, ఆకు మచ్చలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయ): మల్బరీ సాగులో బూజు తెగులు,ఆకు మచ్చ తెగులు వంటి వ్యాధులను నివారించడానికి,తెగులు సోకిన ఆకులను తొలగించడం, సల్ఫర్ ఆధారిత ఉత్పత్తులు లేదా వేప నూనె వంటివి వాడటం, అలాగే బూజు తెగులు నివారణకు శిలీంద్ర సంహారిణుల వాడకం వంటి పద్ధతులను అనుసరింద్వారా ఆశించిన లాభాలు పొందవచ్చని సిఎస్ బి సైంటిస్ట్ ఈ భువనేశ్వరి చెప్పారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించుచున్న మేరా రేషం మేరా అభిమానం అనే కార్యక్రమం సి ఎస్ బి సైంటిస్ట్ ఈ భువనేశ్వరి ఆధ్వర్యంలో స్తానిక రైతు బొల్లు వెంకటరాజు షెడ్ నందు మల్బరీ రైతులకు మల్బరీ సాగు,వ్యాధులు నివారణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈ భువనేశ్వరి మాట్లాడుతూ పట్టు పండించుటలో మల్బరీ ఆకులను పట్టు పురుగులకు ఆహారం గా అందించాలన్నారు మల్బరీ ఆకు ఎంత పోషక విలువలు కలిగి ఉంటే అంత ఎక్కువ నాణ్యత కలిగిన పట్టు గూళ్లు సాధించవచ్చని తెలిపారు. మల్బరీ తోటలకు సహజంగా బ్యాక్టీరియా వైరస్ శిలీంద్రము మరియు నిమటోడ్ల వల్ల ఆకు ముడత ,బూడిద తెగులు ఆకు మచ్చ, వేరు కుళ్ళు , వేరుకంతి, తుక్రా, వంటి అనేక వ్యాధులు కలుగుతాయన్నారు. వీటి నివారణ కు 0.2%కార్బన్డిజియమ్ ను పిచికారీ చేయాలని చెప్పారు. వేరు కుళ్ళు వచ్చిన వ్యాధి సోకిన భాగాలను మొక్క నుండి వేరుచేసి కాల్చి వేయాలని దీనిని ట్రోకోడెర్మా విరిడి సమవర్ధవంతంగా పనిచేస్తుంది అలాగే ఆకు ముడత తెగులు నివారణ కోసం ట్రికోకార్డ్ ను వాడాలన్నారు. అలాగే పట్టుపురుగుల పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి కూడా రైతులకు సూచించారు. ఈ అవగాహనలో పాల్గొన్న 35 రైతులు మల్బరీ సాగు, వ్యాధుల నివారణ సంతృప్తికరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు టీఎస్సీ అసిస్టెంట్ సెరికల్చర్ అధికారి కె సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్లు డి వి రమణ, ముసలయ్య,రాజ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియా తప్పుడు వార్తలు నమ్మకండి

### అసత్య కథనాలు రాసిన వారిపై చట్టపరమైన చర్యలు విలేకరుల సమావేశంలో సాయిరాం హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ జంగాల సునీల్ కుమార్



ఖమ్మం, నేటి శుభోదయ ::: "ఠాగూర్ సీన్ రిపీట్ - మృతదేహానికి చికిత్స" అంటూ సోషల్ మీడియాలో వచ్చిన తప్పుడు వార్తలను నమ్మవద్దని, అటువంటి తప్పుడు వార్తలు రాసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్టు ఖమ్మంలోని సాయిరాం ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ జంగాల సునీల్ కుమార్ అన్నారు. ఐఎంఏ నాయకులతో కలిసి ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ జంగాల సునీల్ కుమార్ మాట్లాడుతూ సాయిరాం హాస్పిటల్ పై కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను ప్రచురించి ప్రజల్లో అభద్రతాభావాన్ని కలిగించే విధంగా చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. 13 సంవత్సరాల బాలుడు కామెర్లు, తీవ్రమైన లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ నాటు వైద్యం తీసుకుంటూనే హైదరాబాద్ స్థాయిలో అనేక ఆసుపత్రులు చుట్టూ తిప్పారని, కొన్ని రోజులపాటు ఓ దేవాలయంలో ఉంచారని పేషంట్ కండిషన్ తీవ్రతరం కావడంతో తమ ఆసుపత్రికి తీసుకొచ్చారని తెలిపారు. ఆ సమయంలో ఐసీయూలో ఉన్న పేషెంట్ బ్రతికే ఉండి కాళ్లు చేతులు ఆడించటం పేషంటు బంధువులు చూశారని తెలిపారు. దానికి సంబంధించిన వీడియోలు కూడా బంధువులకు చూపించామని రోగి తీవ్రవిషమ పరిస్థితిలో ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వేరే ఆసుపత్రికి తీసుకు వెళ్ళమని రిఫర్ చేశామని తెలిపారు. పేషెంట్ ను తీసుకు వెళుతున్న క్రమంలో మార్గమధ్యమంలో చనిపోయాడని తెలిపారు. తమ ఆసుపత్రి పై తప్పుడు ప్రచారం చేసేందుకు "ఠాగూర్ సినిమా రిపీట్ - మృతదేహానికి చికిత్స" అంటూ సోషల్ మీడియా గా అసత్య ప్రచారం చేశారని, తప్పుడు వార్తలు రాశారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు వార్తలు రాసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఐఎంఏ నాయకులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ లు మాట్లాడుతూ

డాక్టర్లు తమ వృత్తి ధర్మంలో భాగంగా పేషంటును బతికించడానికి ప్రయత్నం చేస్తారే తప్ప ప్రాణాలు తీయడానికి కాదని అన్నారు. పేషంటు పరిస్థితి ఆందోళనకరంగా ఉందని బాధితులకు ముందే చెప్పడం జరిగిందని, జరిగిన పరిణామంపై డాక్టర్లను దోషులుగా చిత్రీకరించాలనుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా, వివరణ తీసుకోకుండా ఆసుపత్రులు, డాక్టర్లపై తప్పుడు వార్తలు రాసి బదనాం చేయాలనుకోవడం అవివేకం అని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, డాక్టర్ జంగాల స్వాతి, డాక్టర్ విజస్ వర్మ, డాక్టర్ సుజేంద్ర రెడ్డి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రవికుమార్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## హత్యాచారానికి గురైన మైనర్ బాలిక కుటుంబానికి అండగా వైసిపి...

### మాజీమంత్రి, జగ్గంపేట వైకాపా ఇన్చార్జి తోట నరసింహం...



గోకవరం నేటి శుభోదయ.: మండల కేంద్రమైన గోకవరం గ్రామంలో ఇటీవల హత్యాచారనికి గురైన మైనర్ బాలిక కుటుంబానికి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ మంత్రి,జగ్గంపేట వైకాపా ఇంచార్జి తోట నరసింహం అన్నారు. శుక్రవారం మైనర్ బాలిక కుటుంబాన్ని ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మైనర్ బాలికను మైనర్ బాలికను అతిఘోరంగా హింసించి,గాయపరిచి,హత్యాచారం చేయడం దారుణమని, ఆబాలిక ప్రతిఘటించినప్పటికి ఆ క్రూర మృగాళ్లు వదలలేదని, అటువంటి వారిపై ఫోక్సో చట్టంకింద అమలుపరిచి, కఠినంగా శిక్షించాలని కోరారు. బాధిత కుటుంబానికి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ దుర్ఘటన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా తోట నరసింహం కోరుకొండ సిఐ తో ఫోన్లో మాట్లాడి, హత్యాచారం కేసుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. హత్యాచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారిని వెంటనే శిక్షించాలని సిఐ ని కోరారు. అనంతరం బాధిత కుటుంబానికి బియ్యం ప్యాకెట్,కొంత నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, రాష్ట్ర వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి గుల్లా ఏడుకొండలు, కాకినాడ జిల్లా మహిళా అధ్యక్షురాలు వర్ధినిడు సుజాత, రాష్ట్ర వైస్సార్ సీపీ ఎస్సి సెల్ కార్యదర్శి తోలేటి రాంప్రసాద్, కాకినాడ జిల్లా వైస్సార్ సీపీ కార్యదర్శి మడికి మైనరబాబు,కాకినాడ జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెక్రటరీ అంబటి అబ్రహం, జగ్గంపేట నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షుడు బూలా అబ్బులు, సమ్మెట మోహన్,బత్తుల శ్రీనివాస్, నరాలశెట్టి నరసయ్య,కర్రీ సూరరెడ్డి, రౌతు.జోగేశ్వరావు,గోకవరం మండల వైస్సార్ సీపీ ఎస్సి సెల్ అధ్యక్షుడు బిజ్జి రాజు,గోకవరం మండల వైస్సార్ సీపీ ఉపాధ్యక్షురాలు కురాకుల సుమంగళి, గోకవరం టౌన్ అధ్యక్షుడు బడితబోయిన చిన్న,నందూరి బుజ్జి, బొర్రా శేఖర్,అరుణ్,దివానం,జగ్గంపేట వైస్సార్ సీపీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా, జాన్ వెస్లీ,వర ప్రసాద్,పీ.ఎ రాజా,కొల్లం సంపత్, నున్నం రాంబాబు,తదితరులు పాల్గొన్నారు...

# గులాబీ పార్టీని వదలని వరుస కష్టాలు

### బీఆర్ఎస్ పెద్దల్లో మళ్లీ కలవరం, కారణం అదేనా?

హైదరాబాద్, నేటి శుభోదయ ::: అధికారం కోల్పోయి 20 నెలలు. అప్పటి నుంచి అన్నీ సమస్యలే. మొదట గులాబీ బాస్ కాలి తుంటికి గాయం. ఆ తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ. నెక్స్ట్ 10 మంది ఎమ్మెల్యేల జంపింగ్. లోక్‌సభ ఎన్నికల్లో జీరో సీట్లు. కేటీఆర్‌పై ఈ కారు రేస్ కేసు. తర్వాత కవిత ఎపిసోడ్. ఇప్పుడు మళ్లీ ఎమ్మెల్యేల జంపింగ్ గుబులు కారును ట్రుబల్స్ నెడుతోందట.

### కారు దిగనున్న మరికొందరు?

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ పెద్దలు సంప్రదింపులు జరుపుతున్నారన్న టాక్‌తో బీఆర్ఎస్ పెద్దల్లో మళ్లీ ఆందోళన మొదలైందట. ఇప్పటికే పది మంది ఎమ్మెల్యేలు జంప్ అయ్యారు. వాళ్ల మీద అనర్హత కోసం ఏడాది నుంచి పోరాడుతున్నారు. పైగా సికింద్రాబాద్ కంటోన్‌మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో వచ్చిన బైపోల్‌లో బీఆర్ఎస్ ఓడిపోయింది. ఇప్పుడు జూబ్లీహిల్స్ బైపోల్ కారు పార్టీకి అతిపెద్ద సవాల్‌గా మారింది. ఇలాంటి సిచ్యువేషన్‌లో మరికొందరు ఎమ్మెల్యేలు కారు దిగేందుకు రెడీ అవుతున్నారన్న టాక్ గులాబీ దళంలో కలవరం సృష్టిస్తోందట. కవిత ఇష్యూ అలా సద్దుమణిగినట్లే అనుకునేలోపే ఈ కారు రేస్‌పై ప్రభుత్వానికి ఏసీబీ రిపోర్ట్ ఇచ్చింది. ప్రాసిక్యూట్ చేసేందుకు సర్కార్ గవర్నర్ అనుమతి కూడా కోరింది. ఇక కాళేశ్వరంపై సీబీఐ విచారణ అటు కేసీఆర్, ఇటు హరీశ్‌కు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. అయినా ఎక్కడా తగ్గకుండా అధికార కాంగ్రెస్‌తో ఢీ అంటే ఢీ అంటోంది గులాబీ పార్టీ. అటు కేటీఆర్, ఇటు హరీశ్‌రావు నిత్యం ప్రజల్లో ఉంటూ కాంగ్రెస్ సర్కార్ విధానాలపై ప్రశ్నిస్తూ ఎప్పటికప్పుడు ప్రెస్‌మీట్లు పెడుతూ సర్కార్‌ను ఇరకాటంలో పెట్టే ప్లాన్ చేస్తున్నారు. త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు వచ్చే అవకాశం ఉంది. పైగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలకు టైమ్ దగ్గర పడుతోంది. ఈ ఎన్నికలను ఎలా ఫేస్ చేయాలని బీఆర్ఎస్ కసరత్తు చేస్తుంటే మరికొంత మంది ఎమ్మెల్యేలు జంపయ్యే అవకాశం ఉందన్న సమాచారం గులాబీ లీడర్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోందట.




### బీఆర్ఎస్ఎల్పీ విలీనం దిశగా కాంగ్రెస్ అడుగులు?

ఇప్పటికే 10 మంది గులాబీ పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకున్న కాంగ్రెస్ ఇప్పుడు మరికొంత మందితో సంప్రదింపులు జరుపుతోందట. అందులోనూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కొందరు ఎమ్మెల్యేలతో ఇప్పటికే చర్చలు జరిగాయని బీఆర్ఎస్ఎల్పీ విలీనం దిశగా కాంగ్రెస్ పెద్దలు అడుగులు వేస్తున్నారని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆందోళన చెందుతున్నారని తెలుస్తోంది. పార్టీ ఎమ్మెల్యేలు చేజారిపోకుండా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులు ఎప్పటికప్పుడు ఎమ్మెల్యేలతో టచ్‌లో ఉంటున్నారట. అయినప్పటికీ ఎప్పుడు ఏ ఎమ్మెల్యే కారు దిగుతారోనన్న కంగారు కారు పార్టీలో కనిపిస్తోంది. ఇలా వరుస కేసులు, విచారణలు, పార్టీలో ఇంటర్నల్ ఇష్యూస్ ఇబ్బంది పెడుతున్న టైమ్‌లో, ఎమ్మెల్యేల వలసల ఎపిసోడ్ బీఆర్ఎస్‌లో ఆందోళనకు దారి తీస్తోందట. కారు పార్టీ పెద్దలు వలసలకు బ్రేకులు వేస్తారా? ఈ కష్టకాలంలో మరికొంత మంది ఎమ్మెల్యేలు జంప్ అయితే బీఆర్ఎస్ ఫ్యూచర్ ఏంటనేది చూడాలి.

## 'పుణ్యక్షేత్రం గ్రామంలో 4 కోట్ల రూపాయలతో విదేశీ పక్షుల ప్రత్యేక సంరక్షణ కేంద్రం ఏర్పాటుచేస్తాం..'

### గత 125 సంవత్సరాల నుంచి ఈ విదేశీ పక్షులు పుణ్యక్షేత్రానికి వస్తున్నాయని తెలుస్తోంది.. ఈ ప్రాంతం సందర్శకుల కోసం అభివృద్ధి చేస్తాం - ఎమ్మెల్యే 'బత్తుల' వలస పక్షుల సంరక్షణ కేంద్రం కేవలం టూరిస్ట్ లకు మాత్రమే గాకుండా, విద్యార్థులు, పరిశోధకులు, పక్షి ప్రేమికులకు ఉపయుక్తంగా తీర్చి దిద్దుతాం.. - ఎమ్మెల్యే 'బత్తుల'













కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం రాజనగరం మండలం పుణ్యక్షేత్రం గ్రామంలో సందడి చేసే విదేశీ పక్షులను సంరక్షణకు, వీటిని చూడ్డానికి వచ్చే సందర్శకులకు మెరుగైన అన్ని సదుపాయాలతో పర్యాటక ఆకర్షణ కేంద్రం గా అభివృద్ధి చేస్తామని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెల్లడించారు. శుక్రవారం పుణ్యక్షేత్రం గ్రామంలో అటవీశాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో పుణ్యక్షేత్రం పక్షుల సంరక్షణ కేంద్రం ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ నాలుగు కోట్ల రూపాయలతో పుణ్యక్షేత్రం పక్షుల సంరక్షణ కేంద్రంగా తయారు చేస్తామని అన్నారు. విదేశాల నుంచి వలస వచ్చి సందడి చేసే పక్షులను స్థానికులు వీటిని తమ ఇంటి ఆడపడుచులుగా భావించి ప్రేమగా చూసుకుంటారన్నారు. ఇక్కడి పక్షులు దేశాల సరిహద్దులను దాటి వేల మైళ్లు ప్రయాణించి, సుమారు ఆరు నెలల పాటు (శీతాకాలం) ఈ గ్రామాన్ని తమ విడిదిగా చేసుకుంటాయి. గ్రామంలోని పెద్ద పెద్ద చెట్లపై, పక్షుల గూళ్ళలో నివసిస్తూ, స్థానిక ప్రజలకు ఆహ్లాదాన్ని ఆనందాన్ని అందిస్తాయన్నారు. ఈ పక్షుల రాకతో గ్రామస్తులు ఎంతో సంతోషపడతారు, స్థానికంగా ఈ పక్షులను స్వాగతిస్తారన్నారు. దాదాపు 125 సంవత్సరాల నుంచి ఈ విదేశీ పక్షులు పుణ్యక్షేత్రం గ్రామానికి వస్తున్నాయని తెలుస్తోందని, ఈ ప్రాంతం సందర్శకులకు కోసం అభివృద్ధి చేస్తామని అన్నారు. పుణ్యక్షేత్రం ఊర చెరువును అభివృద్ధి చేసి సందర్శకులకు అనుకూలంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. పక్షులకు ఆవాసానికి వీలుగా నిర్మాణాలు చేపడతామని , పక్షులను తిలకించడానికి ప్రత్యేకించి వాచ్ టవర్లు ఏర్పాటు చేస్తామని, చిల్డ్రన్ ప్లే జోన్లు తదితర సదుపాయాలు ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని ఒక ఎకో టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేస్తానని ఆయన వివరించారు. ఈ పక్షుల సంరక్షణ కేంద్రం కేవలం టూరిస్ట్ లకు మాత్రమే గాకుండా, విద్యార్థులు, పరిశోధకులు, పక్షి ప్రేమికులకు ఉపయుక్తం గా తీర్చి దిద్దుతామని ఎమ్మెల్యే బలరామకృష్ణ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో రాజమండ్రి డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ వి. ప్రభాకర్రావు, రాజమండ్రి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ డేవిడ్ రాజు, డిప్యూటీ రేంజర్ పద్మావతి దేవి, ఎమ్మార్వో జి.ఏ.ఎల్.ఎస్. దేవి, ఎంపిడివో ఝాన్సీ, ఈవోపిఆర్డీ, విద్యుత్ శాఖ అధికారులు, వెటర్నరీ డాక్టర్లు, ఆర్డబ్ల్యుఎస్ అధికారులు, ఫిషరీస్ శాఖ అధికారులు, ఆరోగ్య శాఖ అధికారులు , జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భారత ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం



న్యూఢిల్లీ: భారత దేశపు 15వ ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం చేశారు. శుక్రవారం ఉదయం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు, కేంద్ర మంత్రులు పలువురు ఎన్డీయే కూటమి సీఎంలు, మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధానులు, జగ్దీప్ ధన్‌ఖడ్ సహా మాజీ ఉపరాష్ట్రపతులూ పాల్గొన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఈ నెల 9న జరిగిన పోలింగ్‌లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ తన సమీప ప్రత్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. ఓటమి తర్వాత జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రాధాకృష్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సీపీ రాధాకృష్ణన్ పూర్తి పేరు చంద్రపురం పొన్ను స్వామి రాధాకృష్ణన్. 1957 అక్టోబరు 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో ఆయన జన్మించారు. కాంగ్రెస్ సానుభూతిపరులైన వ్యవసాయ కుటుంబంలో ఈయన జన్మించారు. పదహారో ఏట నుంచి ఆర్ఎస్ఎస్, జన్‌సంఘ్‌లతో కలిసి పనిచేశారు. సామాజికంగా, ఆర్థికంగా బలమైన కొంగు వెల్లాలర్ (గౌండర్) సామాజికవర్గం నుంచి వచ్చిన ఆయన బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ చేశారు. 1998 లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడులోని కోయంబత్తూరు స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా 1.5 లక్షల ఆధిక్యంతో విజయం సాధించారు. 1999 ఎన్నికల్లో అక్కడినుంచే నెగ్గారు. వాజ్‌పేయీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే 2000లో రాధాకృష్ణన్ కేంద్రమంత్రి కావాల్సి ఉంది. మరో సీనియర్ నేత పొన్ రాధాకృష్ణన్ అప్పట్లో ఆ అవకాశాన్ని చేజిక్కించుకున్నారు. ఇద్దరి పేర్లూ ఒకటే కావడంతో అలాంటి పొరపాటు జరిగిందని చెబుతారు. ఇక.. 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శిగా పనిచేశారు. 2004 నుంచి 2007 వరకు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. 2014, 2019 ఎన్నికల్లో ఓడిపోయారు. అయినప్పటికీ పార్టీలో 'తమిళనాడు మోదీ'గా ఈయన పేరుపొందారు. ఆపై.. రాధాకృష్ణన్ 2023 ఫిబ్రవరి 12న జార?ండ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. కొన్నాళ్లు తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టారు. 2024 జులై 27 నుంచి మహారాష్ట్ర గవర్నర్‌గా ఉండి.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో నెగ్గడంతో ఆ హోదాకు రాజీనామా చేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్, ఆర్.వెంకటరామన్‌ల తర్వాత తమిళనాడు నుంచి ఉపరాష్ట్రపతి పీఠాన్ని అధిరోహించిన మూడోవ్యక్తిగా, దక్షిణాది నుంచి ఏడో వ్యక్తిగా రికార్డులకెక్కారు. ఉపరాష్ట్రపతిగా ఆయన పదవీకాలం 2030 వరకు ఉంటుంది.

# తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన




హైదరాబాద్/విజయవాడ: బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. రేపటి వరకు అల్పపీడనంగా మారే అవకాశం ఉంది. ఇవాళ, రేపు ఏపీలో పలు ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. 40??-50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే ఛాన్స్ ఉందని పేర్కొంది. పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని.. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖపట్నం, అనకాపల్లి, తూర్పుగోదావరి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతవరణ శాఖ పేర్కొంది. తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట,రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, గద్వాల్ జిల్లాలో అక్కడక్కడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌పై ఏ ఒక్క ఎంపీ కూడా మాట్లాడటం లేదు.. స్వార్థ రాజకీయాల కోసం బీజేపీకి అధికార పార్టీలు లొంగిపోయాయి




**అమరావతి,:** విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడటానికి అందరం కలిసి పోరాడాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న ఆమె, ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై అధికార, ప్రతిపక్ష పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు. షర్మిల మాట్లాడుతూ, "విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిర్మించింది కాంగ్రెస్ పార్టీ. అయితే, ఇప్పుడు అధికార పార్టీల స్వార్థ రాజకీయాల వల్ల బీజేపీకి లొంగిపోయాయి. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ గురించి ఒక్క ఎంపీ కూడా పార్లమెంట్‌లో మాట్లాడటం లేదు. చిత్తశుద్ధితో ఈ ప్లాంట్ కోసం అందరూ పనిచేయాలి. రాజకీయ పార్టీలు స్వార్థాన్ని పక్కన పెట్టి, కార్మికుల ప్రయోజనాల కోసం నిలబడాలి" అని అన్నారు. "అధికార పార్టీలు బీజేపీకి లొంగిపోయి, విశాఖ ఉక్కును కాపాడటంలో విఫలమయ్యాయి. ఈ ప్లాంట్‌ను కాపాడుకోవాలంటే అందరం కలిసికట్టుగా పోరాటం చేయాలి. అప్పుడే మన లక్ష్యం నెరవేరుతుంది" అని షర్మిల పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.ు

# ఏటీఎం కార్డులను పోలిన స్మార్ట్ రేషన్ కార్డులు




**అమరావతి,:** ఏపీలో రేషన్ పంపిణీ వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఏటీఎం కార్డులను పోలిన స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టడమే కాకుండా, వాటిలో ఏమైనా తప్పులుంటే సులువుగా సరిచేసుకునే అవకాశాన్ని కూడా కల్పించింది. ఈ నూతన విధానాల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఏటీఎం కార్డులను పోలిన స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టడమే కాకుండా.. వాటిలో ఏమైనా తప్పులుంటే సులువుగా సరిచేసుకునే అవకాశాన్ని కూడా కల్పించింది. ఈ విషయంపై పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, కొత్తగా జారీ చేసిన క్యూఆర్ కోడ్ ఆధారిత కార్డుల్లో పేర్లు లేదా ఇతర వివరాల్లో తప్పులు దొర్లితే గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా ఈ నెల 15వ తేదీ నుంచి మనమిత్ర వాట్సాప్ సేవ ద్వారా కూడా ఈ మార్పులు చేసుకునే సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. తప్పులను సరిచేసిన తర్వాత లబ్ధిదారులకు కొత్త కార్డులను ముద్రించి అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఆధార్, ఈ-కేవైసీ వివరాల ఆధారంగా ఈ కొత్త కార్డులను రూపొందించినట్లు నాదెండ్ల పేర్కొన్నారు. అయితే, వరుసగా మూడు నెలల పాటు రేషన్ సరకులు తీసుకోని కుటుంబాలకు నాలుగో నెల నుంచి పంపిణీని తాత్కాలికంగా నిలిపివేస్తారని స్పష్టం చేశారు. అలాంటి వారు తమ కార్డును సచివాలయాల్లో చూపించి తిరిగి యాక్టివేట్ చేయించుకోవాల్సి ఉంటుందని సూచించారు. నవంబర్ 1 తర్వాత కొత్త కార్డు కావాలనుకునే వారు రూ.35 నుంచి రూ.50 వరకు రుసుము చెల్లిస్తే, కార్డును నేరుగా ఇంటికే పంపిణీ చేస్తారని వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ స్మార్ట్ కార్డులపై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారుల పూర్తి వివరాలు, చిరునామా, డిపో ఐడీ వంటివి తక్షణమే తెలుసుకోవచ్చు.

# రోజుకు 54,794 పిడుగులు!

**2024-25లో 2 కోట్లకుపైగా ఘటనలు నమోదు**
**దేశంలో 5 ఏళ్లలో నాలుగురెట్లు పెరిగిన పిడుగుపాట్లు**
**ప్రకృతి వైపరీత్య మరణాల్లో అధిక శాతం వీటి కారణంగానే**
**క్రమంగా నగరాలకూ విస్తరిస్తున్న ముప్పు ప్రాంతాలు**



వర్షం పడుతోందంటే మెరుపులు, పిడుగులు పడడం సహజం. పిడుగు శబ్దం ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కిలోమీటర్ల దూరంలో పడ్డా మన పక్కనే పడినట్టు ఉంటుంది. 2024-25లో ఇలా మనదేశంలో ఎన్ని పిడుగులు పడ్డాయో తెలుసా? 2 కోట్లకుపైగానే! అంటే రోజుకు సగటున 54,794! 2025-26లో జూలై 30 నాటికి దేశ వ్యాప్తంగా పిడుగుల వల్ల 1,626 మంది మనుషులు, 52,367 మూగజీవాలు ప్రాణాలు కోల్పోయాయి. ఒక డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత పెరిగితే తేమ 7 శాతం పెరుగుతుంది. ఫలితంగా పిడుగులు 10-12 శాతం పెరుగుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. భారత్‌లో వేసవికాలంలో భానుడి ప్రతాపం, అలాగే అరేబియా సముద్రం, బంగాళాఖాతం వేడెక్కడం వంటివి కూడా పిడుగులకు అనువైన పరిస్థితులు సృష్టిస్తున్నాయి. బంగాళాఖాతం సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు 4 డిగ్రీలు పెరిగిందని, తూర్పు రాష్ట్రాల్లో తుపాన్లకు కారణమయ్యే తేమకు ఆజ్యం పోస్తున్నాయని క్లైమేట్ రెసీలియెంట్ అబ్జర్వింగ్ సిస్టమ్స్ ప్రమోషన్ కౌన్సిల్ (సీఆర్ఓపీసీ) వ్యవస్థాపకులు సంజయ్ శ్రీవాస్తవ వెల్లడించారు. పర్యావరణ విపత్తుల వల్ల కలిగే నష్టాలను తగ్గించేందుకు పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థ ఇది.

## 46 శాతం పిడుగుపాటు మరణాలే!

ఈ ఏడాది ఏప్రిల్-జూలై మధ్య వర్షాలు, పిడుగుల కారణంగా దేశవ్యాప్తంగా 1,626 మంది మరణించారని కేంద్ర హోంశాఖ ఇటీవల రాజ్యసభలో వెల్లడించింది. 1967 నుంచి 2020 వరకు పిడుగుపాటుతో భారత్‌లో 1,01,000 మంది మరణించారని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్ సీఆర్‌బీ) డేటా చెబుతోంది. 2002-24 మధ్య దేశంలో వాతావరణ సంబంధ మరణాలలో దాదాపు 46 శాతం పిడుగుల వల్ల సంభవించాయని ఎన్‌సీఆర్‌బీ తెలిపింది. ఐఎండీ, సీఆర్ఓపీసీ ప్రకారం 2019-20లో 51.7 లక్షల పిడుగుపాటు సంఘటనలు నమోదయ్యాయి. 2024-25లో ఈ సంఖ్య 2 కోట్లకుపైగా పెరిగింది.

## ముందస్తు హెచ్చరికలు

ఐఎండీ ప్రస్తుతం 86 శాతం కచ్చితత్వంతో పిడుగులను అంచనా వేస్తోంది. పిడుగులు పడే అవకాశం ఉందని అయిదు రోజుల ముందే హెచ్చరిస్తోంది. జిల్లాల పేర్లను రెండు రోజుల ముందుగా వెల్లడిస్తోంది. ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నరోజున ప్రభావిత ప్రాంతాల వివరాలతో ప్రతి మూడు గంటలకు హెచ్చరికలు జారీ చేస్తోంది. ఐఎండీ, ఐఐటీ మద్రాస్ భాగస్వామ్యంతో పిడుగులు అధికంగా పడే ప్రాంతాలను సీఆర్ఓపీసీ గుర్తించింది. ముప్పు నివారణ ప్రణాళికలో భాగంగా దామినీ యాప్, వాట్సాప్ గ్రూప్స్ ద్వారా పంచాయతీ నియమించిన భద్రతా సమన్వయకర్తలకు రియల్%-%టైమ్ హెచ్చరికలను పంపుతున్నారు. జాతీయ పిడుగుపాటు నష్టనివారణ కార్యక్రమం కింద హెచ్చరికల కోసం మైక్రోఫోన్స్, సీసీటీవీ కెమెరాలు, లౌడ్‌స్పీకర్లతో కూడిన స్మార్ట్ స్తంభాలను గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నారు. తాటి చెట్లను నాటడం మొదలు అనేక అవగాహన ప్రచారాలు కూడా చేపట్టారు.

## పట్టణ ప్రాంతాల్లోనూ..

నగరవాసులు కమ్యూనికేషన్ సిస్టమ్స్ వంటి విద్యుదయస్కాంత మౌలిక సదుపాయాలను ఎక్కువగా వాడుతున్నారని ఇది పిడుగు ప్రమాదాన్ని పెంచుతుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర చెబుతున్నారు. కాంక్రీట్, తారు, గాజు వంటివి వేడిని గ్రహించి, ప్రసరింపజేయడం వల్ల కలిగే ఉష్ణ ప్రభావం నగరాలను గ్రామీణ ప్రాంతాల కంటే వేడిగా మారుస్తోందట. ఈ పరిస్థితులు పిడుగుపాట్లకు దారితీస్తున్నాయట.

## విమానయాన సంస్థలకు..

వర్షాకాలంలో పిడుగుపాట్ల వల్ల ఏటా దాదాపు 2,000 విమానాలను దారి మళ్లిస్తున్నారు. దీనివల్ల విమానయాన సంస్థలకు ఏటా సుమారు రూ.300 కోట్ల నష్టం వాటిల్లుతోందట.

# వెరవని వ్యక్తిత్వం



సంక్షుభిత సమయంలో ఒక జాతి తమను నడిపే నేతగా ఒక స్త్రీ వైపు చూడటం అరుదు. నేపాల్‌లో ఇప్పుడు అక్కడి యువత అలాంటి ఒక స్త్రీ వైపు చూస్తోంది. అక్కడ ఏర్పడబోతున్న ఆపద్ధర్మ ప్రభుత్వానికి అధినేతగా మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కి ఉంటే బాగుంటుందని ఆశిస్తోంది. ఆమె ఆర్మీ చీఫ్‌ను కలిశారు కూడా! భారతదేశంలో చదువుకుని, టీచర్ స్థాయి నుంచి సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి వరకూ ఎదిగిన సుశీలా కర్కిది వెరవని వ్యక్తిత్వం. ఆమె రచయిత కూడా. వివరాలు... 'ఇండియా - నేపాల్ దేశాల మధ్య అనుబంధం ఈనాటిది కాదు. దశాబ్దాలది. ప్రభుత్వాలు వాటి వాటి విధానాల వల్ల పని చేస్తుండొచ్చు. కాని ఇరుదేశాల ప్రజలు ఏనాటి నుంచో స్నేహంగా ఉన్నారు. ప్రధాని మోదీపై నాకు మంచి అభిప్రాయం ఉంది. మా స్నేహితులు, బంధువులు ఎందరో ఇండియాలో ఉన్నారు. మావారు ఎక్కువ కాలం ఇండియాలోనే గడిపారు. భారతీయులు నేపాలీలను ఆదరిస్తూనే ఉన్నారు' అన్నారు సుశీలా కర్కి. 73 ఏళ్ల ఈమాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేపాల్‌లో ఏర్పడనున్న ఆపద్ధర్మ ప్రభుత్వానికి ప్రధాని అయ్యే అవకాశాలు ఖరారయ్యాయి. నేపాల్‌లో ఉద్యమం కొనసాగిస్తున్న జెన్ జి విద్యార్థుల బృందం తాజా ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి సుశీలా కర్కి మా ఎంపిక అని తేల్చి చెప్పింది. సుశీలా కర్కి తన సోషల్ మీడియా అకౌంట్‌లో 'దేశ పరిస్థితుల రీత్యా నాకు అప్పజెప్పే బాధ్యతను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాను' అని తెలియచేశారు. 'నేను బెనారస్ హిందూ యూనివర్సిటీలో చదువుకున్నాను. మా హాస్టల్ నుంచి నిత్యం పారే గంగను చూసే దాన్ని. ఎండాకాలం హాస్టల్ టెర్రస్ మీద పడుకునేవారం. ఉదయాన్నే గంగను చూసేవారం. అక్కడ నాతో పాటు చదువుకున్న విద్యార్థులు, పాఠాలు చెప్పిన గురువులు ఇంకా స్పష్టంగా గుర్తున్నారు' అన్నారామె. 'మా ఊరు విరాట్‌నగర్ నుంచి భారత్ సరిహద్దు 25 మైళ్లు ఉంటుంది. మేము తరచూ బోర్డర్ మార్కెట్‌కు వెళ్లేవాళ్లం. నాకు హిందీ వచ్చు' అని తెలిపారామె. ప్రభుత్వంలో అవినీతి, మంత్రుల పట్ల వ్యతిరేకత, నయా సంపన్నుల వైఖరి, సోషల్ మీడియాపై నిర్బంధం... వీటన్నింటి దరిమిలా నేపాల్‌లో యువతరం తెచ్చిన తిరుగుబాటు వల్ల నాయకత్వ మార్పు స్పష్టమైంది. సుశీలా కర్కి ఆపద్ధర్మ ప్రధాని అయితే త్వరలో ఎన్నికలు నిర్వహించి ప్రభుత్వ ఏర్పాటు చేయించి తప్పుకోవడమే ఆమె ప్రధాన బాధ్యత. ఆ బాధ్యతకు ఆమె సమర్థురాలని యువత భావిస్తోంది.

## టీచర్‌గా మొదలై

సుశీలా కర్కి నేపాల్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవిని నిర్వహించిన ఏకైక మహిళగా ఆ దేశవాసుల్లో గుర్తింపు, గౌరవం పొందారు. జూన్ 7, 1952న నేపాల్‌లోని శంకర్‌పూర్‌కు చెందిన ఓ కుటుంబంలో పుట్టిన కర్కి ఏడుగురు పిల్లలలో మొదటి సంతానం. 1972లో బిరాట్‌నగర్‌లోని మహేంద్ర మొరాంగ్ క్యాంపస్ నుండి బీఏ డిగ్రీ చేసి మన బనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుండి రాజకీయ శాస్త్రం చదివారు. అక్కడ చదువుతున్న సమయంలోనే నేపాలీ కాంగ్రెస్ సభ్యుడు, యువజన విభాగ నాయకుడు దుర్గా ప్రసాద్ సుబేదిని కలుసుకున్నారు. అనంతరం వారిద్దరూ వివాహం చేసుకున్నారు. 1979లో కర్కి బిరాట్‌నగర్‌లో లాయర్‌గా ప్రాక్టీస్ మొదలుపెట్టారు. 1985లో ధరణ్‌లోని మహేంద్ర మల్టిపుల్ క్యాంపస్‌లో అసిస్టెంట్ టీచర్‌గా పనిచేశారు. 2007లో సీనియర్ అడ్వకేట్‌గా 2009లో ఆ దేశ సుప్రీంకోర్టులో అడ్-హాక్ జస్టిస్‌గా నియమితులయ్యారు. నవంబర్ 18, 2010న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2016 ఏప్రిల్ నుండి 2016 జూలై వరకు నేపాల్ సుప్రీంకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా, 2017 జూన్ వరకు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు.

## రచయితగా...

కర్కి 2018లో 'న్యాయ' పేరుతో తన ఆత్మకథ రాశారు. 2019 డిసెంబర్‌లో 'కారా' అనే నవల ప్రచురించారు. నేపాల్‌లో 1960 నుంచి 90ల మధ్యకాలంలో రాజు కనుసన్నల్లో సాగిన 'పంచాయత్' ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ప్రజల అనుభవాలను ఆమె తన రచనల్లో ఉటంకించారు. ఆపద్ధర్మ అధినేతగా తన ఎంపిక జరిగితే శాంతి నెలకొల్పడం, చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు భరోసా ఇవ్వడం తన తొలి ప్రాధాన్యం అని ఆమె అన్నారు. సుశీలా కర్కిది వెరవని వ్యక్తిత్వం అని అందరూ అంటారు. ఆమె న్యాయనిపుణత, అవినీతి రహిత నేపథ్యం చాలా కేసుల్లో కీలకమైన తీర్పులు ఇచ్చేలా చేసింది. ఒక అవినీతి కేసులో మంత్రిని జైలుకు పంపించడానికి సైతం ఆమె వెనుకాడలేదు. ఇవన్నీ ఆమెకు సానుకూలంగా మారాయని చర్చ సాగుతోంది. ఆ పేరు బయటకు వచ్చాక నేపాల్‌లో ముఖ్యంగా ఖాట్మండులో శాంతి నెలకొనడం ఆమె మాటకు విలువ ఉంటుందనడానికి ఉదాహరణ.

# ఆకాశ వీధిలో ఆర్భాటం చేసి.. పాతాళంలో వదిలేసి!

**ట్రయల్ రన్‌కే పరిమితమైన సీ ప్లేన్**
**విజయవాడ టూ శ్రీశైలానికి ప్రయాణమంటూ సీఎం గొప్పలు**
**పది నెలలు గడుస్తున్నాసిద్ధం కాని డీపీఆర్**
**ఇరిగేషన్, అటవీశాఖల అనుమతులపై అనుమానం..?**



శ్రీశైలంటెంపుల్: 'దట్టమైన నల్లమల అటవీ మధ్యులో ప్రవహించే కృష్ణమ్మ పరవళ్లపై ప్లేన్‌లో ప్రయాణించి మధురానుభూతి పొందే అవకాశం కల్పిస్తున్నాం. ఇందులో భాగంగా విజయవాడ నుంచి శ్రీశైలానికి సీ ప్లేన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నాం. తద్వారా విజయవాడ నుంచి శ్రీశైలానికి తక్కువ సమయంలో వచ్చి స్వామిఅమ్మవార్లను దర్శించుకునే అవకాశం కల్పిస్తున్నాం. ఏపీని టూరిజం హుబ్‌గా మారుస్తాం' అంటూ స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు శ్రీశైలంలో సీ ప్లేన్ ట్రుయురల్ రన్ వేళ అన్న మాటలు. ఇక సీన్ కట్ చేస్తే.. సీుప్లేన్ ట్రయల్‌రన్ చేపట్టి ఇప్పటికి పది నెలలు గుడుస్తోంది. ఇంకా సర్వేలు, సమీక్షలకే అధికారులు పరిమితమయ్యారు. ఇప్పటికీ డీపీఆర్ సిద్ధం కాకపోవడంతో సీప్లేన్ ప్రయాణం మరింత ఆలస్యమవుతుందని తెలుస్తోంది. సీఎం ప్రచార ఆర్భాటానికే సీప్లేన్ ప్రతిపాదనను తెరపైకి తీసుకువచ్చి ట్రుయల్‌రన్ చేసి వదిలేశారని, ఆచరణ చేసేందుకు అంతగా ఆసక్తి చూపడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మల్లన్న భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం టూరిజం అభివృద్ధిలో భాగంగా శ్రీశైలానికి గుతేుడాుది నవంబరు 9న సీప్లేన్ ట్రయల్‌రన్ చేపట్టారు. రాష్ట్ర సీఎం చంద్రబాబు, కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, టూరిజం శాఖ మంత్రి దుర్గేశ్ తదితరులు విజయవాడ పున్నమి ఘాట్ నుంచి సీప్లేన్‌లో శ్రీశైలం పాతాళుగంగకు చేరుకున్నారు. సీప్లేన్ ప్రారంభమైతే విజుయువాడ నుంచే కాకుండా హైదరాబాద్, బెంగ ళూర్ తదితర రాష్ట్రాల నుంచి సైతం సీప్లేన్ నడిపేందుకు అవకాశం ఉందని అప్పట్లో పాలకులు, పర్యాటక అధికారులు ప్రకటించారు. భక్తులు, పర్యాటుకులు, ప్రభుత్వ ఉద్యోగులు, వారాంతపు సెలవులు ఉంటే ఉద్యోగులు, పారిశ్రామికవేత్తలు తమ సమయాన్ని వృథా చేసుకోకుండా సీప్లేన్ ద్వారా త్వురగా వచ్చి స్వామిఅమ్మవార్లను దర్శించుకుని త్వరగా వెళ్లే అవకాశం ఉండేదని భావించారు. అయితే పది నెలలుగా గడుస్తున్నా ట్రయల్ రన్‌కు పుురిుమితం కావడంతో కూటమి ప్రభుత్వానికి ప్రాురంభంలో హడావుడి చేయడం, ఆ తర్వాత వదిలేయడం సర్వసాధారణమేనని పలువురు విమర్శిస్తున్నారు.

## ఇరిగేషన్, అటవీశాఖ అనుమతులు లభించేనా..?

సీప్లేన్ నిర్వహించే ప్రదేశంలో శ్రీశైలం పూర్తిగా నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ పరిధిలో ఉంది. ఇది పూర్తిగా వన్యప్రాణులు, చిరుతలు, పెద్దపులులు అవాసానికి అనువైన ప్రదేశం. ఇక్కడ సీప్లేన్ సేవలు నిర్వహించాలంటే అటవీశాఖ అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. అలాగే సీప్లేన్ టేక్ ఆఫ్, ల్యాండింగ్‌కు డ్యామ్ పరిధిలో ఉండటంతో ఇరిగేషన్ శాఖ అధికారుల అనుమతి కూడా తప్పనిసరిగా కావాల్సి ఉంటుంది. అలాగే ఏవియేషన్, ఇతర శాఖల అనుమతులు తప్పనిసరి. కూటమి ప్రభుత్వం విజయవాడ టూ శ్రీశైలం సీ ప్లేన్ నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించి త్వరితగతిన అనుమతులు అన్ని తీసుకుని సేవలను అందుబాటులోకి తేవాలని పలువురు పర్యాటకులు కోరుతున్నారు.

## సర్వేలు, సమీక్షలకే పరిమితం

విజయవాడ నుంచి శ్రీశైలానికి వచ్చే సీప్లేన్ ప్రయాణానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఐడీసీ) అధికారులు డిటేల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేస్తున్నారు. శ్రీశైలంతో పాటు అరకు, లంబసింగి, విశాఖపట్నం, కాకినాడ, కోనసీమ, గండికోట, నర్సాపూర్, తిరుపతి, ప్రకాశం బ్యారేజ్ మొత్తం 10 ప్రదేశాలలో టూరిజం పరంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం డీపీఆర్ సిద్ధం చేసే పనిలో నిమగ్నమైంది. ఈ ప్రాజెక్టు రిపోర్టు తయారీకి నాలుగు నెలల క్రితం ఓ ప్రైవేట్ కన్సల్టెన్సీకి నియమించారు. వారు మే నెల నుంచి డీపీఆర్ తయారు చేసేందుకు పనులు ప్రారంభించారు. ఏపీఐడీసీ అధికారులు వారానికి ఒకసారి సర్వేలు, సమీక్షలు నిర్వహిస్తున్నారు. డీపీఆర్‌లో సీప్లేన్ ల్యాండ్ అయ్యే ప్రదేశం, సీప్లేన్ టేక్‌ఆఫ్, టేక్ ఆన్‌కు నీటిలో సుమారు 1.16 కిలోమీటర్ల పొడవు, 120 మీటర్ల వెడల్పు ఉండే ప్రదేశం, పర్యాటకులు సీప్లేన్ ఎక్కేందుకు, దిగేందుకు నీటిపై ప్రత్యేక జెట్టీల ఏర్పాటు, టికెట్టు ధరలు, ఎన్ని ప్లేన్ సర్వీసులను తిప్పాలి, రోజుకు ఎన్ని ట్రిప్పులు, సీప్లేన్ ల్యాండింగ్ వద్ద పర్యాటకులకు విశ్రాంతి తీసుకునేందుకు గదులు, టికెట్టు కౌంటర్, సిబ్బంది తదితర పూర్తి వివరాలను డీపీఆర్‌లో పొందుపరుచనున్నారు. వచ్చే జనవరి నాటికి డీపీఆర్ పూర్తి చేయాలని కన్సల్టెన్సీకి ఆదేశాలిచ్చినట్లు తెలుస్తోంది.

## అటవీ చట్టాన్ని ఉల్లంఘిస్తున్న అదానీ ప్రాజెక్టు



న్యూఢిల్లీ : అదానీ బొగ్గు గని ప్రాజెక్టు అటవీ హక్కుల చట్టాన్ని (ఎఫ్ఆర్ఎ) ఉల్లంఘిస్తోందని కాంగ్రెస్ కమ్యూనికేషన్ ప్రతినిధి జైరాం రమేష్ శుక్రవారం పేర్కొన్నారు. "మధ్యప్రదేశ్‌లోని ధీరౌలిలో బొగ్గు గనుల ప్రాజెక్టు కోసం అదానీ సంస్థ ప్రభుత్వ మరియు అటవీ భూమిలోని చెట్లను నరికివేయడం ప్రారంభించింది. స్టేజ్2 అటవీ అనుమతి లేకుండా మరియు ఎఫ్ఆర్ఎ, 2006, పెసా, 1996 చట్టాల స్పష్టమైన ఉల్లంఘన. గ్రామస్తులు, ఎస్‌టి వర్గాలు ముఖ్యంగా గిరిజన సమూహం (పివిటిజి) కూడా నిరసన తెలుపుతున్నారు" అని అన్నారు. "బొగ్గు బ్లాక్ ఐదవ షెడ్యూల్‌లోకి వస్తుందని, ఈ షెడ్యూల్ గిరిజన హక్కులు మరియు స్వపరిపాలన నిబంధనలు రాజ్యాంగబద్ధంగా రక్షించబడతాయి" అని అన్నారు. 2019లో మోడీ ప్రభుత్వం ఈ కేటాయింపును విధించిందని, ఇప్పుడు 2025లో అవసరమైన చట్టపరమైన అనుమతులు లేకుండానే ముందుకు తీసుకువెళ్తోందని మాజీ పర్యావరణ మంత్రి కూడా తెలిపారని అన్నారు. "మోదానీ తనకు తాను ఒక (ఎఫ్) అటవీ చట్టంగా భావిస్తున్నారని .. అందుకే ఇది జరిగింది" అని జైరాం రమేష్ ఎక్స్‌లో పేర్కొన్నారు. "ఈ ప్రాజెక్టు అమలుతో మహువా, టెండు, మందులు, ఇంధన కలప అన్ని కనుమరుగువుతాయి. ఇది ఆదివాసీ వర్గాల జీవనోపాధిపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది" అని అన్నారు. "అడవులు కేవలం జీవనోపాధి మాత్రమే కాదు, స్థానిక ఆదివాసీ సమూహాలకు పవిత్రమైనవి. పరిహారం చాలా పేలవమైన ప్రత్యామ్నాయం" అని అన్నారు.

## రాష్ట్రంలో వర్షాలు..
## అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



**హైదరాబాద్, :** రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు దూకుడుగా కురుస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఎలాంటి ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. హైదరాబాద్ నగరంలో వందలాది పాత ఇళ్లు ఇంకా వాడుకలో ఉన్నాయి. ఈ ఇళ్లు వర్షాల కారణంగా కూలిపోయే ప్రమాదం ఉండటంతో, అక్కడ నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే తాత్కాలిక ఆశ్రయం కల్పించేలా పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు వర్షపు నీటితో మునిగిపోకుండా అధికారులు ముందుగానే చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు. ప్రమాదం తలెత్తే అవకాశమున్న ప్రాంతాల ప్రజలను తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ నగరంలో వర్షాల ప్రభావాన్ని ఎదుర్కోవడానికి GHMC, హైడ్రా, అగ్నిమాపక, SDRF, ట్రాఫిక్, పోలీసు విభాగాలన్నీ పరస్పరం సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సీఎం ఆదేశించారు. ఏ ప్రాంతంలోనైనా సమస్య తలెత్తితే వెంటనే పరిష్కరించేలా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రమాదకర ప్రాంతాలైన వాగులు, చెరువులు, కుంటలు, కాజ్‌వేలు, కల్వర్టుల వద్ద నీటి ప్రవాహం పెరిగే అవకాశముందని అధికారులు గుర్తించారు. దీనిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ముఖ్యంగా నీటి పారుదల శాఖ ముందస్తు చర్యలు తీసుకోవాలని, గండిపడే చెరువులను అంచనా వేసి తక్షణం భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. వర్షాల సమయంలో అవసరం లేని ప్రయాణాలను నివారించాలంటూ సీఎం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా తక్కువ బలమైన ఇళ్లలో, వాగు, చెరువు, నదుల పక్కన నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ ఆదేశాలతో వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అధికారులు ఇప్పటికే చర్యలు ముమ్మరం చేశారు. ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం పిలుపునిస్తోంది.

## లిక్కర్ స్కామ్ కేసు..
## నేటితో ముగియనున్న రిమాండ్.. బెయిల్ వస్తుందా?



**అమరావతి,:** లిక్కర్ స్కామ్ కేసులో భాగంగా ఎంపీ మిధున్ రెడ్డి అరెస్ట్ అయినా సంగతి తెలిసిందే. దానితో రిమాండ్ లో ఉన్న ఎంపీ మిధున్ రెడ్డిని రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరు పరచడానికి తీసుకుని వెళ్లుతున్నారు. ఎస్కార్ట్ సిబ్బంది, ఏసీబీ పోలీసులు ప్రత్యేక వాహనంలో రాజమండ్రి నుంచి బయలుదేరి విజయవాడ వెళ్తున్నారు. లిక్కర్ స్కామ్ కేసులో మిధున్ రెడ్డి రిమాండ్ నేటితో ముగియనుంది. రిమాండ్ పొడిగింపు నిమిత్తం విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరు పరచడానికి ఆయన తీసుకుని బయలుదేరారు పోలిసు అధికారులు. మిధున్ రెడ్డి బెయిల్ పిటిషన్ పై కూడా విజయవాడ ఏసిబి కోర్టులో విచారణ కొనసాగనుంది. దీనితో మిధున్ రెడ్డి బెయిల్ పై ఉత్కంఠ నెలకొంది. ఎంపీ మిధున్ రెడ్డికి బెయిల్ మంజూరు అవుతుందని వైస్సార్సీపీ పార్టీ శ్రేణులు ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు. చూడాలి మరి నేడు కోర్టు ఎలాంటి తీర్పును ఇవ్వనుందో.ం

## సోమిరెడ్డికి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సవాల్



నెల్లూరు: సర్వేపల్లిలో గ్రావెల్‌కు అనుమతులుంటే చూపాలంటూ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సవాల్ విసిరారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అవినీతిపరులు ఎవరో సీబీఐ విచారణ వేయించుకుందాం. సీబీఐ విచారణకు నేను సిద్ధం, సోమిరెడ్డి సిద్ధమా?. సీబీఐ ఎవరికి క్లీన్ చిట్ ఇస్తే.. వాళ్లే పోటీ చేయాలని కాకాణి అన్నారు. అచ్చెన్నాయుడికి దమ్ముంటే యూరియా కొరతపై బహిరంగ చర్చకు రావాలన్న కాకాణి.. డిమాండ్ వున్న ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పరిశీలనకు సిద్ధమా అంటూ నిలదీశారు. కూటమి ప్రభుత్వంలో రైతుల గోడు పట్టించుకునే పరిస్థితి లేదు. ఒక వైపు యూరియా కొరత.. మరో వైపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు శూన్యం. సోమిరెడ్డికి వైఎస్ జగన్ గురించి మాట్లాడే స్థాయి లేదు. ఏదో జగన్‌ను విమర్శిస్తే మంత్రి పదవి వస్తుందని నోరు పారేసుకోకు అంటూ కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు.

# ఇజ్రాయెల్ ఘాతుకం



గాజాలో రెండేళ్లుగా తాను సాగిస్తున్న దుశ్చర్యలను చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయిన ప్రపంచానికి ఇజ్రాయెల్ ఊహించని షాక్ ఇచ్చింది. కాల్పుల విరమణ ఒప్పందంపై ఖతార్ రాజధాని దోహాలో సమావేశమైన హమాస్ రాజకీయ బృందాన్ని లక్ష్యంగా చేసుకుని మంగళవారం వైమానిక దాడులకు తెగబడి ఆరుగురిని హతమార్చింది. రాయబార కార్యాలయాలు, సూపర్ మార్కెట్లు, పాఠశాలలు ఉన్న కట్టుదిట్టమైన భద్రత గల ప్రాంతంలో దాడి జరపటాన్ని గమనిస్తే ఇజ్రాయెల్ దేన్నీ ఖాతరు చేయదల్చు కోలేదని స్పష్టమవుతోంది. కాల్పుల విరమణ సాకారమై, హమాస్ చెరలోని బందీలు విడుదల కావాలని ఇజ్రాయెల్ కూడా కోరుకుంటోంది. కనీసం పైకి అలా చెబుతోంది. ఒప్పందానికి హమాస్‌కు ఇదే చిట్టచివరి అవకాశమని అమెరికా హెచ్చరించిన నేపథ్యంలోనే ఆ సంస్థ సమావేశమైంది. రెండేళ్లుగా ఇజ్రాయెల్, హమాస్‌ల మధ్య రాజీ కుదిర్చేందుకు ఖతార్ ప్రయత్నిస్తోంది. అందుకు అమెరికా, ఇజ్రాయెల్ మద్దతుంది. హమాస్‌ను ఒప్పించాల్సిన అవసరం ఏర్పడినప్పుడల్లా ఆ రెండూ ఖతార్‌నే ఆశ్రయించేవి. పైగా అమెరికాకు అది అత్యంత సన్నిహిత దేశం. పశ్చిమాసియాలోని అతి పెద్ద అమెరికా సైనిక స్థావరం ఆ దేశంలోనే ఉంది. ఇటీవల ట్రంప్ ఖతార్ వచ్చినప్పుడు ఆయనకు అత్యంత విలాసవంతమైన బోయింగ్-747 జెట్ విమానాన్ని కానుకగా సమర్పించుకుంది. అమెరికాతో లక్ష కోట్ల డాలర్ల రక్షణ ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇన్ని 'మంచి లక్షణాలు' గల దేశంపై ఇజ్రాయెల్ ఎట్లా దాడి చేయగలిగిందన్నదే గల్ఫ్ దేశాల రాజధానుల్లో ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశం. గాజాలో శాంతి నెలకొనకుండా చూడటమే ఇజ్రాయెల్ ఉద్దేశంగా కనబడుతోందని ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ చేసిన వ్యాఖ్య నిజమే కావొచ్చుగానీ... అందుకు ఖతార్ సహా గల్ఫ్ దేశాల బాధ్యత కూడా ఉంది. 2023 అక్టోబర్‌లో ఇజ్రాయెల్‌లో హమాస్ ఉగ్రవాద చర్యకు పాల్పడి 1,195 మందిని అమానుషంగా కాల్చిచంపి 250 మంది పౌరులను అపహరించింది. ప్రపంచ దేశాలన్నీ ఆ ఘాతుకాన్ని ఖండించాయి. ప్రతీకారం పేరుతో ఈ రెండేళ్లలో ఇజ్రాయెల్ 64,656 మంది పాలస్తీనా పౌరులను పొట్టనబెట్టుకుంది. రేపో మాపో పూర్తిగా గాజాను అధీనంలోకి తెచ్చుకోబోతోంది. ఈ కాలమంతా గల్ఫ్ దేశాలు చోద్యం చూశాయి. సిరియా, లెబనాన్, ఇరాన్, ఇరాక్, యెమెన్‌లలో అది వైమానిక దాడులు సాగించినా మౌనంగా ఉండిపోయాయి. దాని పర్యవసానంగానే 'మిత్రదేశం'గా ఉన్న ఖతార్‌పై ఇజ్రాయెల్ దాడికి దిగింది. మరో దేశం సార్వభౌమ త్వాన్ని దెబ్బతీసేందుకు ఏ దేశమూ పూనుకోరాదని ఐక్యరాజ్యసమితి చార్టర్ నిర్దేశిస్తోంది. అలాచేస్తే అది దురాక్రమణే అవుతుందంటున్నది. కానీ తాను అన్నిటికీ అతీతమని ఇజ్రాయెల్ భావన. గల్ఫ్ దేశాలన్నీ కలిసి ఏదో ఒకటి చేయాలని ఖతార్ ఇచ్చిన పిలుపుతో గురువారం సమావేశం జరిగింది. త్వరలో అరబ్-ఇస్లామిక్ శిఖరాగ్ర సదస్సు కూడా ఉంటుందంటున్నారు. అయితే ఆ 'ఏదో ఒకటి' సైనిక చర్య అయితే కాదు. కనీసం ఆ ఆలోచన చేసినా అమెరికా నొచ్చుకుంటుందని వాటికి తెలుసు. అమెరికా-గల్ఫ్ దేశాల బంధం ఉభయ తారకం. అమెరికా సైనిక సాయంపై గల్ఫ్ ఆధారపడి ఉండగా... పశ్చిమాసియాలో తన పలుకుబడి చెక్కుచెదరకుండా ఉండటానికి గల్ఫ్ దేశాల అవసరం అమెరికాకుంది. ఈ అమరికను మార్చటమే ఇజ్రాయెల్ ఆంతర్యం కావొచ్చు. ఎటూ గాజా హస్తగతం కాబోతున్నది కనుక, ఇదే అదునుగా ఈ ప్రాంతంలో తానే ప్రధాన కేంద్రంగా ఉండాలని ఇజ్రాయెల్ భావిస్తున్నట్టు కనబడుతోంది. కానీ అదంత సులభం కాదు. సౌదీ, యూఏఈ, ఖతార్, ఒమన్, కువైట్, బహ్రెయిన్‌ల సమష్టి మదుపు నిధి 4 లక్షల కోట్ల డాలర్ల పైమాటే. ఈ సంపద ఆసరాతో గల్ఫ్ దేశాలు ప్రపంచ ఇంధన మార్కెట్లను శాసించగలవు. గణనీయంగా పలుకుబడి పెంచుకోగలవు. అందుకే 'ఏదో ఒకటి' చేయాలన్న ఖతార్ పిలుపుపై ఇజ్రాయెల్ అప్రమత్తమైంది. తమ చాప కిందకు నీళ్లొస్తుంటే చూస్తూ ఊరుకోవటం ఆత్మహత్యా సదృశమని గల్ఫ్ దేశాలు ఇప్పటికైనా గుర్తించాలి. ఈ సంక్షోభ సమయంలో అమెరికాకు వంతపాడటం కాక, సొంత గొంతుక వినిపిస్తేనే మనుగడ ఉంటుందని తెలుసుకోవాలి.

# ఎన్నాళ్లీ వివాదాలు..?




విమర్శలు.. వివాదాలు.. వైఫల్యాలు.. ఈ మూడింటినీ కలిపితే టీజీపీఎస్సీ అవుతుందేమో. అలా అనుకునేంతగా ఆ కమిషన్ తీరు కొనసాగుతోంది. ఉమ్మడి రాష్ట్రంలో ఏపీపీఎస్సీ అయినా, ఇప్పుడు తెలంగాణలో టీజీపీఎస్సీ అయినా ఇదే ఒరవడి కొనసాగుతోంది. ఫలితంగా లక్షలాది మంది అభ్యర్థుల భవిష్యత్తు అగమ్య గోచరమవుతోంది. గ్రూప్-1 పోస్టుల భర్తీకి సంబంధించి టీజీపీఎస్సీ జారీ చేసిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం మంగళవారం వెలువరించిన తీర్పు ఆ కమిషన్ పనితీరును మరో సారి ప్రశ్నార్థకం చేసింది. మెయిన్స్ పరీక్షా పత్రాలను తిరిగి మూల్యాంకనం చేయాలంటూ ఈ సందర్భంగా కోర్టు ఆదేశించింది. ఇప్పటికే ప్రకటించిన తుది మార్కుల జాబితాతో పాటు జనరల్ ర్యాంకింగ్ లిస్టులను రద్దు చేయటంతో అభ్యర్థుల ఆందోళన తారాస్థాయికి చేరింది. మెయిన్స్ అభ్యర్థుల పేపర్లను మూల్యాంకనం చేసి, అర్హుల జాబితాలను ప్రకటించాలంటూ న్యాయ స్థానం ఆదేశించటంతో వారు రోడ్డెక్కి తమ తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. వాస్తవానికి టీజీపీఎస్సీ ఇలా వివాదాల్లో చిక్కుకోవటం కొత్తేమీ కాదు. తెలంగాణ వచ్చాక బీఆర్ఎస్ హయాంలోనూ ఆ కమిషన్ పని విధానంపైన తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. అప్పట్లో టీజీపీఎస్సీ తప్పిదాల వల్ల రెండుసార్లు ప్రిలిమ్స్ రద్దు కావటంలో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయింది. ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు సంబంధించి కూడా ఇలాంటి విమర్శలనే అది మూటగట్టుకోవటం గమనార్హం. హాల్ టిక్కెట్ల పంపిణీ నుంచి మూల్యాంకనం వరకూ అన్నీ వివాదాస్పద నిర్ణయాలే తీసుకున్నారనే ఆరోపణలను కమిషన్ ఎదుర్కొంటోంది. నిబంధనలు, సూత్రాలను అది పూర్తిగా ఉల్లంఘించింది. మూల్యాంకనానికి సంబంధించిన వివరాలను పరిశీలిస్తే సోషియాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సు సబ్జెక్టులకు ప్రత్యేక ప్రొఫెసర్లు, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలపై ప్రత్యేక అవగాహన ఉన్నవారు, జనరల్ అంశాలపై పట్టున్న వారు ప్యానెల్‌లో లేనే లేరన్నది అభ్యర్థుల వాదన. అదీగాక చాలాకాలం క్రితమే ఉద్యోగవిరమణ చేసిన రీడర్లు, ప్రొఫెసర్లను ప్యానెల్‌లో చేర్చుకోవటం శోచనీయం. పైగా అనేకమంది ఉన్నత విద్యావంతులు, కార్పొరేట్ ఉద్యోగాలకు రాజీనామా చేసిన వారు



సైతం రాసిన ఈ పరీక్షలకు, వారికి వచ్చిన మార్కులకు నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. వారిలో చాలామందికి పదిలోపే మార్కులు రావటం గమనార్హం. ఈ పరిణామాలన్నీ అంతిమంగా లక్షలాది రూపాయలు పోసి, కోచింగ్ సెంటర్లలో ప్రిపేర్ అయిన నిరుద్యోగుల ఆశలను వమ్ముచేశాయి. పారదర్శకంగా నియమాకాలు చేపట్టాల్సిన టీజీపీఎస్సీ, దానికి భిన్నంగా వివాదాలకు కేంద్ర బిందువుగా మారటం ఇక్కడ కొసమెరుపు. కాగా ఇక్కడ కేవలం టీజీపీఎస్సీని మాత్రమే తప్పుబట్టటానికి లేదు. గత బీఆర్ఎస్ సర్కారు చేసిన తప్పులను సరిచేసి టీజీపీఎస్సీని యూపీఎస్సీ తరహాలో సరిదిద్దుతామంటూ కాంగ్రెస్ పార్టీ, ఆ ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేకసార్లు నిరుద్యోగులకు హామీనిచ్చారు. ఈ క్రమంలో గతాను భవాలను దృష్టిలో ఉంచుకుని, టీజీపీఎస్సీ పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించి, లోపాలను సరిదిద్దాల్సిన ప్రభుత్వం ఆ పనిచేయలేదు. మూల్యాంకనానికి నిపుణులైన ప్రొఫెసర్లను నియమించటం, తెలుగు, ఇంగ్లీషు పేపర్లను అదే మాధ్యమాలకు సంబంధించిన వారితో మూల్యాంకనం చేయించటమనే నిబంధనలకు తిలోదకాలిస్తున్నా సర్కారు చూస్తూ ఊరుకుందే తప్ప, టీజీపీఎస్సీకి సరైన దిశా నిర్దేశం చేసి, గాడిన పెట్టలేదు. ఫలితంగా చరిత్ర మళ్లీ పునరావృతమైంది. అభ్యర్థులకు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కండ్లు తెరవాలి. గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలపై తక్షణమే విచారణకు ఆదేశించి, తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. సబ్జెక్టు నిపుణులతోనే జవాబు పత్రాల మూల్యాంకనం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలి. తద్వారా పోస్టుల భర్తీకి ఎలాంటి అడ్డంకులు లేకుండా నియామకాలను పారదర్శకంగా చేపట్టాలి. తద్వారా అత్యున్నత స్థాయి కమిషన్‌గా టీజీపీఎస్సీని తీర్చిదిద్దాలి. లేదంటే నిరుద్యోగ యువత ప్రభుత్వాన్ని, కమిషన్‌ను క్షమించదుగాక క్షమించదు.

# నేపాల్ నేర్పుతున్న పాఠాలు!



హిమాలయ ప్రాంత దేశమైన నేపాల్‌లో సోమవారం నాడు పిడుగుపాటు మాదిరి జడ్ తరం యువత ఆగ్రహ జ్వాలకు అక్కడి ప్రభుత్వమే కూలిపోయింది. తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుకు సైన్యం చొరవ తీసుకున్నట్లు వార్తలొచ్చాయి. సంపాదకీయం రాసిన సమయానికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీలా కర్కి, తాజా ఆందోళనల వెనుక ఉన్నట్లు చెబుతున్న ఖాట్మండు స్వతంత్ర మేయర్ బాలెన్ షా, విద్యుత్‌రంగ నిపుణుడు కుల్మాన్ ఘీషింగ్ పేర్లు ముందుకు వచ్చాయి. ఒకరినే నియమిస్తారా లేక ముగ్గురితో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారా అన్నది స్పష్టం కాలేదు. సామాజిక మాధ్యమాలపై కెపి శర్మ ఓలీ ప్రభుత్వం విధించిన ఆంక్షలకు వ్యతిరేకత పేరుతో వీధుల్లోకి వచ్చిన యువత ఆగ్రహం అనేక అవాంఛనీయ పరిణామాలకు దారితీసింది. ఇప్పటి వరకు 31 మంది మరణించినట్లు, ఆరువందల మందికి పైగా గాయపడినట్లు వార్తలొచ్చాయి. మాజీ ప్రధాని జల్నాద్ ఖనాల్ సతీమణి రాజ్యలక్ష్మిని మూకలు హత్య చేయటం తీవ్రమైన ఘటన. వాటి వెనుక ఎలాంటి సంఘటిత సంస్థలేదు అని చెబుతున్నప్పటికీ జరిగిన ఘటనలను చూస్తే అదృశ్యశక్తి ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. శ్రీలంక అధ్యక్షుడు, బంగ్లాదేశ్ ప్రధాని నివాసాలు, పార్లమెంట్లపై జరిగిన దాడుల్లాగే నేపాలీ యువత కూడా అదే పనిచేసిందని కొందరు చెప్పినదాని ప్రకారం చూసినప్పటికీ సోమవారం నాటి పరిణామాల వెనుక ఒక శక్తి ఉందన్నది స్పష్టం. ఎవరు ఏమిటి, ఎందుకనే మథనం జరుగుతున్నది. ఇప్పటివరకైతే నిర్దిష్ట సమాచారం లేదనే చెప్పాలి. ఆ వివరాలు ఎలా ఉన్నప్పటికీ ఈ ఉదంతం నుంచి తీసుకోవాల్సిన గుణపాఠాలు చాలానే ఉన్నాయి. నేపాలీ నిరంకుశ రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమం సాగించిన నేపాలీ కాంగ్రెస్, కమ్యూనిస్టులు, ఆయుధాలు పట్టిన మావోయిస్టులు ఎవరెంత దోహదం చేశారనేదాన్ని పక్కన పెడితే 2008లో రాచరికాన్ని తొలగించి ఫెడరల్ డెమోక్రటిక్ రిపబ్లిక్‌గా నేపాల్ అవతరించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు అధికారంలో ఉన్న రాచరిక వ్యతిరేక పార్టీలు, వ్యక్తులందరూ యువత, కష్టజీవుల ఆకాంక్షలను నెరవేర్చటంలో, మౌలిక మార్పులను తీసుకురావటంలో వైఫల్యం తాజా పరిణామాలకు దారితీసిందని చెప్పవచ్చు. విపరీతమైన అవినీతి, అధికారంలో ఉన్న కుటుంబాలకు చెందిన వారి భోగలాలసత, పెరుగుతున్న నిరుద్యోగం వంటి కారణాలు కనిపిస్తున్నాయి.

ఇక్కడ కమ్యూనిస్టులు అధికారంలో ఉన్నప్పటికీ లాటిన్ అమెరికా వామపక్ష ప్రభుత్వాల వైఫల్యాలనుంచి గుణపాఠాలు తీసుకున్నట్లు కనిపించదు. ఈ కాలంలో నేపాల్ ప్రభుత్వ విదేశాంగ విధానంలో వచ్చిన మార్పు చైనాకు దగ్గర కావటం, యువతలో ఉన్న అసంతృప్తి, ప్రభుత్వాల వైఫల్యాలను విదేశీ శక్తులు ముఖ్యంగా అమెరికా వినియోగించుకోవటంలో సఫలమైనట్లు ప్రస్తుతానికి కనిపిస్తున్న దాన్ని బట్టి చెప్పవచ్చు. భారత్, చైనాలను దెబ్బతీసేందుకు, సిక్కింను ఒక స్వతంత్ర రాజ్యంగా మార్చి పాగా వేసేందుకు ప్రయత్నించిన అమెరికాను 1970వ దశకంలో నాటి ప్రధాని ఇందిరాగాంధీ వమ్ము చేసి మనదేశంలో ఒక రాష్ట్రంగా విలీనం చేశారు. అప్పటి నుంచి నేపాల్ మీద అమెరికా కన్నుపడింది. భౌగోళికంగా నేపాల్‌కు ఉన్న ప్రాధాన్యతను బట్టి అటు చైనా ఇటు మనదేశం, బయటి నుంచి అమెరికా కూడా తమ ప్రభావం చూపేందుకు నిరంతరం ప్రయత్నించటం బహిరంగ రహస్యం. ప్రభుత్వాల వైఫల్యాలను ఆసరా చేసుకొని గతకాలపు రాచరిక వ్యవస్థను తీసుకురావాలని మితవాదశక్తులు ప్రయత్ని స్తున్నాయి. మరోవైపు గోముఖ వ్యాఘ్రం మాదిరి అమెరికా తన అనుకూల శక్తులను ప్రతిష్టించేందుకు చూస్తున్నది. ఈ రెండూ కూడా యువత ఆకాంక్షలను నెరవేర్చేవి కాదు. గాయకుడు, రచయితగా ప్రాచుర్యమై ఖాట్మండు మేయర్‌గా గెలిచిన బాలెన్ షాను తదుపరి ప్రధానిగా ముందుకు తెస్తున్నారని వార్తలు. అతగాడు పక్కా భారత వ్యతిరేకి. గతేడాది చివరిలో అమెరికా రాయబారి డీన్ ఆర్ థాంప్సన్‌తో భేటీ అయిన తర్వాత తాజా పరిణామాలు చోటు చేసుకున్నాయి. అతగాడు ప్రధానిగా గద్దెనెక్కితే పశ్చిమదేశాల కనుసన్నల్లో పని చేసే బంగ్లాదేశ్ నేత మహమ్మద్ యూనిస్ లేదా ఉక్రెయిన్ తోలుబొమ్మ జెలెన్‌స్కీ మాదిరి మారవచ్చనే అనుమానాలు చక్కర్లు కొడుతున్నాయి. అందువలన వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు తమ వైఫల్యాల నుంచి పాఠాలు తీసుకొని తిరిగి యువత, యావత్ కష్టజీవులకు దగ్గరకావటం, వారిలో విశ్వాసాన్ని పాదుకొల్పే నూతన కార్యాచరణకు పూనుకోవటం తప్ప మరొక ప్రత్యామ్నాయం కనిపించటం లేదు.

# నేను కావాలని గ్యాప్ తీసుకోలేదు: సంయుక్త మీనన్



## వరుస విజయాల తర్వాత కనిపించకుండా పోయిన సంయుక్త మీనన్ తాను గ్యాప్ తీసుకోలేదని, సినిమాలు ఆలస్యమయ్యాయని వెల్లడి 'అఖండ 2' చిత్రంతో మొదలుకానున్న సెకండ్ ఇన్నింగ్స్

'భీమ్లానాయక్', 'బింబిసార', 'సార్', 'విరూపాక్ష' వంటి వరుస విజయాలతో టాలీవుడ్‌లో లక్కీ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న మలయాళీ నటి సంయుక్త మీనన్. కొంతకాలంగా వెండితెరపై కనిపించకపోవడంపై తాజాగా ఆమె స్పష్టత ఇచ్చారు. తాను కావాలని విరామం తీసుకోలేదని, తాను అంగీకరించిన చిత్రాలు పూర్తికావడంలో ఆలస్యం జరగడం వల్లే ఈ గ్యాప్ వచ్చిందని ఆమె సన్నిహిత వర్గాలు అంటున్నాయి. అయితే, ఈ చిన్న విరామాన్ని భర్తీ చేసేలా ఇప్పుడు ఆమె భారీ చిత్రాల లైనప్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఈ ఏడాది డిసెంబర్ నుంచి సంయుక్త మళ్లీ తెలుగు ప్రేక్షకులను పలకరించనున్నారు. బాలకృష్ణ కథానాయకుడిగా రాబోతున్న 'అఖండ 2' చిత్రంతో ఆమె రీ-ఎంట్రీ గ్రాండ్‌గా ఉండబోతోంది. ఈ సినిమా డిసెంబర్‌లో విడుదలయ్యే అవకాశం ఉందని బాలకృష్ణ ఇప్పటికే సంకేతాలు ఇచ్చారు. ఆ తర్వాత సంక్రాంతి బరిలో 'నారీ నారీ నడుమ మురారీ' అనే రొమాంటిక్ చిత్రంతో సందడి చేయనున్నారు. ఇవే కాకుండా, యంగ్ హీరో నిఖిల్ నటిస్తున్న పౌరాణిక చిత్రం 'స్వయంభు', బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటిస్తున్న 'హైందవ' చిత్రాల్లోనూ ఆమె కీలక పాత్రలు పోషిస్తున్నారు. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో విజయ్ సేతుపతితో ఓ సినిమాలో కూడా ఆమె నటించనున్నట్లు సమాచారం. ఒక్క టాలీవుడ్‌లోనే కాకుండా ఇతర భాషల్లోనూ సంయుక్త తన హవాను కొనసాగించనున్నారు. బాలీవుడ్‌లో 'మహారాజ్ఞి: క్వీన్ ఆఫ్ క్వీన్స్' చిత్రంతో అరంగేట్రం చేస్తున్నారు. అలాగే, మలయాళంలో చాలాకాలంగా నిర్మాణంలో ఉన్న మోహన్‌లాల్-జీతూ జోసెఫ్ కాంబినేషన్‌లోని 'రామ్' చిత్రం కూడా వచ్చే ఏడాదే విడుదల కానుంది. ఇక లోకేశ్ కనగరాజ్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా రాబోతున్న 'బెంజ్' అనే మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులోనూ ఆమె భాగమయ్యారు. ఈ సినిమాలన్నీ 2026 నాటికి విడుదల కానుండటంతో, రాబోయే రోజుల్లో సంయుక్త కెరీర్ మరో స్థాయిలో ఉండనుందని స్పష్టమవుతోంది.

# ఫ్రాంఛైజీ క్రేజ్‌తో హారర్ సినిమా హవా



జమానా కాలం నుంచి హాలీవుడ్ లో ఫ్రాంఛైజీ సినిమాలు హవా సాగిస్తూనే ఉన్నాయి. యాక్షన్ థ్రిల్లర్లు, హారర్ సినిమాలు, స్పై యూనివర్స్ లు, సూపర్ హీరో సినిమాలు, కాప్ డ్రామాలు .. జానర్ ఏదైనా కానీ ఒకసారి క్రేజ్ వచ్చిందంటే ఆ తర్వాత ఆ ఫ్రాంఛైజీ సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా వేచి చూస్తారు. హాలీవుడ్ లో ఈ ట్రెండ్ చాలా కాలంగా ఉంది. బాలీవుడ్ లో రెండు దశాబ్దాల కాలంలో ఫ్రాంఛైజీ కల్చర్ బాగా ఉధృతమైంది. సౌత్ లో బాహుబలి ఫ్రాంఛైజీ సంచలన విజయం సాధించిన తర్వాత ఫ్రాంఛైజీ కల్చర్ అంతకంతకు విస్తృతమైంది. ఫ్రాంఛైజీలో మొదటి సినిమా సక్సెసైతే, ఆ తర్వాత వచ్చే సినిమాల కోసం ప్రేక్షకులు అమితాసక్తితో ఎదురు చూస్తారు కాబట్టి ఈ ఫార్ములా బాక్సాఫీస్ కి బాగా కలిసొస్తోంది. బాహుబలి, కేజీఎఫ్, పుష్ప, కాంతార దీనికి పెద్ద ఎగ్జాంపుల్. ఈ సెప్టెంబర్ మొదటి వారంలో రెండు ఫ్రాంఛైజీ చిత్రాలతో పాటు ఒక వివాదాస్పద చిత్రం విడుదలకు సిద్ధమవుతున్నాయి. అయితే వీటిలో సూపర్ డూపర్ హిట్ ఫ్రాంఛైజీ %-%కాంజురింగ్%-% (హాలీవుడ్) నుంచి వస్తున్న కొత్త సినిమా ఇండియన్ బాక్సాఫీస్ వద్ద ఆధిపత్యం చెలాయించడం ఆలోచింపజేస్తోంది.

హారర్ జానర్ ఫ్రాంఛైజీల్లో కాంజురింగ్ కి అసాధారణమైన క్రేజ్ ఉంది. ప్రపంచవ్యాప్తంగా అద్భుత వసూళ్లను సాధించిన ఫ్రాంఛైజీ ఇది. అందువల్ల ఇప్పుడు ఇండియాలోను ఈ సినిమా భారీ వసూళ్లను నమోదు చేయబోతోంది.అదే సమయంలో టైగర్ ష్రాఫ్ భాఘి 4 , వివేక్ అగ్నిహోత్రి వివాదాస్పద చిత్రం %-%ది బెంగాల్ ఫైల్స్%-% ముందస్తు బుకింగుల్లో వెనకబడడం చర్చగా మారింది. ది కాంజురింగ్-లాస్ట్ రైట్స్ సినిమాకి జాతీయ చైన్ లలో 34000 టికెట్లు అమ్ముడయ్యాయి. దీంతో పోలిస్తే కేవలం 7000 టికెట్ల అమ్మకాలతో భాఘి 4 రేసులో చాలా వెనకబడింది. ఇక %-%ది బెంగాల్ ఫైల్స్%-% చిత్రం వివాదాల కారణంగా ముందస్తు బుకింగులు అంతగా లేవు. కంటెంట్ బావుందని టాక్ వస్తే ఆ తర్వాత వసూళ్లు పెరిగే అవకాశం ఉంటుంది. భాఘి 4 ట్రైలర్ అధిక రక్తపాతం, దారుణమైన సన్నివేశాలతో జుగుప్స పుట్టించడంతో ఫ్యామిలీ ఆడియెన్ థియేటర్లకు వెళ్లడం కష్టం. కిల్, మార్కో తరహాలో ఏదో సంథింగ్ ఉంది! అనిపిస్తేనే భాఘి 4 సినిమా చూడటానికి జనం థియేటర్లకు వెళ్లే ఛాన్సుంటుంది. రొటీన్ గా ఉంటే ఎవరూ పట్టించుకోరు. ఏది ఏమైనా హాలీవుడ్ నుంచి వచ్చిన సినిమాలు ఇటీవల ఇండి యన్ బాక్సాఫీస్ ని శాసిస్తున్నాయి. ఇంతకుముందు ఫైనల్ డెస్టినేషన్ ఫ్రాంఛైజీలో కొత్త సినిమాతో పాటు, మిషన్ ఇంపాజిబుల్ సిరీస్ చివరి సినిమా కూడా భారత దేశంలో వసూళ్ల పరంగా హవా సాగిం చాయి. ఆ సమయంలో విడుదలైన భారతీయ సినిమాలను డామినేట్ చేసాయి. ఇప్పుడు ఈ



## ట్రెడిషనల్ లుక్ లో హీట్ పెంచుతున్న పాయల్.. నడుము వయ్యారాలతో!

సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ వాడకం పెరిగిపోయిన తర్వాత ప్రతి ఒక్కరు కూడా తమ ఉనికిని చాటుకోవడానికి నిత్యం శ్రమిస్తూనే ఉన్నారు. అందులో భాగంగానే జూనియర్లను మొదలుకొని సీనియర్ స్టార్ హీరోయిన్ల వరకు ప్రతి ఒక్కరు తమ అందాలు ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. ఇలా సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను పెంచుకొని అటు దర్శక నిర్మాతల దృష్టిలో పడుతున్నారని చెప్పవచ్చు.. ఈ క్రమంలోనే అవకాశాల కోసం మరో హీరోయిన్ ట్రెడిషనల్ లుక్ లో కనిపిస్తూనే తన అందాలతో హీట్ పెంచుతోంది. ఆమె ఎవరో కాదు పాయల్ రాజ్ పుత్.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ తో ఆకట్టుకునే ఈమె.. గత రెండు మూడు రోజులుగా ట్రెడిషనల్ లుక్కులో దర్శనమిస్తున్న విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే తాజాగా ప్రత్యేకంగా డిజైన్ చేసిన పింక్ కలర్ లెహంగా ధరించి.. దానికి కాంబినేషన్లో గోల్డెన్ కలర్ స్లీవ్ లెస్ డీప్ వీ నెక్ బ్లౌజ్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా బ్లౌజ్ లెహంగా మధ్య నడుమును హైలైట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ట్రెడిషనల్ లుక్ అంటూనే హాట్ లుక్ లో అందాలను ఆరబోస్తూ యువతకు నిద్ర లేకుండా చేస్తోంది ఈ ముద్దుగుమ్మ అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. మొత్తానికైతే పాయల్ షేర్ చేసిన ఈ ఫోటోలు మరింత వైరల్ గా మారు తున్నాయి. పాయల్ రాజ్ పుత్ విషయానికి వస్తే.. 1992 డిసెంబర్ 5న న్యూఢిల్లీలో విమల్ కుమార్ రాజ్ పుత్, నిర్మల్ రాజ్ పుత్ దంప తులకు జన్మించారు. ఈమె తన తల్లిదండ్రులతో కలిసి ముంబైలో నివసిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఇటీవలే పాయల్ తన తండ్రిని కోల్పోయారు. ప్రస్తుతం తల్లితో కలిసి ఉంటున్నారు. చిన్ననాటి నుండే నటనపై మక్కువ ఉండడంతో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి సినీ రంగంలోకి అడుగు పెట్టింది. అలా పాయల్ హిందీ టెలివిజన్ సీరియల్ తో పాటు పంజాబీ సినిమా చన్నా మేరేయా (2017) సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది.. 2018లో తెలుగు సినిమా ఆర్ఎక్స్ 100 ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ప్రముఖ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వంలో కార్తికేయ హీరోగా వచ్చిన ఈ సినిమాలో పాయల్ ఒకవైపు హీరోయిన్గా నటిస్తూనే.. మరొకవైపు విలన్ గా చేసి తన నటనతో అబ్బురపరిచింది. ఆర్ఎక్స్ 100 సినిమాతో భారీ క్రేజ్ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఒకవైపు పంజాబీ, హిందీ చిత్రాలలో నటిస్తూనే మరొకవైపు తెలుగులో ఎన్టీఆర్:కథానాయకుడు, సీత, ఆర్డిఎక్స్ లవ్, వెంకీ మామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్ మార్ ఖాన్, జిన్నా, మాయ పేటిక వంటి చిత్రాలలో నటించింది. ఇక చివరిగా మంగళవారం సినిమాలో నటించి ఒక్కసారిగా భయపెట్టేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం తమిళ్ లో కూడా సినిమాలు చేస్తున్నట్లు సమాచారం.

## ఫారిన్ లో మారుతి.. ప్రభాస్ వెళ్తే పని అయినట్లే!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ది రాజా సాబ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేం దుకు సిద్ధమవుతున్న విష యం తెలిసిందే. లైనప్ లో వివిధ సినిమాలు ఉండగా.. ఇప్పుడు మరికొద్ది రోజుల్లో థియేటర్స్ హారర్ కామెడీ ఎంటర్టైనర్ రాజా సాబ్ తో సందడి చేయనున్నారు. మారుతి దర్శకత్వం వహిస్తున్న సినిమాను టీజీ విశ్వప్రసాద్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. సినిమాలో బాలీవుడ్ ప్రముఖ నటుడు సంజయ్ దత్ కీలక పాత్ర పోషిస్తుండగా.. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ ఎస్ తమన్ సంగీతాన్ని అందిస్తున్నారు. అయితే మారుతి సినిమాల్లో నార్మల్ గా ఎంటర్టైన్మెంట్ మాములుగా ఉండదు. ఇప్పుడు రాజా సాబ్ లో కూడా ఫుల్ గా ఉండనున్నట్లు క్లారిటీ వచ్చేసింది.



ఇప్పటికే మేకర్స్ టీజర్ లో సినిమాలో మంచి కామెడీ ఉన్నట్టు చూపించారు. అదే సమయంలో ప్రభాస్ లుక్స్, యాక్షన్, డైలాగ్స్ హైలెట్ గా నిలిచాయి. సినిమాపై అంచనాలు కూడా క్రియేట్ చేశాయి. దీంతో మూవీ కోసం సినీ ప్రియులు, ఫ్యాన్స్ ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. అయితే సినిమా షూటింగ్ ఆల్మోస్ట్ కంప్లీట్ అయింది. రెండు సాంగ్స్ మాత్రమే పెండింగ్ ఉన్నాయి. ఆ పాటల చిత్రీకరణ కనుక కంప్లీట్ అయిపోతే షూటింగ్ కు గుమ్మడికాయ కొట్టనున్నారు మేకర్స్. ఇప్పుడు వాటిని షూట్ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటికే గ్రీస్ దేశానికి మారుతి అండ్ టీమ్ వెళ్లింది. షూటింగ్ లొకేషన్స్ ను సెర్చ్ చేస్తోంది. వచ్చే నెలలో ప్రభాస్ గ్రీస్ వెళ్లనున్నారు. ఆ తర్వాత సాంగ్స్ షూట్ చేయనున్నారు. గ్రీస్ లోని వివిధ అందమైన ప్రదేశాల్లో ఆ రెండు పాటలను మేకర్స్ చిత్రీకరణ చేయనున్నారని తెలుస్తోంది. అయితే ఆ సాంగ్స్.. సినిమాలో స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తాయని సమాచారం. అభిమానులను విపరీతంగా అలరిస్తాయని వినికిడి. మొత్తానికి ప్రభాస్ ఖాతాలో మరో బ్లాక్ బస్టర్ హిట్.. రాజా సాబ్ రూపంలో చేరనుందని ఇప్పటికే అంతా ఫిక్సయ్యారు. అదే సమయంలో రాజా సాబ్.. డిసెంబర్ 5వ తేదీన రిలీజ్ చేస్తామని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. కానీ సంక్రాంతికి విడుదలవ్వనుందని కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇటీవల నిర్మాత విశ్వప్రసాద్ ఓ కార్యక్రమంలో.. జనవరి 9వ తేదీన సినిమాను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. త్వరలో అఫీషియల్ గా అనౌన్స్ చేయనున్నారని సమాచారం.

## బ్లాక్ డ్రెస్‌లో మీనాక్షి చౌదరి అందాల మాయ



గ్లామరస్ లుక్‌లు ఆమెకు కొత్తకాదు కానీ, ఈసారి మాత్రం మీనాక్షి చౌదరి చూపిన అటిట్యూడ్ చూస్తే ఏవరికైనా వావ్ అనిపించకమానదు. బ్లాక్ షైనీ డ్రెస్‌లో ఆమె చేసిన ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. కాస్త బోల్డ్‌గా కనిపించిన మీనాక్షి స్టైలింగ్‌లోని ఫినిషింగ్, హేర్ డూ, మేకప్ అన్నీ కూడా పర్ఫెక్ట్ అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఫ్రెంచ్ మ్యూజిక్‌కి స్టయిలిష్‌గా పోజులిచ్చిన ఈ ఫోటోలు యువతను ఆకర్షిస్తున్నాయి. మెడ దగ్గర నుండి స్లీవ్‌కు లూప్ లా డిజైన్ చేసిన డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఏంటంటే, ఆమె కళ్ల లుక్స్. కెమెరాకి ఆమె ఇచ్చిన లుక్స్‌లో కనిపించిన కాన్ఫిడెన్స్, ఫెమినిన్ గ్రేస్ అన్నీ కలిసి ఫోటోషూట్‌ను లెవెల్ మీదకు తీసుకెళ్లాయి. అందుకే ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. సినీ సెలబ్రిటీలు కూడా కామెంట్స్ చేస్తూ మీనాక్షికి ఫుల్ మార్కులు వేస్తున్నారు. కేవలం ఫోటోలు మాత్రమే కాదు, మీనాక్షి చౌదరి కెరీర్ కూడా ఇంప్రెసివ్‌గా కొనసాగుతోంది. మిస్ ఇండియా రన్నరప్‌గా గుర్తింపు పొందిన ఆమె, తన సినీ ప్రస్థానాన్ని 'ఇచట వాహనములు నిలుపరాదు' అనే



చిత్రంతో ప్రారంభించారు. ఆ తరువాత 'ఖిలాడి', 'హిట్ 2', 'గుంటూరు కారం' వంటి సినిమాల్లో గ్లామరస్ పాత్రలతో ఆకట్టుకున్నారు. ఆమెకి త్వరలో విడుదల కాబోయే సినిమాలు కూడా ఓ కీలకమైన మైలురాయిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు అమ్మడికి మంచి విజయాన్ని ఇచ్చాయి. గ్లామర్‌తో పాటు పెర్ఫార్మెన్స్ పరంగా కూడా మెప్పించే రోల్స్ కోసం ప్రయత్నిస్తున్న ఆమెకు ఇది కచ్చితంగా ప్లస్ అవుతుంది. ఈ తరహా ఫోటోషూట్లు ఆమెకు యూత్‌లో క్రేజ్ పెంచడమే కాకుండా, దర్శకుల దృష్టిని కూడా ఆకర్షిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620